# Telugu Jyothi

# తెలుగు జ్యోతి

A Literary Magazine fro
The Telugu Fine Arts Society Inc.

తెలుగు కళా సమితి వారి
సారస్వత మాస పత్రిక


OM NAMASSIVAYA



ఓం నమశ్శివాయ

MAHA SIVARATHRI
March 13, '02

మహాశివరాత్రి
మార్చి ౧౩,౨౦౦౨


Visit TFAS Home Page http://www.tfas.net ❀ February 2002 - March 2002


[redacted]

[redacted]

PRSRT STD
[redacted]

Change Service Requested

# ABSON
## IMPORTS, INC.

1628 Oak Tree Road, Suite #4
Edison, NJ 08820 (opp. Burger King)
TEL: (732) 205-1515; FAX: (732) 205-1516

email: absil@aol.com

On other days by appointment only

నాణ్యత కలిగి అపురూప నైపుణ్యతతో తీర్చిదిద్దిన

మా షోరూమును సందర్శించండి

మీ సలహాలు మాకు అత్యంత ప్రీతికరం

**We carry Freshwater Pearls, Coral, Goldstone, Jade & Semi-Precious Beads, Readymade Semi-Precious Stone Necklaces ... and much, much more! You are invited to come and visit our new showroom and**

**TAKE ADVANTAGE OF OUR GOOD QUALITY & PRICES**

*On Other Days By Appointment Only*



**From the President** **Februrary/March 2002**

తెలుగుజ్యోతి పాఠకులకు,

నమస్కారములు. తె.క.స. ఎన్నికలు పూర్తయ్యాయి. ఆరుగురు ఎన్నికయ్యారు. ఉగాదిలోగా పదవీ విభజన జరిగి, పూర్తి కార్యవర్గము ఏర్పడగలదు.

తె.క.స సంక్రాంతి కార్యక్రమం జనవరి 20వ తేదీ అకస్మాత్తుగా ఆగిపోవలసివచ్చినందుకు కార్యవర్గము తరఫున క్షమాపణలందజేస్తున్నాము. ముందురాత్రి 4 అంగుళాల మంచు కురిసినందువల్ల, రస్తాలన్నీ బాగా శుభ్రం చేసినా స్కూలువారు పార్కింగ్ లాట్ శుభ్రం చేయుటకు నిరాకరించడంవల్ల కార్యక్రమం జరుగలేదు. చిన్నారులందరూ నిరుత్సాహపడినందుకు చింతిస్తున్నాము. అంచెలంచెలుగా మిలియనీర్లవుతున్న ప్రవాసాంధ్రులందరికీ యిదో హెచ్చరిక. ధనబలంకన్నా, స్థానబలం గొప్పది. రానున్నకాలంలో యిలాంటి స్వల్ప అవాంతరాలకు మన తెలుగువారి కార్యక్రమములు ఆగకుండా జరిగిపోవలెనంటే - స్థానికంగా తెలుగువారందరూ ఏకమై మన తెలుగుకార్యక్రమాలకంటూ ఒక ప్రత్యేక భవనం నిర్మించటం చాల ముఖ్యం.

స్వల్పవ్యవధిలో సంక్రాంతి కార్యక్రమం ఫిబ్రవరి 3వ తేదీకి మార్చించి, వేంకటేశ్వరాలయ ప్రాంగణంలో క్రిక్కిరిసిన ఆడిటోరియంలో జరుపవలసివచ్చింది. 350 మందికి పైగా వచ్చిన ప్రేక్షకులందరూ, 85 మంది పిల్లలతో కలిసి ప్రదర్శించిన కదంబకార్యక్రమంలో మన చిన్నారులలో దాగిన ప్రతిభానైపుణ్యములను చూచి హర్షించారు. తొలిసారిగా ప్రవేశపెట్టిన విచిత్రవేషధారణ బహు జనాదరణ పొందింది. వచ్చే సంవత్సరం వయసు ప్రకారం విభజన చేసి చిన్నపిల్లలను, పెద్దపిల్లలను వేరువేరుగా ప్రదర్శనలిప్పించుటకు ప్రయత్నిస్తాము.

జనవరి నెలాఖరున ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడు గారు ప్రపంచ ఆర్థిక సమావేశములో పాల్గొనేందుకు న్యూయార్కుకు వచ్చిన సందర్భంగా అతి స్వల్పవ్యవధిలో, అనుకోనివిధంగా ఆటా, తానా సంఘాలు రెండూ ఏకమై ఫిబ్రవరి 1వ తేదీన జరిపిన విందుభోజనంతో కూడుకున్న సభకు 550 మంది హాజరైనారు. గంగాయమున సంగమంలా, విరిజాజి, విరిమల్లెల సుగంధంలా, మాణిక్యవాణిపై శ్రీ వాణి, శ్రీ లక్ష్మి జరిపిన సరిగమల సంవాదంలా మన తెలుగు ఆడపడుచులు శ్రీ మతి సంధ్య గవ్వా, శ్రీ మతి పద్మశ్రీ ముత్యాల కలిసి అన్యోన్య అవగాహనలో జరిపిన ఆ సభ కన్నులపండువగా వుండినది. శ్రీ చంద్రబాబునాయుడుగారి నాయకత్వంలో ఆంధ్రదేశం విద్య, వైజ్ఞానిక రంగాలలో ఎంతగా ముందంజ వేస్తున్నదో అందరికీ తెలియజేశారు.

తె.క.స. వారి సంగీతమూర్తిత్రయ దినోత్సవం మార్చి 16వ తేదీన వేంకటేశ్వరాలయ ప్రాంగణంలో జరుగనున్నది. గతసంవత్సరం వలెనే ఈ సంవత్సరంకూడ శ్రీ మతి కౌతా సీమంతినిగారి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం క్రొత్తరూపు దిద్దుకొంటున్నది. మీరందరూ విచ్చేసి ఆనందించవలసిందిగా కోరుతున్నాము.

మన యువతరం వారిని ప్రోత్సహిస్తూ తె.క.స. 2001 లో Youth Excellence Awards ప్రారంభించింది. పురస్కారానికని దరఖాస్తులను పంపినవారిలో ఈ సంవత్సరం పురస్కారగ్రహీతలను మినహాయించి క్రొత్త దరఖాస్తులతో పాటు 2002 సంవత్సరంలో వచ్చిన వాటిని కలిపి యువత పురస్కారములను నిర్ణయించగలము. ఏటేటా మూడు పురస్కారములు యివ్వవలెనని ఆశయం. తెకస వారి యువత పురస్కారములకు ప్రత్యేక స్థాయి గుర్తింపు, గౌరవం నిలుపవలెనని మా ఆకాంక్ష.

హైస్కూలు, కాలేజీలలో చదువుకుంటున్న యువతరంవారిని ప్రోత్సహిస్తూ తె.క.స. చేపట్టిన మరో పథకం Summer Research Projects in India. ఎనిమిది వారములు ఇండియా వెళ్ళి Liberal Arts and Sciences లలో ప్రాజెక్టులు చేసి, పేపర్లు వ్రాసి, జూలై, ఆగష్టు సెలవులను సద్వినియోగం చేసుకోవడమేగాక, భారతీయసంస్కృతిని అర్థం చేసుకుని, కొంతైనా నేర్చుకోగలరని మా నమ్మకం. భారతీయతపై మక్కువ, వ్యయప్రయాసలకు వెనుకాడక, ప్రాజెక్టు చేయవలెనన్న పట్టుదల వుండడం చాల అవసరం. ఈ సదవకాశమును సద్వినియోగపరచుకునేందుకు మీ పిల్లలను ప్రోత్సహించగలరు.

ఆంధ్రదేశంలో తెలుగుసాహిత్యం సరైనపోషణలేక రెపరెప లాడుతున్నది. వేయి సంవత్సరాలుగా తెలుగుభారతి అందియలు పలికిన ఆ నేల, మరింతగా సంగీతసాహిత్యములు వూటలూరి ఉప్పొంగవలెనన్న ఆశయంతో నిష్ణాతులైన పండితులను, యువతరం కవితను ప్రోత్సహిస్తూ ఆంధ్రదేశంలో తె.క.స. ఏటేటా సాహితీసదస్సులను జరుపవలెనని ఆలోచిస్తున్నది.

ఊహించనివిధంగా తె.క.స. అధ్యక్షపదవి నాకు దక్కింది. సరైన వయసులో శక్తిసామర్థ్యములను పదుగురికీ వినియోగపడేలా వాడుకునే అవకాశం రావడం భగవదత్తంగా, అదృష్టంగా భావించాను. పరిచితులు, అపరిచితులు ఎందరెందరో, ఎన్నో విచిత్ర మనస్తత్వాలు. It is a wonderful experience and learning process. Pain and pleasure కలిసి వుంటాయని తెలుసుకొని సంతోషంగా, శక్తివంచనలేకుండా తె.క.స. అభివృద్ధిని ధ్యేయంగా పెట్టుకొని, ఎటువంటి గుర్తింపును ఆశించకుండా సేవచేయాలి. పదవితో వచ్చిన బేధాభిప్రాయాలను వృత్తిపరంగా తీసుకోవాలి. కానీ మనస్సునంటనివ్వరాదు. కర్తృత్వ త్యాగం, కర్మఫలత్యాగం - ఆచరణలో చూపాలి. ఇవి నాకు తెలిసిన పాఠాలు.

వెనువెంటనే మరచిపోవలిసిన చేదు సంఘటనలు కొన్ని, జీవితపుటలలో వ్రాసుకుని దాచుకోవలసిన జ్ఞాపకాలు మరికొన్ని. నాలుగేళ్ళకాలంలో వ్యక్తిగా తీర్చిదిద్ది, వ్యక్తిత్వానికి వన్నెతెచ్చిన అనుభవాలు, అనుభూతులు, చేదునిజాలు, తీపిగురుతులెన్నో వున్నాయి. ఆచార్య ఆత్రేయగారు వ్రాసినట్లు

''మనసు మూగదే కానీ, బాసుండదు దానికి
చెవులుండే మనసుకే వినిపిస్తుందా యిది
నవ్వినా ఏడ్చినా కన్నీళ్ళే వస్తాయి
ఏకన్నీటెనకాల ఏముందో '' తెలుసుకోవాలి.

రానున్న కాలంలో మన కళాసమితి జీవనదిలా, అవధులు దాటి ప్రయాణించి, నవనవోన్ముఖంగా తెలుగు సంస్కృతి, సారస్వతం వికసించి, తెలుగు పరిమళాలు వెదజల్లాలి. ఇంటింటా తెలుగుజ్యోతులు వెలగాలి.

మంచిగంధంలాంటి మీ స్నేహాన్ని పదిలంగా మనసులో దాచుకుంటాను

సెలవా మరి. మీ నేస్తం.

జనని

# తెలుగు కళా సమితి

## The Telugu Fine Arts Society, Inc

(A tax exempt and not for profit corporation)
10, Taylor Run, Holmdel, NJ 07733

# తెలుగు జ్యోతి

సంపుటి : 19 సంచిక : 1

ఫిబ్రవరి 2002 - మార్చి 2002



**Board of Trustees 2000 &2001**

**President**
***Dr. Janani Krishna***
10, Taylor Run,
Holmdel, NJ 07733
(732) 957-0404
president@tfas.net

**Vice-President**
***Mr. Neppalli Prasada Rao,***
(732) 251-8326
vicepresident@tfas.net

**Secretary**
***Mr. Patri Raghava***
16 Fela Dr.
Parlin, NJ 08859
(732) 525-3156
secretary@tfas.net

**Treasurer**
***Mr. Thoga Viswam***
826, Inman Ave,
Edison, NJ 08820
(732) 396-4860
treasurer@tfas.net

**Annual Events**
***Dr. Satyaveni Rao***
(973) 335-7671
annualevents@tfas.net

**Membership Services**
***Mr. Seethala Ramakrishna***
(609) 936-9195
membership@tfas.net

**Community Affairs**
***Mrs. Avatipalli Seetha***
(609) 275-2802
communityaffairs@tfas.net

**Youth Affairs**
***Mrs. Kasinadhuni Radha***
(973) 366-2177
youthaffairs@tfas.net

**IT Services & Special Projects**
***Mr.Chilumula ShanthiKumar***
(732) 389-3008
info@tfas.net

**Advisor**
**Mr. Dama Venkaiah**
P:(718) 762-7173
F: (732) 886-7007
vdama@aol.com



**Editor:** **Kidambi Raghunath,** 1 Woodlake Drive, Piscataway, NJ 08854
Phone: (732) 463-0876 Fax: (732) 463-1221 Email: kidambi1@aol.com
**Editorial Committee:** Dr. Murty P.Bhavaraju, Mrs. Bharati Bhavaraju, Mr. Bose Bethanapalli, Mr.Ramakrishna Chalikonda, Mr. Shanthikumar Chilumula, Dr. Prasad Chodavarapu, Dr. Janani Krishna, Mr. Diwakar Peri, Mr. Rao Potharlanka, Mrs. Prabha Raghunath, Dr. K.V.rao, Dr. Devarakonda Srinivasa Rao, Dr. Kalasapudi Srinivasa Rao, Dr. Pemmaraju Venugopala Rao, Mr. Anantha Sudhaker Uppala


## మా మాట

గత నాలుగు సంవత్సరములలో శ్రీ మతి జననీకృష్ణ నాయకత్వంలో అందరు ట్రస్టీలు కలిసికట్టుగా పనిచేసి పలువిధములైన తె.క.స. కార్యక్రమములతోబాటు సభ్యత్వము ఎక్కవజేసి, తెకస నిధిని వృద్ధిచేశారు. వీరందరికీ అభినందనలు, కృతజ్ఞతలు.. తలో చేయివేస్తే మనం సాధించనిదేమీలేదు. రాబోయే కార్యవర్గం తెకసన మరింతగా అభివృద్ధిలోనికి తీసుకురాగలరని ఆశిద్దాం.

మానవజీవితం ఎత్తుపల్లాలు, హెచ్చుతగ్గులు, లాభనష్టాలతో కూడుకున్నది. భేషజాలకు పోక ఉన్నప్పుడు పొదుపు చేసుకుంటూ లేనప్పుడు నిస్పృహచెందకుండా ధైర్యంతో ముందుకు సాగాలి. ఈ పరిణామాలు అమెరికా జీవితంలో నిక్కచ్చిగా తెలుస్తూ ఉంటాయి.. మనలో కొంతమందీ అవగాహనలేక విపరీతానుభవాలకు లోనై, దిక్కుతోచక, మానసికంగా బాధపడుతున్నారు. కొందరు వివాహబంధాలను తెంపేసుకుంటున్నారు. కొందరు అయిపులేకుండా పోతున్నారు. ఎలాంటి పరిస్థితులలోనైనా నిలద్రొక్కుకోవడానికి కావలసిన ప్రమాణాలు మన భారతీయసంస్కృతీ వ్యవస్థలలో ఉన్నది. కుటుంబానికి, సంఘానికి, దైవానికి ప్రాముఖ్యతనిచ్చారు. పరస్పరం సహకరించమన్నారు. పెద్దలను, వారి అనుభవాలను గౌరవించమన్మారు. తమకని నిర్దేశించిన కార్యాలను త్రికరణశుద్ధిగా ప్రతిఫలాపేక్షలేకుండా నిర్వర్తించమన్నారు. ప్రతిఫలం వారివారి తాహతునుబట్టి సిద్ధిస్తుందన్నారు. నేను, నాది అనకుండా మనం, మనది అని మసలుకోమన్నారు. అయితే వర్తమానంలో నివసిస్తున్న జీవులు ఈ స్మృతులను విస్మరిస్తున్నారు. ఇతరులవప అనుకరించాలని తాపత్రయపడతూ ఇబ్బందులకు లోనవుతున్నారు. మన స్మృతుల పునశ్చరణ ముఖ్యమంటాను. మరి మీరేమంటారు?

ఇట్లు మీ నేస్తం...... కిడాంబి రఘునాథ్

## విషయ సూచిక


1. From the President..... 3
2. మామాట....... ...... 4
3. TFAS activities, 1998-2002 ............ 6,7
4.. 2002-2004 Board of Trustees ..... 7
5. రావేరా... గేయం... మంత్రవాది శ్రీ రామమూర్తి......... 7
6. చిత్రభాను .. కవిత... వేమూరి వేంకట రామనాధం .. 9
7. TFAS Excellence Awards .......... 11
8. న్యాయం... కథ.... నోరి రాధిక.... 15,16,17,19
9. పితృదేనోభవ... గేయం... సుప్రభ .......... 19
10. ఈ తెలంగాణ కోటియుద్ధాల వీణ......... . 21-23
11. రుగ్మత ... బహుమతి కథ.. రాంబాషా ..... 25-27
12. పూమాల ... గేయం... లలిత ......... 27
13. శుభాశంసనము ... కాశీనాథుని మహేశ్వర ప్రసాద్... 29
14. Matrimonials ... 31
15.. TFAS Application Form ........ 31
16. జ్ఞాని ... గల్పిక... దశిక శ్యామలదేవి ........ 32
17. నీతిపద్యములు.. శేషం సుప్రసన్నాచార్యులు ....... 33
18. జన్మభూమి ... గేయం ... దూసి ధర్మారావు .... 33
19. రాజాలక్ష్మి పురస్కార నివేదిక..దూసి ధర్మారావు 34,35
20. Love is Blue .. Poem . Bulusu Lakshman 35
21. సంక్రాంతి పండుగ .. గేయం... సుదర్శన్ రాజ్ 35
22.. జానపదసాహిత్యవిజ్ఞానం..సత్యవాడ ఇందిరాదేవి 36,37


---

స్థలాభావం వల్ల ఈ సంచికలో మెఱుపులు ప్రచురింపబడలేదు. ఏప్రిల్ 27, 2002 న ఉగాది కార్యక్రమము.

***Please patronize our advertisers.***


**ADVERTISEMENT DONATIONS:** Inside Full page: $300 Half page: $180 Quarter Page: $100 per year. For cover ads please call the editor. Our year starts in January and we usually prorate the ads thru December.



The articles published and the views expressed are those of the of the authors only and not necessarily reflect the opinions of either the editors or TFAS



We acknowledge with thanks Mr. Kanuri Jagadish Prasad, Editor and the Management of Andhra Jyothi weekly and Mr. K.V.Govinda Rao, Editor of Wisdom Magazine for permitting us to publish articles from their magazines - TFAS & TJ Committees.

**The Telugu Fine Arts Society Inc**

**And**

**Hindu Temple and Cultural Society of USA Inc**

**In Co-operation with**

**The Telugu Cultural Center**

**Cordially Invite You to**

**Celebrate**

# Sangeetha Murthythraya Dinothsavam



**Sangeetha Gnanamu Bhakthivina Sanmargamu Galade Manasa**

**On Saturday March 16, 2002**

At Sri Venkateswara Temple and Community Center
780 Old Farm Road, Bridgewater, NJ 08807

8:30 a.m. **Puja**

9:00 a.m. Group Singing of Trinity Compositions
Vathapi Ganapathim Bhaje, Pancharathna Kritis, Kamakshi (Swarajathi)

## Sri Syama Sasthry Compositions

10:30 a.m. Individual Group Singing

11:30 a.m. Concert by K. Purnima Jayasree (Vocal)
Gouri Ramakrishnan (Violin) and Shankar Gopalan (Mrudangam)

12:30 p.m. **Lunch**

## Sri Saint Thyagaraja Compositions

1:15 p.m. Concert by Sumanth Swaminathan (Saxophone)
Uma Ramaswamy (Violin) and Praveen Murthy (Mrudangam)

2:00 p.m. Individual Group Participation

## Sri Muthuswamy Dikshithulu Compositions

3:15 p.m. Individual Group Participation

4:30 p.m. Concert by Swaminathan Natarajan (Vocal)
Deepa Mani (Violin) and Suresh Ramachandran (Mrudangam)

**For More Information Please Call:**

| | | | | | |
|---|---|---|---|---|---|
| Simanthini Kauta | (908) 234-1360 | Prabha Raghunath | (732) 463-0876 | Janani Krishna | (732) 957-0404 |
| Krishna Pamidimukkala | (201) 262-1658 | Ramakrishna Chalikonda | (732) 993-0378 | Radha Kasinadhuni | (973) 366-2177 |
| Krishna Vanguri | (732) 249-5664 | Bharati Bhavaraju | (973) 334-4586 | Sathyaveni Rao | (973) 335-7671 |
| Manu Das | (732) 463-8832 | Sankar Rao Polepalle | (732) 264-7422 | Jyothi Rao | (718) 886-4647 |

**For directions call the temple at (908) 725-4477**

**Visit temple web site @ www.venkateswara.org or TFAS web site @ www.tfas.net**

# Summary of TFAS Activities: February 1998 – March 2002

**TFAS – Are we doing right ??? Lets look at TFAS activities for the past four years.**

**Finances :** By January 1998 TFAS life membership funds were totally depleted with less than $3,000 in the operating funds; $125,000 in the long term project funds. 75% of the life membership funds have been replenished by now and a loan from the building fund -$10,000 has been paid off. TFAS is doing well financially at present with about $150,000 in the long term project funds and $75,000 in Life Membership fund.

**Membership** : In Janurary 1998, TFAS had 482 life members and about 25 annual members. Now, as of March 1, 2002, it has 632 life members with 35 annual members. Over the four years, about 126 annual members joined. TFAS.

**WEB:** TFAS -Web was started in 1999 & completed by the end of 1999. The email system has been operating since 1998 with about 200 email addresses initially. At present we have nearly 1000 addresses in our email system working effectively as a medium of communication.

**Youth Programs:** During 2001 TFAS started two important youth programs.

1. Youth Excellence Awards for the exceptionally talented youth – 3 awards were given out in 2001.

2. TFAS Summer Research Projects in India for the college and high school children. We expect this program to become very successful in future.

**Youth Activities:** Sankranthi celebrations have been started again since the year 2000 – dedicated children program presenting the next generation of TFAS. The Sankranthi program has become very popular over the past three years with upto 100 participants.

**Promoting the local talent**: TFAS took a bold step in conducting a dance drama in December 1998 – 'Meera Ke Giridhar' – sponsored by the Kalanjali School of Dance. This was successful financially; in addition TFAS got recognition among the non-Telugus with an incredible reputation for supporting the local talent – over 45 participant children.

During 1998 TFAS sponsored the Dance drama 'Shakunthalam' presented by the Kamalalaya school of dance with nearly 16 participant children.

During 1999 TFAS conducted 'Sruthilayalu' – a classical music program with string instruments; Veena, Sitar and Violin. The violin artist was from among TFAS youth – who played solo for one hour.

TFAS took the initiative and sponsored the special CD release program 'Thinking TABLA' by the renowned Tabla maestro K. Paramjyothi in 2001. This was well attended and very well received.

TFAS conducted 'Geethamalika' program for Ugadi 2000 – light music with live orchestra; with over 16 participants from local talent; very well appreciated.

**Professional Artist Programs:** During 1998 Tfas conducted drama 'Private Practice' by Sarath Babu , Rallapalli & party. Successful financially.

TFAS conducted two dance dramas by the Kuchipudi Art Academy ( Vempaty Sathyam) during 1998; 'Ardhanarteeswaram' & 'Shakunthalam'. Both programs had houseful attendance – financially successful.

During 1999 TFAS conducted 'Swaramadhuri' - music concert by Smt. P.Suseela & V. Ramakrishna with houseful audience. Financially successful.

During 2000 TFAS conducted 'Balu Night' - music program by SP Balasubrahmanyam & party with houseful audience – very successful financially.

Andhranatyam & Harikatha by Kalakrishna & Uma Maheswari. 1999.

**TFAS Drama:** TFAS has maintained its reputation & tradition for the drama. Several quality dramas were presented : Kalahala Kapuram, Gothilo Paddadu, Amma, Athidhidevullu are among the best from Indian writers.
Doorapu Kondalu, Budugu, Jathaka Chakralu, Chefs Wanted - are the originals from local writers – extremely well received.

Many TFAS dramas and actors won prizes in the drama competitions - it's the TFAS TRADITION !! TFAS has introduced several young artists to the drama and music in USA during the four years exposing the latent talent in people – their first exposure to the stage.

As before TFAS conducted Sangeethamurthy Traya Dinotsavam programs which were being conducted since 1984.

**Flushing Library Program:** In 2000, TFAS helped in establishing Telugu section in Flushing, NY Public Library. Our artistes participated in the inaugural program.

**Humanatarian Services:** TFAS has been supporting the Vegesna School for the handicapped through private donations from its members.

TFAS collected $ 4000 for the Earthquake victims in Gujarath.

TFAS collected $1500 for the family of Bharath S – a young man that drowned.

**Telugu Literature:** TFAS has been promoting Saraswatha Samooham among its members since 1997. In addition TFAS conducted 'Laghu Sathavadhanam' during 1998 by Sri Nagaphani Sarma – houseful attendance – well recieved.

**Literary scholars and others honored by TFAS**

**1998:** MVR Sastry (Editor - Andhra Bhoomi); Perala Bharatha Sarma;
**1999**: Malladi Subbamma; K.Viswanath (director); Prof Bhadriraju Krishnamurthy;
**2000:** Sir. A S Raman (journalist); Sri C Narayana Reddy; Sri Bethavolu Ramabrahmam; Sirivennela Sitarama Sastry; Prof D C Reddy ( Vice Chancellor, Osmania University); Prof. Malayavasini; Veturi Sundararama Murthy;
**2001:** Prof N.Gopi(TeluguUniversity)Indraganti Sreekantha Sarma;Sri Garikapati Subbanarasimha Sastry; Prof. DSN Murthy; Smt Jamuna (actress); Kaikala Sathyanarayana (actor); Upendra Chivukula (Assemblyman); Frank Pallone (Congressman).

***YOUR SUPPORT AND ENCOURAGEMENT HELPED TFAS IN SUCCESSFULLY CONDUCTING THE ABOVE PROGRAMS.***



**TFAS - UGADI 2002 CELEBRATIONS**

**Saturday, April 27, 2002, at 5 PM**
**at**
**Middlesex County Vocational Technical School**
**East Brunswick NJ 08816**
**Please mark your calendar.**

## రావేరా రావేరా

రావేరా..... రావేరా.....
రావేరా... ఇటు రావేరా...... ||రావేరా||

నీదరి నేను రాలేరా... ఈ
పాపిని బ్రోవగ నీవేరా..... ||రావేరా||

పాపము నాపై మోపెడుండగా
పాపములే నే చేయుచుండగా
నీ కరావలంబనలేక
నీ కడకెటునే రాగలరా ||రావేరా||

పతితపావనా రారా నీ
పదములు కన్నీట కడిగెదరా
పదములు కడిగే క్షణముననే, నా
పాపములనే కడిగెదరా ||రావేరా||

అర్ఘ్యపాద్యములు స్నానపానములు
బహువిధ సేవలనొనరించీ
మనసే హారతి గావించీ
సర్వము నీకర్పించెదరా ||రావేరా||

\- మంత్రవాది శ్రీ రామమూర్తి
**Edison, NJ**

*Bringing you taste of Hyderabad…*

# Deccani

## Authentic Hyderabadi Cuisine

*Food From the Fabled Land of*
*Hyderabad (Deccan), India*

**Biryanis * Kebaabs**
**Kheema * Naan aur Rotiyan**
**Baghara Baingan * Mirchi-ka-Salan**
**Double-ka-Meetha * Khubani-ka-Meetha**
**And much more……………**

Saath Samunder Paar,
Hyderabadi Khana!
Parivaar Ke saath,Zaroor Aana!

***Celebrate your Birthday with us and take $10 Off***

**691 Route1South & Wooding Avenue, Edison NJ 08817**
**Tel 732 819 9110, 732 819 0404, e:dndfoods@yahoo.com**
**(Former Madras Gardens/Mothi Mahal location)**

*Bringing you Home Food……*

# Dakshin Café

A South Indian Tiffin Home

**Separate Exclusive Vegetarian Kitchen**
**Personalized, attentive 'Service with a Smile'**
**Conveniently located, with ample parking**
**Wide selection of Tiffins and full Meals**
**Traditional South Indian 'Tumbler Coffee' is our special attraction**
**OPEN ALL SEVEN DAYS**

691 Route1South & Wooding Avenue, Edison NJ 08817
Tel 732 819 9110, 732 819 0404, e: dndfoods@yahoo.com
*(Former Madras Gardens location)*

# చిత్రభాను

-వేమూరి వేంకట రామనాథము ,Piscataway, NJ

రావమ్మ, చైత్ర సంధ్యా
ప్రావీణ్యములోన చిత్రభాన్వంశముతో,[1]
నీవా నామమె దాలిచి,
మా వేచిన యార్ద్రహృదయ మార్దవమటులన్.

ఆ చిత్రభాను దివిజుని[2]
యాచార్యత్వంపు వత్సరాదులు పదిలో
నీ చిన్నియ ప్రప్రథమము,
మాచేరువ గుప్పుమమ్మ మంగళసుమముల్.[3]

చిత్రముగా దౌర్జన్య
క్షాత్రములకు బొమ్మరిల్లుగా మారిన యీ
ధాత్రిని శ్రేయోధ్యాన
క్షేత్రమ్ముగ, చిత్రభాను, చేయంగదవే!

మేడలశాశ్వతములు[6] మతి
నోడిన యొక దిమ్మరీని యుఱుకు సెగలలో!
బీడవడిన వృక్షమ్ముల
నూడలతో పెకలవమ్మ యుజ్జ్వల ధాటిన్.

పిక శుక కలకంఠములను,
వికసిత కోరకముల[4] రుచిని, వీనులు కనులున్
సుకమందు చిత్రభానూ,
సుకమెఱుగని ప్రజలపాటు చూడంగలవా?

మనుజుని చేతులకందని,
కనరాని శుభాశుభములు కాలపురుషుకే
లను జారు బొంగరమ్ములు
గణనమునకు మించు ఆటకానితనమ్ముల్

తన హావభావ విలాస విభ్రమ
ణ[5] నంశముగ నియతిమీఱ నర్తించుచు వ
చ్చని చిత్రభాను, నీ లో
చనమ్ములన్ జార్చు మీ ప్రసన్నాశీస్సుల్.

చెప్పినదో లేదో నీ
యప్ప[6] పరుగులెత్తి పోవు నదవద[7] నీతో,
ఎప్పుడెఱుంగని నిప్పుల
ముప్పులు తన నడక నడుమ పొగిలెనటంచున్.

మా యారతి వెలుగులలో,
మా యెడదల కుములుచున్న మ్రందాక్రంద
చ్ఛా.యలు[8] తొలంగునమ్మా
నీ యాగమనమ్ము చిమ్ము నిగనిగలందున్.

ఇది భానుని విశ్వ; మ్మం
దొదిగిన చిత్రముల సొత్తు నీయూహలదే;
ఎదురై స్వాగతగీతము
చదివెడు మా పైని శుభము చల్లుము గాదే!

---

1. భాను + అంశము
2. దివిజుని = వేలుపు,
3. మంగళసుమముల్ = శుభము పూవులు
4. కోరకములు = మొగ్గలు
5. భ్రమణము = తిరుగుట
6. వృష సంవత్సరములో సెప్టెంబరు 11 న న్యూయార్కులో వరల్డ్ ట్రేడ్ సెంటర్ దగ్ధమయినది
7. అదవద = కలత
8. మ్రందా ... యలు = గంభీరమైన యేడ్పు నీడలు.


**COSMIC GRANITE & MARBLE INC.**

145 Division Street, Elizabeth NJ 07201
*Tel:* (908) 289 5005 *Fax:* (908) 289 5006
*Toll Free:* 1-866- 9 COSMIC; *Website*: www.cosmicgranite.com

***!! BUY DIRECT FROM IMPORTER/ WHOLESALER FOR SUBSTANTIAL SAVINGS !!***

**VARIOUS SIZES OF TILES AND SLABS AVAILABLE IN STOCK**
***Granite *Marble *Travertine *Slate**
***Limestone *Tumbled Marble *Onyx**
***Ceramic *Porcelain**

Kitchens, Baths, Fireplaces, Countertops,Wall Panels & Tables
***Residential & Commercial projects undertaken***

***Visit our conveniently located showroom / warehouse***
*Open Monday thru Friday; Call for Saturday appointments*


A passion is forever
In dazzling diamonds and shimmering gold
Sona Jewelers creates designs that remain
With every woman as her most treasured fantasy
DIAMOND GIA GRADUATE
SONA
JEWELLERS
22 kt Gold Diamond Center
16 Marconi Avenue, Iselin, NJ 08830
Ph: 732-283-4768
Fax: 732-283-7383
E-mail: sonj@aol.com

# TFAS 2001 YOUTH EXCELLENCE AWARDS

*Classical Music:*

**Arun Ramamurthy** is 21 yrs. old, a senior at the University of Maryland and majoring in Economics. Arun had his initial training in Western classical music for a period of 3 yrs, played in the New Jersey State Youth Orchestra. Later, Arun was influenced by his grandmother Smt. Ambuja and his parents Kamala and K.K. Ramamurthy - he became a disciple of esteemed violinist Sri Ananthakrishnan. Within 3 years of training Arun gave a 2 hour arangetram concert in 1995. Sangeetha Kalanidhi T.K. Govinda Rao gave a glowing tribute to Arun's talents. Arun has been receiving advance training from the famous violinists Mysore Nagaraj & Mysore Manjunath during summers in India.

Arun won numerous awards from many music organizations like CMANA, Thyagaraja Utsavam in Chicago, Washington, DC; won 1st prize at the Cleveland Thyagaraja Utsavam. He has given several major concerts with his gurus Ananthakrishnan, Mysore Nagaraja and Mysore Manjunath. Solo concerts in CMANA, TFAS, University of North Carolina, Namaskar Foundation, Pittsburgh Temple and Ganapathy Sachidananda Ashram in Mysore. Arun's command over the instrument and his bowing and fingering techniques are highly superior and commendable. His music is simply superb and delightful young musician with great future.

In addition to music, he is an accomplished sportsman in Tennis and Baseball. **Congratulations!!!**

*Classical Dance:*

**Pallavi Moorthy** is the daughter of Smt. Ranjana and Dr. Chitti Moorthy of New York; a graduate of Smith College with BA in Computer Sciences and currently pursuing MS in Information Systems. She is a dedicated disciple of legendary exponent in Bharatanatyam - Padmabhushan Kamala. Pallavi has been learning Bharatanatyam since the age of 11 years; performed her Arangetram in 1994 at the Music Academy in Chennai. Pallavi was one of the finalists to perform at the Balasarswathi World Dance Competition in 1995. She received the Utsav award in 2001. Pallavi has given over 70 performances to date with raving reviews in several newspapers like India Abroad, News India Times, India Monitor, Dinna Malar, Dinna Thanthi etc. She has played lead roles in several dance dramas like Kunthi (Mahabharata), Valli (Valli Thirumanam), Mahalakshmi (Bhaktha Prahlada), Sakuntala (Shakuntalam), Rukmini and Radha (Srikrishnamasraye). Some of her performances include: Kuala Lumpur, University of Memphis, Indian Embassy, ATA, Columbia University, Sri Ranganatha Temple, Shiva-Vishnu Temple, Bridgewater Temple, TFAS, Namaskar Foundation, AAPI, Chennai, India etc. Her expressions and movements are perfect. TFAS congratulates this highly accomplished and versatile dancer. **Congratulations!!!**

*General Excellence:*

**Deepak Penesetti** graduated from Holmdel High School with 'Honors with Distinction'; currently a sophomore and Presidential Scholar at NYU; enrolled in the 8 year BA-MD program and is placed in the Deans Honors List. He was a member of the National Honor Society and received Edward J. Blaustein Award and Congressional Award in High School. He was an Editor, Illustrator and columnist for the school newspaper, helped creating the school year book. Tutored Physics and Spanish to his peers in his free time; spent two summers in India tutoring Math and Physics tot he underprivileged rural school children. Plays piano (virtuoso level) classical, show, rock/pop and composes music. accomplished in Tabla - played classical Tabla with the renowned professional Ustad Shabeer Khan. Plays Guitar Rock/Pop. Member of Music club in high school; formed Music band - he plays keyboard. Member of Varsity Tennis team and HYAA Basketball League. Member of Monmouth County Boy Scouts of America Youth Officer Association. Resarch work done on Atrial Fibrillation - studied irregular heart beats in the Bayshore Hospital. In addition to all this, Deepak is a very good artist - he does very well with sketches and painting. He created the high school tennis team logo; calls poaters, SAB logo and painted wall murals (10 x 15 ft). He is polite, well behaved, enjoys his mom's cooking and speaks Telugu. TFAS congratulates his proud parents Savitri and Dr. Prasad Penesetti - who is an accomplished Sitar player. **Congratulations!!!**

NIRMALA AKKAPEDDI, MD

*Board Certified Internist*

**540 Route 10 West**
**Randolph, NJ 07869**
**(973) 328-6870**

*Evening & Weekend*
*Appointments Available*
*Most HMOs are Accepted*

*On Staff at*
**Morristown Memorial Hospital**

# IMMEDIATE CARE PSYCHIATRIC CENTER



## What is ICPC?

It is a psychatric outpatient facility, which provides immediate psychiatric treatment for children, adolescents, adults and geriatrics with psychiatric disorders. ICPC services are provided by expert psychiatrists who are ready to assist you promptly. Let us help you explore what is keeping you from enjoying life.

## Feel the difference!

Crisis stabilization.
We have a 24-hour answering service in the event of an emergency, Referral Services Our competent billing department can assist you with insurance reimbursement and payment schedules.
WE CARE!

Telephone: (973) 335-9909
Fax: (973) 335-9910

www.DrToPatient.com/DrSRao

## Services

CHILD, ADOLESCENT, ADULT, GERIATRIC
PSYCHIATRIC EVALUATION
&
PHARMACOLOGICAL MANAGEMENT

TREATMENTS/THERAPY

OBSESSIVE COMPULSIVE
MANIAC DEPRESSIVE (BIPOLAR)
PHOBIAS
PANIC DISORDERS
GENERALIZED ANXIETY
POST-TRAUMATIC
POSTPARTUM DEPRESSION
AFFECTIVE DISORDERS
ALZHEIMER/DEMENTIA

Srinivasa K. Rao M.D.,
Psychiatry
Immediate Care Psychiatric Center
24R Hill Road
Parsippany, NJ 07054

**New TFAS Members ( January 2001 - February 2002)**

1. *Vajapey* , Usha & Vijay — Princeton, NJ 08540
2. *Dikshit,* Indira & Venkatesh — Kendall Park NJ 08824
3. *Anchala* ,Anuradha & Chandrasekhar — Avenel, NJ 07001
4. *Pamula*, Lakshmi & Satya — Monmouht Jn. NJ 08852
5. *Annavajjhala,* Sahithi & Sreenivas — Avenel, NJ 07001
6. *Nitta*,Cara & Bhima — Hillsborough, NJ 08844
7. *Bokka*, Suma & Venkata Vasu — Woodbridge, NJ 07095
8. *Pedapudi*, Sirisha & Vijay — Edison, NJ 08817
9. *Tirumala*, Mridula & Madhusudan — Belle Rose, NY 11426
10. *Basavapatruni*, Sitakumari & Onkaram Greenbrook, NJ08812
11. *Pemmaraju*, Bhavani — Edison, NJ 08817
12. *Gajulapalle,* Naveen — Sayerville, NJ 08872
13. *Jammalamadaka,* Kameswari — Ettingham, IL 62401
14. *Solomon*, Aruna & PaulRajendra, — Lawrenceville, NJ 08648
15. *Kadiyala,* Arundhati & Ravi, — West Paterson, NJ 07424
16. *Putumbaka*, Ramchandra Prasad, — Glenside, NJ 19038
17. *Suri*, Mena & Srinivas, — Parlin, NJ 08859
18. *Uppala,* Kalyani & Satyadev, — Scotch Plains, NJ 07076
19. *Yerramilli,* Usha & Satyendranath, — Monmouth Jn. NJ 08852
20. *Dontamsetty,* Vani & Mahesh, — Piscataway, NJ 08854
21. *Harkara,* Satyaveni & Ashok Kumar, — Iselin, NJ 08830
22. *Rachamallu,* Srigowri & Hari, — Edison, NJ 08817
23. *Pendekanti,* Neeharika & Rajesh, — Bridgewater, NJ 08807
24. *Kolisetty,* Pushpalatha & Prasad, — Edison, NJ 08817

**Life Members:**

25. *Suryadevara*,Padmalatha&Rambabu,E.Brunswick, NJ 08816
26. *Neppalli,* Satya & Venkat, — Edison, NJ 08820
27. *Patlolla,* Usha & Ramakrishna Reddy, W. Windsor, NJ 08550
28. *Marepalli*, Kusuma & Hanumantha Rao, — Dayton, NJ 08810
29. *Kolli,* Satyalakshmi & Mohan, — Edison, NJ 08817
30. *Lanka*, Sreeka & Rama, — Annandale, NJ 08801
31. *Sudula,* Vijaya & Nagesh, — Cranbury, NJ 08512
32. *Lanka*, Vijaya & Meherchand, — Edison, NJ 08820
33. *Darisipudi,* Usha & Subhash, — E. Brunswick, NJ 08816
34. *Gavini,* Nagajyothi & Gopikrishna, — Plainsboro, NJ 08536
35. *Kasukhela,* Sudha & Bhaskar, — Kendall Park, NJ 08824
36. *Eleswarapu*,Syamala& Ramakrishna, E.Brunswick, NJ 08816
37. *Katepalli*,Basavalakshmi&Prabhakar, E.Brunswick, NJ 08816
38. *Malapaka,* Swarna & Sastry, — E. Brunswick, NJ 08816
39. *Kanakamedela*,Tejovathy&Sivasankar,Bridgewater,NJ 08807
40. *Cheedalla,* Surekha & Srinivas, — E. Brunswick, NJ 08816
41. *Vallabhaneni,* Malathi & Krishna, — Holmdel, NJ 07733
42. *Guda,* Rama & Krishna, — Hamilton, NJ 08619
43. *Kadiyala*, Madhavi & Patanjali, — Princeton, NJ 08540
44. *Amaravadi*, Anand, — Fresh Meadows, NY 11365
45. *Annadanam,* Vara & Ravi, — Denville, NJ 07834
46. *Potharlanka*, Arjaalu & Gopinadh, — Woodbridge, NJ 07095
47. *Gunturi,* Radha & Srinivas, — Bridgewater, NJ 08807
48. *Khuddus*, Shahnaz & Mohammed, — Morganville, NJ 07751
49. *Kambam,* Usha & Ramesh, — Plainsboro, NJ 08536
50. *Ryapudi,* Jaya & Sudhakar, — New Foundland, NJ 07435
51. *Krosuri*, Sunita & Ramana, — W. Windsor, NJ 08550
52. *Doddapaneni*, Girija & Harinath, — Hatboro, PA 19040
53. *Mallishetty,* Aparna & Srinivas, — Wanaque, NJ 07465

**Sankranthi Accounts (Dedicated Childrens Program)**

**Date:** February 03, 2002 at 12 Noon
**Venue:** Bridgewater Temple Auditorium
**Lunch:** Prepared by volunteers.
**Attendance:** 350+
**Participant Children:** 85

| *Income:* | | *Expenses:* | |
|---|---|---|---|
| **Door collections**: | $2,468 | **Temple Rent**:: | $ 690 |
| **Membership:** | $ 710 | **Audio:** | $ 300 |
| | | **Laddoo,Samosas**: | $ 430 |
| | | **Flyers & Postage**: | $ 385 |
| | | **Awards & Prizes:** | $ 125 |
| | | **Miscellaneous:** | $ 85 |
| **Total Income:** | **$2,468** | **Total Expenses:** | **$2,015** |
| **Net Savings:** | | | **$ 453** |


# OMEGA TRAVELS

18 E. Harrison Place, Livingston, NJ 07039

Centrally located in New Jersey

Professional Service

**Plan your next trip with us!**

Best Fares

Call

**SHYLA**

TEL: (973) 992-0138 (973)-992-0143 FAX: (973)-992-5491

Email: Omegatravels@home.com Omegatravels@hotmail.com

**Visit: www.travelomega.com**

Call for emergency travel needs/passport service

# LIVINGSTON PEDIATRICS

## RAMALAKSHMI YERRAMILLI
## M.D., F.A.A.P.

*Child HealthCare You Can Trust*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

345 Livingston Ave.
New Brunswick, NJ 08901
(732)-246-7171

77 Brunswick Woods Dr.
East Brunswick, NJ 08816
(732)-238-6644

**Affiliated with:**
St. Peter's University Hospital
Robert Wood Johnson University Hospital

Evening, Daytime and Weekend hours available in both offices for your convenience

Over 20 Healthcare Insurance Plans accepted

Multi lingual staff
(hindi, tamil, telugu and spanish)

# న్యాయం

- రాధిక నోరి, Tallahassee, FL

(ఈ కథ వంగూరి ఫౌండేషన్ వారి అమెరికా కథా సంకలనం 5 నుండి రచయిత్రి, వంగూరివారి అనుమతితో ప్రచురించబడుతున్నది. ఈ కథపై మీ అభిప్రాయాలను తెలుపగలరని ఆశిస్తున్నాం. రచయిత్రికి, వంగూరివారికి కృతజ్ఞతలు. .... కి.ర.)

విశాలమైన ఆ భవనం ముందు కారు ఆగింది. తన తెల్లకోటుని విప్పి కారులోనే వుంచి బయటికి దిగింది సుమేధ. ఎదుటవున్న ఆ భవనంతోపాటు ఆ వీధిలో కనిపిస్తున్న ఇళ్ళన్నిటినీ ఒక్కసారి కలయజూసింది. అన్ని ఇళ్ళు ఒకదానితో ఒకటి పోటీ పడుతున్నట్లుగా వున్నాయి. అన్నిటిలోకీ ఎదురుగా వున్న ఆ మేడ మాత్రం ఇంకా ఎక్కువ అందంగా వుంది. ఇంటి ముందర లాను సమతలంగా ఒక ఆకుపచ్చ తివాసీ పరిచారా అని భ్రమపరిచేంత అందంగా, నున్నగా మెరుస్తోంది. ఇంటిముందు రెండువైపులా రెండు జపనీస్ మెగ్నోలియా చెట్లు విరగబోసి ఈ చెట్లకి పూలే తప్ప ఆకులే లేవా అనిపిస్తున్నాయి. ఇంటి గుమ్మందగ్గర వేసిన గులాబీ మొక్కలు పువ్వులతో గాలికి కదులుతూ ఎన్నో వింతైన అందాలను ఒలికిస్తున్నాయి. ఆ పరిసరాలను చూస్తూ తన మనసులోని అలజడిని కాస్సేపు మరిచిపోయింది సుమేధ. త్వరలోనే తనుకూడా ఇటువంటి ఎలీట్ ఏరియాలో తన డ్రీమ్ హౌస్‌ని నిర్మించుకుంటుంది అనుకుంది భవిష్యత్తు పై ఆశగా. ఆ ఇంటి గుమ్మంవరకు మెల్లిగా నడచి వెళ్ళి డోర్‌బెల్ నొక్కుదామనుకుంటూనే అప్రయత్నంగా డోర్‌నాబ్‌ని తిప్పింది. వెంటనే ఆమె ఆశ్చర్యపోయేలాగా ఆ తలుపు తెరుచుకుంది. సంకోచంగా లోపలికి అడుగుబెట్టి సందేహంగా గుమ్మందగ్గరే ఆగి పోయిన సుమేధ "ప్లీజ్‌కమిన్, లోపలికి రా" అన్న గొంతు విని ఒక్కసారి వులిక్కిపడింది. ఎదురుగా హాల్లో ఒకాయన వీల్ ఛెయిర్‌లో కూర్చుని కుతూహలంగా సుమేధ వైపు చూస్తున్నాడు. వయసు ఎంతవుంటుందో తెలియదు కానీ చూడటానికి ఏభైఏళ్ళ వాడిలాగా కనిపిస్తున్నాడు. సుమేధ మెల్లిగా అడుగులు తడబడకుండా, ఒకవేళ తడబడినా ఆ తడబాటు బయటికి కనిపించకుండా తనశాయశక్తులా ప్రయత్నిస్తోంది.

"డోర్‌బెల్ త్వరగా ఆన్సర్ చేయలేకపోతే నువ్వు బయటేనుంచొని ఇబ్బంది పడాల్సి వస్తుందని తలుపు లాక్ చేయద్దని హౌస్‌కీపర్‌కి చెప్పాను" అన్నాడు ఆయన.

"అలా కూర్చో. ప్లీజ్ హేవ్ ఎ సీట్" సోఫా చూపిస్తూ అన్నాడు.

సుమేధ సోఫాలో కూర్చుంటూ అంత దగ్గరనుండి ఆయనను పరిశీలనగా చూసి ఒక్కసారి ఆశ్చర్యపోయింది." అచ్చు నాలాగే వున్నాడు. వద్దనుకుని ఆనాడు వదిలేసినా పోలికలు రాకుండా ఆపటం, పాపం, ఆయన వలన కాలేదు" కోపంగా మనసులో అనుకుంది సుమేధ.

"నాపేరు కృష్ణమూర్తి. నిన్న ఫోనులో మాట్లాడినపుడు చెప్పాను, నీకు గుర్తుందో లేదో. ఆమెరికన్స్ అందరూ క్రిస్ అంటారు" సుమేధని వెయ్యి కళ్ళతో పరికిస్తూ అన్నాడు ఆయన. "అచ్చు నాలాగే వుంది. నా కన్నకూతురు, నా స్వంత రక్తం అనుకున్నాడు ఆనందంగా.

"గుర్తుంది" మెల్లిగా అంది సుమేధ.

"ఇప్పుడు ఏం చేస్తున్నావు నువ్వు? చదువుకుంటున్నావా? లేక ఏదైనా జాబ్ చేస్తున్నావా?" కుతూహలంగా అడిగాడు కృష్ణమూర్తి. సుమేధ గురించిన వివరాలు తెలుసుకోవాలని అతని హృదయం తహతహలాడుతోంది.

"న్యూరాలజీలో రెసిడెన్సీ చేస్తున్నాను" క్లుప్తంగా అంది సుమేధ.

"ఇన్నాళ్ళు వద్దు అనుకుని వదిలేసిన మనుషుల గురించి ఇప్పుడీ వివరాలన్నీ ఎందుకు" అనుకుంటూ చికాకు పడింది మనసులో.

కృష్ణమూర్తి గర్వంగా చూసాడు సుమేధని ."నా కూతురు డాక్టరు" అనుకున్నాడు ఆనందంగా. సుమేధ కొన్ని సెకన్లపాటు మౌనం వహించింది.

"మీకు నా గురించి ఎలా తెలిసింది? ఇన్నేళ్ళుగా మి గురించిన వివరాలు ఏవీ మాకు తెలియవు. మరి మా ఫోను నంబరు ఎవరిచ్చారు?" కుతూహలం పట్టలేక మెల్లిగా అడిగింది.

'రెండు నెలల క్రితం ఇండియా వెళ్ళాను. అప్పుడు మీ గురించి వాకబు చేసాను. మావాళ్ళు ఎవరికీ మీగురించి ఏమీ తెలియదు. మీ మామయ్యల నడిగితే వాళ్ళకి కూడా ఏమీ తెలియదన్నారు. మీరు ఇక్కడకు వచ్చిన దగ్గరనుండీ మీ వివరాలేవీ అసలు వాళ్ళకి తెలియదని, మీ గురించి పూర్తిగా మర్చిపోయామని అన్నారు. నన్ను చూసి జాలిపడి అనుకుంటాను, చివరికి మీ అమ్మస్నేహితురాలెవరో ఒకావిడ వుందని, ఆవిడకి ఏమన్నా తెలుస్తుందేమోనని ఆవిడ ఎడ్రసు ఇచ్చారు. మీమీద కోపంతో వాళ్ళెప్పుడూ ఆవిడని మీ వివరాలేవీ అడగలేదుట. ఛాన్స్ తీసుకుందామని నేనే ఆవిడ ఇల్లు వెతుక్కుంటూ వెళ్ళి అడిగాను. ఆవిడ మొదట్లో అసలు నాతో మాట్లాడటానికి కూడా ఇష్టపడలేదు.ఇన్నేళ్ళు ఏమీ పట్టించుకోకుండా ఇప్పుడు సడెన్‌గా వాళ్ళ గురించి మీకెందుకు అంటూ చాలా పరుషంగా మాట్లాడింది. ఐ కెన్ అండర్‌స్టాండ్ హెర్ ఫీలింగ్స్ -- ఎనివే, చివరికి ఎలాగైతేనేం, మీ అమ్మ లీగల్‌గా ఇంకానా భార్యేనని, వివరాలు చెప్పకపోతే ఆ చెప్పని వారందరి మీదా లీగల్ యాక్షన్ తీసుకుంటానని బెదిరిస్తే, అప్పుడు మీఫోను నెంబరు మాత్రం ఇచ్చి ఇంక వెళ్ళిపోండి అంటూ నా ముఖంమీదే తలుపు వేసేసుకుంది. మీ వివరాలు ఎలాగైనా చెప్పించాలని ఏదో అలా బెదిరించాను కానీ అసలు లీగాలిటీస్ గురించి నాకు ఏమీ తెలియదు." నెమ్మదిగా చెప్తూ కొంచెంసేపు ఆగాడు కృష్ణమూర్తి.

"అసలు నువ్వుపుట్టావనే తెలియదు నాకు. ఇన్నాళ్ళు మీకు పెళ్ళాం బిడ్డలు బతికారో చచ్చారో కూడా పట్టలేదు అంటూ ఆవిడ అంటే, మాటవరసకే అలా అంటున్నారో, లేక నిజంగానే నాకు ఒక బిడ్డ వుందో తెలుసుకో లేక పోయాను. ఇక్కడకు తిరిగి వచ్చిన తర్వాత ఒకరోజు ఆ ఫోను నంబరుకి ఫోనుచేసాను.. మీ అమ్మపేరు జయలక్ష్మి అని గుర్తుంది నాకు. కాని ఇప్పుడు ఆమెని అందరూ ఏమని పిలుస్తారో, నీ పేరేమిటో, మీ ఇంట్లో ఇంకా ఎవరుంటారో, నా ఫోను ఎవరుఆన్సర్ చేస్తారో, వాళ్ళకి నా గురించి నేనేం చెప్పాలో ఇవేవీ తెలియవు నాకు. అందుకే కావాలని ఒకరోజు అర్ధరాత్రి మీరందరూ నిద్రపోతున్నప్పుడు ఫోను చేసాను. నేను కోరుకున్నట్లుగానే మీ ఆన్సరింగ్ మెషిన్ యాక్టివేట్ అయింది. కానీ మెస్సేజిలో జయలక్ష్మి విల్సన్ అన్నపేరు విని కొంచెం తికమక పడ్డాను. కానీ మనసాగక మర్నాడు మళ్ళీ ఫోను చేస్తే నా అదృష్టం కొద్దీ నువ్వు ఆన్సర్ చేసావు. అప్పుడే నీ పేరు సుమేధ అని తెలుసుకున్నాను." అంతవరకూ చెప్పి ఆగాడు కృష్ణమూర్తి.

ఆ విల్సన్ అన్న ఆయన ఎవరో, జయలక్ష్మి మళ్ళీ పెళ్ళి చేసుకుందేమో అసలు సుమేధ తనకు పుట్టిన బిడ్డో కాదో అంటూ రకరకాల ప్రశ్నలతో తను చాలా సతమతమయ్యాడని పైకి చెప్పలేదు అతను. "కానీ సుమేధలో అచ్చు గుద్దినట్లున్న తన పోలికలు చూసిన తర్వాత తన అనుమానం పూర్తిగా పోయింది. ఏ మాత్రం సందేహం లేదు. సుమేధ తన కూతురే! ఆమె తన ప్రతి రూపమే! తను వాళ్ళకి అన్యాయం చేసినా దయామయుడైన భగవంతుడు మాత్రం తనని క్షమించి తనకి సుమేధ లాంటి అందమైన, తెలివైన కూతురుని ప్రసాదించాడు" అనుకున్నాడు మనసులో.

సుమేధ అంతా మౌనంగా వింది. మనసులో ఏవేవో జ్ఞాపకాలు ఊగుతున్నాయి. దుఃఖం, ఆవేశం, కోపం లాంటి భావాలు కలగలుపుగా నలుమూలల నుండీ చుట్టుముడుతూంటే తనని తాను సంబాళించుకోవటానికి శతవిధాల ప్రయత్నిస్తోంది. కదిలిస్తే బద్దలయే అగ్ని పర్వతంలాగానో, గాలి తగలగానే వర్షించే మేఘం లాగానో వుంది ఆమె పరిస్థితి. ఇంతలో ఆ హాల్లోకి హౌస్‌కీపర్ వచ్చింది. " వుడ్ యూ లైక్ టు డ్రింక్ ఎనీథింగ్ మేడమ్?" అని అడిగింది. కృష్ణమూర్తి ఒక్కసారి వులిక్కిపడి "సారీ, ఇంతసేపు నిన్ను అడగనే లేదు. ఏమన్నా తాగుతావా? ఏదన్నా తింటావా? ఏమన్నా చేయమని చెప్పనా? ఏంతింటావు నువ్వు?" అని అడిగాడు.

"నో , థేంక్స్, ఏమీ అక్కరలేదు. ఇవాళ శివరాత్రి, నాకు ఉపవాసం" అంది క్లుప్తంగా సుమేధ.

కృష్ణమూర్తి మళ్ళీ ఇంకోసారి వులిక్కిపడ్డాడు. శివరాత్రి, ఉపవాసం లాంటి మాటలు విని ఎన్నేళ్ళయిందో అనుకున్నాడు. "పోనీ కాఫీ అన్నా తాగుతావా? నాకోసం ఎలాగూ ఇప్పుడు చేస్తుంది" అన్నాడు.

"మీరు తాగండి. కాఫీ, టీల అలవాటు లేదు నాకు" అంది మళ్ళీ.

"పోనీ జ్యూస్ అన్నా తాగుతావా?" అని కృష్ణమూర్తి అడిగితే వద్దన్నట్లుగా తల అడ్డంగా వూపింది. "ఇప్పుడు అతిధి మర్యాదలెందుకు?" అనుకుంటూ మనసులో చికాకు పడింది.

హౌస్‌కీపర్ తీసుకొచ్చిన బ్లాక్ కాఫీ తాగుతూ ఆలోచిస్తున్నాడు కృష్ణమూర్తి. సుమేధను ఏం అడగాలో, ఎలా అడగాలో రాత్రంతా ఎంత ఆలోచించి రిహార్సల్సు చేసినా తీరా ఆ సమయం వచ్చేసరికి ఏమీ అడగలేక పోతున్నాడు. ఏదో తెలియని తడబాటు అతన్ని వుక్కిరి బిక్కిరి చేస్తోంది. తప్పు చేసానన్న గిల్టీ కాన్షస్నెష్ అతన్ని ఎమోషనల్‌గా క్రుంగదీస్తోంది.

సుమేధ పరిస్థితి వేరే విధంగా వుంది. నిన్న ఫోనులో కృష్ణమూర్తి మాటలు వింటున్నపుడు మొదట్లో తనకేమీ అసలు అర్థం కాలేదు. మెల్లిగా కృష్ణమూర్తి ఎవరో అర్థం అయ్యాక పట్టరాని ఆవేశం కలిగింది. అదృష్టం కొద్దీ ఆ ఫోను తను ఆన్సర్ చేసింది. అమ్మేకనక అయ్యుంటే ఏమయేదీ? ఆ తర్వాత అయనకి ఇన్నేళ్ళ తర్వాత తమ వివరాలు ఫోను నెంబరు ఎలా తెలిసాయి అన్న కుతూహలం, అసలు ఆయన తన్ను ఇప్పుడు ఇన్నేళ్ళ తర్వాత ఎందుకు కలుసుకోవాలనుకుంటున్నాడు అన్న సందేహం, అసలీయన తన తండ్రి అవునా కాదా, ఈ ప్రపంచంలో ఎందరు కృష్ణమూర్తులు లేరు అన్న అనుమానం, వీటన్నిటినీ మించి ఎప్పుడన్నా జీవితంలో ఆయన ఎదురు పడితే ఆయన్ను అడగాలనుకున్న ప్రశ్నలు, ఆయనతో చెప్పాలనుకున్న విషయాలు, ఇప్పుడు అవకాశం వచ్చింది కాబట్టి దీనిని వదులుకోకూడదన్న ఆతురత – ఇవన్నీ ఆయన్ని కలుసుకునేందుకు తనను ఒప్పుకునేలాగా చేసాయి.

సుమేధ ఆలోచనలని భంగపరుస్తూ " మీ అమ్మ ఎలా వుంది?"అని అడిగాడు కృష్ణమూర్తి. అతనికి తెలియకుండానే అతని గొంతులో ఏదో తెలియని జంకు, సంకోచం ధ్వనించాయి.

తన ఆలోచనలలో గాఢంగా నిమగ్నురాలైన సుమేధ కృష్ణమూర్తి ప్రశ్న వినగానే ఒక్కసారి చివ్వున తలెత్తింది. ఎవరికైనా ఆయువు పట్టులో దెబ్బ తగిలితే కలిగేటటువంటి బాధ ఒక కంటిలో, దెబ్బ తిన్న పులిలో కనిపించే కక్ష ఇంకొక కంటిలో కనిపించాయి. ఆమె రెండు కళ్ళలో కృష్ణమూర్తికి. ఏదో తెలియని భయంతో మనసు కనిపించింది.

"ఎలా వుంటుందనుకొన్నారు? ఎలా వుండాలని ఆశించి ఆనాడు అలా చేసారు?" తీక్షణంగా చూస్తూ ఎదురు ప్రశ్న వేసింది సుమేధ.

ఇటువంటి ప్రశ్నలేవోఎదురుకోవాల్సి వస్తుందని ముందే వూహించినా కృష్ణమూర్తి వెంటనే ఏ సమాధానమూ చెప్పలేక పోయాడు.

"సుమేధా! నీకు నా మీద కోపం వుండటం చాలా సహజం. ఇదంతా ఎందుకిలా అయిందో నిజంగా నాక్కూడా సరిగ్గా తెలియదు. బహుశ ఆ వయసులో జీవితం అంటే సరైన అవగాహన నాకు లేకపోవటం వలన కావచ్చు. నేను ఈ దేశానికి స్టూడెంటుగా చదువుకోటానికి వచ్చాను. నీసా నా క్లాస్మేట్. చాలా ధనవంతుల అమ్మాయి. అందం, డబ్బు, ఆడంబరం, తెలివిగల నీసా పట్ల ఆ వయసులో సహజంగానే నేను ఆకర్షితుడనయ్యాను. నీసా కూడా అందరు బోయ్ ఫ్రెండ్స్ లోకి నేనంటే ప్రత్యేకత చూపించేది. మేమిద్దరం చాలా సన్నిహితులమయ్యాము. పెళ్ళి గురించి మేమెప్పుడూ డిస్కస్ చేయలేదుకానీ దంపతులలాగానే వుండే వాళ్ళం. మామధ్య శారీరకమైన సంబంధంకూడా వుండేది. చదువైన వెంటనే నీసా ఇచ్చిన ఆర్థిక సహాయంతో బిజినెస్ మొదలెట్టాను నేను. నీసాని విడిచిపెట్టి ఇండియా కూడా వెళ్ళాలనిపించేది కాదు నాకు. ఇంతలో మా అమ్మకు సీరియస్‌గా వుందని, ఇంక బతికే ఆశలేదని ఫోను వస్తే ఇంక వెళ్ళక తప్పలేదు. ఆఖరి ఘడియలలో వున్న ఆవిడ మనశ్శాంతి కోసం మీ అమ్మ మెడలో ఆ మూడుముళ్ళు వేసాను. అంతా ఎంతవేగంగా జరిగిపోయిందంటే మీ అమ్మగురించిన వివరాలేవీ నేను పట్టించుకోలేదు. ఆమె ముఖంకూడా సరిగా చూడలేదు. పెళ్ళయిన నాలుగో రోజనుకుంటాను, మా అమ్మ నా పెళ్ళి చూసానన్న తృప్తితో కళ్ళు మూసింది. ఆ కర్మకాండలన్నీ ముగించుకుని పంజరంలో నుండి బయటపడ్డ పక్షిలా ఇక్కడకు వచ్చేసాను. ఈ పెళ్ళి గురించి నీసాతో నేనేమీ చెప్పలేదు. ఈ విషయాలు ఏమాత్రం తెలిసినా నీసా ఇంక నాతో తెగతెంపులు చెసుకుంటుందేమో అని భయపడ్డాను. అంతా ఒక పీడకల లాగా మర్చిపోయాను. అప్పుడప్పుడు మానాన్న దగ్గరనుండి నీ భార్యని ఎప్పుడు తీసికెళతావంటూ వుత్తరాలు వచ్చేవి. డబ్బు సంపాదన మత్తు, నీసా మోజులో తలనిండా మునిగిన నాకు నా స్వార్థమే తప్ప ఇంక వేరే ఏ విషయమూ గుర్తు రాలేదు. నేను తప్పు చేస్తున్నానని కానీ, దానివలన ఏ పాపము ఎరుగని ఒక ఆడపిల్ల శిక్ష అనుభవిస్తోందని కానీ నాకెప్పుడూ గుర్తింపు కలగలేదు. ఏళ్ళు గడిచి పోయాయి. నేను మళ్ళీ ఇండియా వెళ్ళనేలేదు. మా నాన్న కూడా పోయాక ఇంక ఇంటినుండి వుత్తరాలు కూడా తగ్గిపోయాయి. నా స్వభావం బాగా అర్థం చేసుకున్న నా అన్న దమ్ములు నా భార్య ప్రసక్తి నా దగ్గర ఎప్పుడూ తీసుకొచ్చేవారుకాదు. వాళుక్కూడా తరుచుగా నేను పంపే డబ్బుతో తృప్తి పడ్డారు. నీసా ఇన్నేళ్ళనుండి నాతో కలిసి వున్నా పెళ్ళిమాట ఎప్పుడు ఎత్తేది కాదు. 'ఇప్పుడు పెళ్ళి కాకపోతే ఏం, దానివల్ల ప్రత్యేకంగా వచ్చే లాభం ఏమిటి?ఇప్పుడు భార్యా భర్తల లాగానే వున్నాంగా, ఇంక దానికి పెళ్ళి అన్న కమిట్‌మెంటూ ఎందుకు?' అనేది. అప్పుడు ఆమె మాటలు నాకు సరియైనవిలాగానే అనిపించేవి. కానీ కార్ యాక్సిడెంట్‌లో నాకాళ్ళు రెండూ యాంప్యుటేట్ చేసాక నీసా నన్ను విడిచి వెళ్ళిపోయినపుడు మాత్రం మనసుతో ముడిపడిన బంధాలు మాత్రమే శాశ్వతమైనవని నేను గ్రహించాను. బిజినెస్‌లో వాటాలకోసం నీసా కోర్టులకెక్కబోతూంటే ఆమె అడిగినంత డబ్బు ఇచ్చేసి అవుటఫ్ కోర్టు సెటిల్‌మెంట్ చేసుకున్నాను. మనుషులే దూరమైన తర్వాత డబ్బు పోతే మాత్రం ఏముంది? దీనికి కోర్టులు, కేసులు ఎందుకు? అయినా నా దగ్గర ఇంకా చాలా డబ్బే వుందిగా! నా మిగిలిన జీవితం అంతా కంఫర్టబుల్‌గా గడపటానికి ఇప్పుడు వున్న డబ్బుచాలు. కానీ డబ్బొకటేనా మనిషికి కావలసింది? జీవితంలో కంఫర్ట్స్, లక్జరీస్ వుంటే చాలా?" ఇంకా ఎంతసేపు అలా కృష్ణమూర్తి చెప్పేవాడో, అతని వాక్ప్రవాహాన్ని మధ్యలోనే సుమేధ ఆపేసింది.

"చాలవు. మనిషికి డబ్బు ఒకటే ముఖ్యం కాదు. కష్టమైనా, సుఖమైనా పంచుకునే తోడు వుండాలి. ఈ నిజం మీకు ఇన్నాళ్ళూ తెలీలేదు. ఇప్పుడు కాళ్ళుపోయి, జీవితం అంతా ఇంకొకరి మీద ఆధారపడి బ్రతకవలసిన పరిస్థితి వచ్చినప్పుడు, ఇన్నాళ్ళూ మిమ్మల్ని ప్రేమిస్తోందనుకున్న వ్యక్తి మిమ్మల్ని మోసంచేసి మీకు దూరం అయినపుడు ఈ విషయాలన్నీ మీకు తెలుస్తున్నాయి. అయినా ఇప్పుడీ విషయాలన్నీ మీరు నా కెందుకు చెప్తున్నారు? ఇవన్నీ చెప్పటానికి నన్ను ఇక్కడికి రమ్మన్నారా? ఇదంతా వినాల్సిన అవసరం నాకేమిటి?" విసురుగా కటువుగా అంది సుమేధ.

కృష్ణమూర్తి నిదానంగా చూసాడు సుమేధ వైపు."సుమేధా! అంత కఠినంగా మాట్లాడకు. జరిగిపోయిన గతాన్ని తలుచుకుని నామీద కోపమేనా? ఇప్పుడు వర్తమానంలో నా ఒంటరితనానికి, అశక్తతకూ, భార్యా బిడ్డలు వుండి కూడా ఎవరూలేని బికారి జీవితం గడుపుతున్న నా దౌర్భాగ్యానికి నా మీద ఏమాత్రం జాలి కలగటం లేదా?" జాలిగా అడిగాడు కృష్ణమూర్తి.

సుమేధ కంపరంగా చూసింది కృషమూర్తి వైపు. "జాలా? మీమీదా? ఎందుకు? మీరిప్పుడంటున్న ఆ ఒంటరి తనం, దౌర్భాగ్యం ఇవన్నీ మీకు మీరు బహుమతిగా ఇచ్చుకున్నవి. కానీ మా అమ్మ ఏ తప్పు చేసిందని ఇన్నాళ్ళూ ఆ ఒంటరితనాన్ని భరించింది? ఆమె చేసిన నేరం, పాపం ఏమిటి? పెద్దలు చెప్పిన వాడిని పెళ్ళి చేసుకుంది. ముచ్చటగా మూడు రోజులు కాపురం చేసిన ఆ పెద్దమనిషి ఆ తర్వాత అకారణంగా తనని విడిచి పెట్టేస్తే ఇరవై ఏళ్ళయినా లేని ఆమె జీవితం ఇంక ఎంత దుర్భరమో మీకు తెలుసా? మీరెప్పుడు వచ్చి తనని తీసుకెళతారో తెలియదు. అసలు వస్తారో, రారో కూడా తెలియదు. తన వలన కానీ, తనవారి వలన కానీ ఏమన్నా లోపాలు, తప్పులు జరిగాయేమో తెలియదు. అసలు మీ ఉద్దేశ్యం ఏమిటో, మీరేంకోరుకుంటున్నారో తెలియదు. ఏమీ తెలియని అయోమయస్థితిలో , తన జీవితం ఎటు పయనించబోతోందో తెలియని అగమ్యగోచరంలో మా అమ్మ ఎన్నాళ్ళు, ఎన్నేళ్ళ నరకం అనుభవించిందో మీకు తెలుసా? ఇండియాలో ఒక పాతికేళ్ళ క్రితం సమాజం ఎలా వుండేదో మీకేమన్నా గుర్తుందా? భర్త విడిచి పెట్టిన ఆడదాన్ని నలుగురూ ఎంత హీనంగా చూస్తారో, ఆమె మనుగడ ఎంత దుర్భరం చేస్తారో మీకేమన్నా తెలుసా? బయటకు వెళితే పదిమంది పది రకాల ప్రశ్నలతో వేధించేవారు. ఇంట్లోకూడా అత్తయ్యలు సూటిపోటీ విసుర్లతో బాధించేవారు. వారికి జడిసి మామయ్యలు ఏమీ అనేవారు కాదు. ఆ బాధలు, అవమానాలు భరించలేక ఈ జీవితాన్ని ఇంక అంతం చేసుకోవాలన్నా అడ్డుగా నేను వుండిపోయాను. మీరు వద్దనుకుంటూ గడిపిన ఆ మూడు రోజుల సాన్నిహిత్య ఫలితంగా నేను పుట్టాను. మీ వాళ్ళు వూరు మారటం వలన అనుకుంటాను, నాగురించి వాళ్ళకేమీ తెలియదు. అసలు నేను ఇండియాలో వున్న ఆ పదేళ్ళలోనూ ఎప్పుడూ మీవాళ్ళెవరూ కనీసం మా కుశలమైనా కనుక్కున్నట్లు నాకు గుర్తు లేదు. చిన్నప్పుడు అవమానాలు అమ్మతోపాటు నాక్కూడా తప్పలేదు. ప్రతీవాళ్ళూ నాకేమాత్రమూ తెలియని నా తండ్రి గురించి నన్ను అనేక ప్రశ్నలు అడిగేవారు. రకరకాలుగా మాట్లాడేవారు. అందరి పిల్లలాగ నాకెందుకు తండ్రిలేడో, మా అమ్మ నేను మామయ్యల ఇంట్లో ఎందుకు వుంటామో, మా అమ్మ ఎప్పుడూ అంత దీనంగా వుంటుందో మొదట్లో నాకు తెలిసేది కాదు. కానీ కష్టాల వలన వయసుని మించిన పరిపక్వత చప్పునే వచ్చింది నాకు. పరిస్థితి బాగానే అర్థం అయింది. కానీ అందరిలాగానే నాకు తల్లి ప్రేమతోపాటు తండ్రి ప్రేమకూడా కావాలని, తల్లితండ్రులిద్దరితోనూ సంపూర్ణ కుటుంబ జీవతం గడపాలని మనసులో గాఢమైన కోరిక వుండేది. మా అమ్మ తను ఎంతటి బాధల్లో వున్నా నా కెలాంటి లోపమూ రానిచ్చేది కాదు. కేవలం నా క్షేమం, భవిష్యత్తు కొరకు తనని ఎంత దీనంగా చూస్తున్నా మామయ్యల పీడ వదలలేదు. ఇంటా బయటా అందరూ అమ్మని పది రకాలుగా మాటలనేవారు. నడవడిక మంచిది కాదు, అందుకే మొగుడు వదలశాడు అని కొందరు, అసలు నేనేనెవరికి పుట్టానో తెలియదని కొందరు, అసలు సంసారానికే పనికి రాదని ఇంకొందరు----" అవమానం,

దుఃఖంతో కళ్ళనిండుగా నీళ్ళు వచ్చేసి గొంతు వణుకుతూంటే కాస్సేపు ఆగింది సుమేధ. గతానికి సంబంధించిన చేదు జ్ఞాపకాల అలలు నిలువునా ముంచెత్తుతూంటే వూపిరాడక ఆమె వుక్కిరి బిక్కిరవుతోంది. వింటూన్న కృష్ణమూర్తికి గుండెలు పిండినట్లుగా వుంది. ఈ

విషయాలన్నీ అతను చూచాయగా ఊహించినవే అయినా సుమేధ నోటి మీదుగా వింటూంటే ప్రాణం పోయినంత బాధగా వుంది. వెంటనే కూతురుని గాఢంగా హృదయానికి హత్తుకుని,

"నన్ను క్షమించు తల్లీ నీకు, మీ అమ్మకి నేను చేయరాని అన్యాయమే చేసాను. కానీ దయతో నా తప్పుని దిద్దుకునే అవకాశాన్ని నాకు ఇవ్వమ్మా" అని చెప్పాలని, తన చేత్తో ఆమె కన్నీటిని తుడవాలని చాలా గాఢంగా అనిపించింది. కానీ ధైర్యం చాలక తన కోరికను మనసులోనే దాచేసి మౌనంగా వుండిపోయాడు. సుమేధ కళ్ళు తుడుచుకుని మళ్ళీ చెప్పటం మొదలుబెట్టింది.

"ప్రతి మనిషి నుదుటి రాత ఆ దేవుడు రాస్తే మా అమ్మ నుదుటి రాతని మాత్రం మీరు మీ ఇష్టమొచ్చినట్లు మార్చి రాసేసారు. అసలు మీకు ముందునుండీ ఆ నీసా అంటే అంత గాఢమైన ఫీలింగ్స్ వుంటే మరి మా అమ్మని ఏందుకు పెళ్ళి చేసుకున్నారు? మీ ఆబ్లిగేషన్‌కి మా అమ్మని ఎందుకు బలి చేసారు? కేవలం మరణశయ్యమీద వున్న మీ అమ్మ గారి ఆఖరి కోరిక తీర్చటం కోసం చేసుకున్నా, ఆ తర్వాత ఆ వివాహబంధానికి కట్టుబడి ఎందుకు వుండలేదు? ఒక ఆడదానికి ఇచ్చిన మాటకొరకు ఇంకొక ఆడదాన్ని ఎందుకు మోసం చేసారు? మా అమ్మకు, మీ అమ్మకు, చివరికి ఆ నీసాకి, మీరు ఎవ్వరికీ ఫెయిత్‌ఫుల్‌గా వుండలేకపోయారు. ఈ నాడు మీరు ఎంత దయనీయకరమైన పరిస్థితిలో వున్నా మమ్మల్ని ఇన్ని కష్టాలకి గురి చేసిన మీమీద నాకు జాలి ఎలా కలుగుతుంది? మా అమ్మ ధైర్యస్థురాలు, పట్టుదల గల వ్యక్తి కాబట్టి నాకోసం, నా భవిష్యత్తు కోసం తన కలతలు, కన్నీళ్ళు అన్నీ భరించింది. నాకు సుమారు తొమ్మిదేళ్ళ వయసనుకుంటాను అప్పుడు. ఒకరోజు ఒక అమెరికన్ దంపతులు మా ఇంటికి వచ్చారు. వాళ్ళబ్బాయి ఇక్కడ యూనివర్సిటీలో రెలిజియన్‌లో ప్రొఫెసర్. మన ఇండియన్ కల్చర్, రెలిజియన్ లో చాలా ఇంటరెస్ట్, మక్కువ ఉండటంవలన తనతో పాటే పనిచేసే ఒక ఇండియన్ యువతిని పెళ్ళి చేసుకున్నాడు. కానీ విమాన ప్రమాదంలో వాళ్ళిద్దరూ హఠాత్తుగా మరణిస్తే వారికి పుట్టిన పిల్లవాడిని వాళ్ళ కొడుకు కోరిక ప్రకారం ఇండియన్ పద్ధతులలో పెంచటానికి వారిక హెల్ప్ కావలసి వచ్చింది. కోడలి వైపు వారు ఆ బాధ్యతను తీసుకోటానికి నిరాకంరిస్తే ఇండియానుండి ఎవరినైనా తెచ్చుకుందామని ఇండియా వచ్చి న్యూస్‌పేపర్ లో ఒక ఎడ్ ఇచ్చారుట. అమ్మదానికి రెస్పాండ్ చేస్తే ఆమెను కలుసుకుని మాట్లాడటం కోసం మా ఇంటికి వచ్చారు. వారితో మా అమ్మ నన్ను తీసుకుని ఒక నానీగా ఇక్కడకి వచ్చింది. నిప్పులు కడిగే సోమయాజుల వంశంలో పుట్టి పరాయి వాళ్ళ పంచన పనిమనిషిగా వుండటానికి అమ్మ పరిస్థితి అంతకంటే గొప్పగా ఏమీ లేకపోయినా వాళ్ళని వదిలేసి అమ్మ అలా అమెరికా వెళ్ళిపోవటం వారికి సుతరామూ నచ్చలేదు. కానీ అమ్మ వాళ్ళ వ్యతిరేకత ఏమీ పట్టించుకోలేదు. నా భవిష్యత్తు దృష్టిలో పెట్టుకుని ధైర్యంగా ఇక్కడకు వచ్చేసింది. కొన్నేళ్ళు పోయిన తర్వాత అమ్మమీద ప్రేమాభిమానాలతో అయన చట్టరీత్యా అమ్మని ఎడాప్ట్‌చేసుకున్నాడు. తమ తర్వాత అమ్మకు ప్రొటక్షన్ వుండాలని మళ్ళీ పెళ్ళి చేసుకోమని కూడా ప్రోత్సహించాడు. కానీ తనకి ఇంక పెళ్ళిమీద ధ్యాసలేదని, నాభవిష్యత్తుని రిస్క్ చేయటం తనకిష్టంలేదని అమ్మ మళ్ళీ పెళ్ళి వద్దంది. తనకాళ్ళ మీద తాను నిలబడాలని చదువుకుంటాననంటే ఆయన అమ్మని ఇక్కడ చదువులో చేర్పించాడు. ఇవ్వాళ అమ్మ ఒక పెద్ద కంపెనీలో ఛీఫ్ ఎకౌంటంట్. వాళ్ళ మనవడి బాధ్యత, నా బాధ్యతలను సక్రమంగా నిర్వర్తిస్తూ, ఇల్లు సవరించుకుంటూ, ఆ ముసలి దంపతుల అవసరాలు కనిపెడుతూ అమ్మ ఇక్కడ ఎంతో ప్రొడక్టివ్ లైఫ్ గడుపుతోంది. కానీ ఎంత బిజీ లైఫ్ వున్నా చుట్టూ మేమందరం ఎంతమంది వున్నా అమ్మకి భర్తవుండి లేదు. సౌభాగ్యం వుండి అందుబాటులో లేదు, తన సుఖాలన్నిటినీ అమ్మ నాకోసం త్యాగం చేసింది. నా కోసం ఎన్నో బాధలు, అవమానాలు సహించింది. నా కోసమే బతుకుతోంది. అలాంటి అమ్మకోసం నేనేం చేయటానికైనా సిద్ధమే! త్వరగా చదువుముగించి, మంచి ఉద్యోగం చేసి మా అమ్మని సుఖపెట్టాలి. ఇంక నువ్వు స్ట్రగుల్ కానక్కర్లేదు, రెస్ట్ తీసుకోమని చెప్పాలి. అందుకే స్కూల్లో ఉన్నప్పుడు రెండుసార్లు బడిలో ప్రమోషన్ తీసుకున్నాను. హైస్కూల్ అయిన వెంటనే సిక్సియ్యర్ మెడికల్ ప్రోగ్రామ్‌లో చేరాను. అది అయిన వెంటనే న్యూరాలజీలో రెసిడెన్సీ మొదలు పెట్టాను. ఇంకో ఏడాదిలో ఇది కూడా పూర్తవుతుంది. అప్పుడు పెద్ద జాబ్ చేసి మా అమ్మను సుఖపెడతాను. ఆమెను పువ్వుల్లో పెట్టి పూజ చేస్తాను. నాకు నచ్చినవాడిని, మా అమ్మ మెచ్చిన వాడిని పెళ్ళి చేసుకుని ఆమె మనస్తాపాలన్నీ పోగొడతాను. నాకు మా అమ్మే తప్ప మీమీద ఎలాంటి ఫీలింగ్స్ లేవు. మీ మీద నాకు జాలి ఏమాత్రం లేదు. నిర్దయగా మమ్మల్ని ఇన్ని కష్టాలకి గురిచేసిన మిమ్మల్ని ఈనాడు మీరెంత నిస్సహాయస్థితిలో వున్నా నేనెందుకు పాపం అనాలి?" సూటిగా ప్రశ్నించింది సుమేధ. కోపం ఆవేశంతో ఆమె ముఖం ఎర్రబారింది.

ఆత్మస్థైర్యంతో సుమేధ అడిగిన ఈ ప్రశ్నకి కృష్ణమూర్తి వెంటనే సమాధానం చెప్పలేక పోయాడు. కొన్ని సెకన్ల తర్వాత మెల్లగా నోరు విప్పి, "అవును, నిజమే! నేను తప్పు చేసాను. కానీ పశ్చాత్తాపానికి మించిన ప్రాయశ్చిత్తం లేదంటారు. నా పాపాలను ప్రక్షాళనం చేసుకుని వాటి పరిహారం చెల్లించే అవకాశం నాకివ్వలేవా? చేసిన తప్పును గుర్తించి దాన్ని దిద్దుకునేందుకు ఆత్రపడుతున్న నాకు ఆ అవకాశమే ఇవ్వకపోతే ఎలాగ? నువ్వు చిన్నప్పుడు కోరుకున్న సంపూర్ణ కుటుంబ జీవితం కనీసం ఇప్పుడైనా నీకిచ్చే భాగ్యం నాకు లభిస్తుంది? నా తప్పులను మన్నించి, నేను చేసిన అన్యాయాన్ని మర్చిపోయి నన్ను మీ కుటుంబంలోకి రానిస్తారా? భార్యా బిడ్డలతో సంతోషంగా ఈ శేషజీవితం గడిపే మహద్భాగ్యం నాకు వుందా?" దయగా, జాలిగా, బేలగా, ఆశగా అడిగాడు కృష్ణమూర్తి.

సుమేధ ఆవేశం ఇంకా ఎక్కువైంది. " కృష్ణమూర్తిగారూ! నా మాటలు కటువుగా తోస్తే నన్ను క్షమించండి. ఇలాటివన్నీ ఇప్పుడు మా దగ్గరనుండి ఆశించటానికి మీకు సిగ్గు అనిపించటంలేదా? మీరు చేసిన తప్పులను, మాకు చేసిన అన్యాయాలను రాక్షసులకుకూడా మోక్షాన్ని ప్రసాదించిన ఆ భగవంతుడు క్షమిస్తాడేమో, పరమ సాత్వికురాలైన నా తల్లి కర్మ సిద్ధాంతాన్ని గట్టిగా నమ్ముతుంది కాబట్టి క్షమిస్తుందేమో! కానీ నేను మాత్రం క్షమించను, క్షమించలేను. ఎవరైనా దుఃఖాన్ని మరువగలరు. కానీ అవమానాన్ని ఎలా మరువగలరు? వాటి కారకులని ఎలా క్షమించగలరు? ఇన్నాళ్ళులేని తండ్రిప్రేమ నాకిప్పుడు అక్కరలేదు. అసలు నాకు తల్లి, తండ్రి, గురువు, దైవం, ఫ్రెండ్ అన్నీ మా అమ్మే! ఇంక వేరే తండ్రి నాకక్కరలేదు. నాకు అమ్మ, తమ్ముడు, గ్రాండ్ పేరెంట్స్ అందరూ వున్నారు. నాది సంపూర్ణ కుటుంబ జీవితమే! మీకు కాళ్ళు పోకుండా, మీ నీసా మిమ్మల్ని వదలి వెళ్ళకుండా వుంటే మీకు కూడా మా అవసరం ఎప్పటికి వచ్చేది కాదు. భార్యా బిడ్డల ప్రాముఖ్యత ఎప్పటికీ తెలిసేది కాదు. అలా జరగలేదు కాబట్టి ఇప్పుడు మా సాంగత్యాన్ని కోరుకుంటున్నారు. కనుక మీ స్వార్థం అప్పటికీ, ఇప్పటికీ ఏమీ మారలేదు. అవసరాలను బట్టి రంగులు మార్చే ఊసరవెల్లి లాంటి వారు మీరు. రేపు మళ్ళీ నీసానో, లేక మరో యువతినో తిరిగి వస్తే మిమ్మల్ని మళ్ళీ విడిచి వెళ్ళరని ఏమిటి నమ్మకం? అగ్ని సాక్షిగా వివాహమాడిన ఒక అమాయకురాలిని ఒక విదేశీయువతి మోజులో కళ్ళు మూసుకుపోయి అంత అమానుషంగా అన్ని కష్టాలకు గురిచేసిన మీరు మళ్ళీ అదే అన్యాయినికి ఇంకోసారి పాల్పడరని ఏమిటి గారంటీ? అసలు జరిగినదంతా మరచిపోయి ఇప్పుడు మేము మళ్ళీ మా జీవితాల్లోకి మిమ్మల్ని సంతోషంగా ఆహ్వానించ గలమని ఎలా అనుకున్నారు? ఆహ్వానించాలని ఎలా ఆశించారు? ఇది అడగటానికా నన్ను ఇక్కడకు రమ్మనమని అంతగా బతిమాలారు? అసలు మీ మనస్సాక్షి అందుకు ఒప్పుకుందా? అవునులెండి, అసలు మనసంటూవుంటే ఆనాడు అలా ఎందుకు చేయగలిగేరు? రాక్షసులకంటె హీనంగా ఎలా ప్రవర్తించగలిగేవారు? కేవలం నేను మీకూతురని అన్న ఒక్క కారణం వలన నా దగ్గర తండ్రిగా మీ హక్కులు ఏవీ ఆశించకండి. ఎందుకంటే మనిషికి హక్కులతో పాటు బాధ్యతలు కూడా ఉంటాయి. దేనికైనా కేవలం జన్మ నివ్వటం ఒక్కటే ముఖ్యంకాదు. అలా అనుకుంటే జంతువులు, పక్షులు, పాములు, చివరకు పశువులు కూడా పిల్లల్ని కంటున్నాయి. "కోపంగా, కక్షగా, కఠినంగా, సూటిగా కృష్ణమూర్తి కళ్ళల్లోకి చూస్తూ అంది సుమేధ

పదునైన కత్తితో కోసినట్లుగా వున్నాయి సుమేధ మాటలు. మనసులో లోతుల్లో అవి చేసిన బలమైన గాయాలకి విలవిల్లాడు కృష్ణమూర్తి.

"సుమేధా! ఇలా మాటల ద్వారా నీ కోపంతీ రుతుందంటే నన్ను ఇంకా మాటలు అను. నేనేమీ అనుకోను. నీ సూటిపోటి మాటలు పడటానికి నేను సిద్ధంగానే వున్నాను. ఏందుకంటే మనసులో అగ్ని చల్లబడిన తర్వాతే అందులో తియ్యటి అమృతం వూరుతుంది. కానీ కొంచెం ఆలోచించు. జరిగిపోయిన గతాన్ని తవ్వుకుంటే ఏంలాభం? ఏమనిషినైనా గతంలో చేసిన తప్పులకి వర్తమానంలో అతను పశ్చాత్తాప పడుతున్నా కూడా లెక్క చేయకుండా శిక్షించడం న్యాయమా? కరుణ, క్షమ అన్న భావాలకి ఇంక విలువలేదా? నువ్వు డాక్టరువి. ఇతరులకు ప్రాణం పోయటం, నీశాయ శక్తులా కృషిచేసి వారికి ఉపశమనం కలిగించి, వారి ప్రాణం నిలపటం నీవృత్తి. నీకు నీ పేషెంట్లు పట్లవున్న ఏకాగ్రత, వారిని శారీరకంగా, మానసికంగా బాగు చేయాలన్న తపన నా పట్లకూడా నేను ఆశించలేనా?" బతిమాలుతూ అడిగాడు కృష్ణమూర్తి.

"ఆశించలేరు. ఆశించకండి. ఒక పేషేంటుగా మీరు ట్రీయట్‌మెంట్ కోసం నాదగ్గరకి వస్తే మీరన్నట్లుగా నా చేతనైనట్లుగా మీరోగాన్ని ట్రీట్ చేస్తాను. అది నా వృత్తి ధర్మం. కానీ ఒక తండ్రిగా మీరు నా జీవాతంలో స్థానాన్ని కోరితే మాత్రం ఆ కోరిక తీర్చటం నా వల్లకాదు. ఇది నా మనసు చెప్తున్న న్యాయం. మీరు మాకు చేసిన అన్యాయాన్ని ఇన్నేళ్ళ తర్వాత గ్రహించారనీ, మీ తప్పులను సవరించుకోవటానికి పశ్చాత్తాపంతో ఇప్పుడు తహతహలాడుతున్నారనీ జరిగినదంతా మర్చి పోయి ప్రేమగా మిమ్మల్ని స్వీకరించటానికి నేను బుద్ధుడినో, ఏసుక్రీస్తునో, గాంధీనో కాదు. మామూలు సగటు మనిషిని. ప్రేమతోపాటు పగ, కరుణతో పాటు కాఠిన్యాన్ని కూడా ఇచ్చాడు ఆ దేవుడు నాకు. ఇన్నేళ్ళుగా చేయని

# All Smiles

General, Cosmetic & Implant Dentistry

VISHALI NANDIWADA, D.M.D.
High Quality Personalized Care

**Hours by Appointment**
24 Plaza 9, Englishtown, NJ 07726
(732) 431-2622

Lakshmi Nandiwada M.D.,F.A.A.P
Board Certified in Pediatrics

**Pediatrics and Adolescent Medicine**

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 431-0505**

Office hours by appointment
Most Insurances Accepted

Prem A. Nandiwada M.D.,M.S.
Board Certified in Internal Medicine
Gastroenterology

24 Plaza 9, Englishtown, NJ 07726
**(732) 625-0210**
267 Hobart Street, Perth Amboy, NJ 08861
200 Perrine Road, Suite 227, Old Bridge, NJ 08857

Participation in most local hospitals
Office hours by appointment
Most Insurances Accepted

తప్పుకతి శిక్షను భరించాల్సిన కాలం ఇప్పుడు వచ్చింది మీకు. నా మనసనే న్యాయస్థానంలో నేను మీకిచ్చే తీర్పు ఇదే! నా మనస్సాక్షి అనే న్యాయమూర్తి చూపుతున్న న్యాయం ఇదే! అన్నది సుమేధ ఒక గట్టి నిరయానికి వచ్చి. తన వుద్దేశ్యం విపులంగా తెలియాలని ప్రతిపదాన్ని అక్షరాన్ని స్పష్టంగా వత్తి మరీ పలికింది. ఎప్పుడన్నా ఏ తెలియని ఘటన వలనైనా తన తండ్రి తమకు జీవితంలో తటస్థపడితే ఆయనను అడగాలని ఇన్నాళ్ళుగా, ఇన్నేళ్ళుగా తను సిద్ధం చేసుకున్న ప్రశ్నలన్నీ కృష్ణమూర్తిని ఇప్పుడు అడిగేసాక భారం తీరి ఇప్పుడు ఆమె మనసు శాంతిగా హాయిగా వుంది.

సుమేధ ఇలాంటి నిర్ణయం తీసుకుంటుందేమో అన్న భయం ఒకవైపు మనసులో వున్నా, తీరా ఆమె మాటలు వినేసరికి చెప్పలేనంత ఆశాభంగం కలిగింది కృష్ణమూర్తికి. బాణం దెబ్బ తిన్న పక్షిలా అతని మనసు గిలగిల్లాడింది. గమ్యం తెలియని బాటసారిలా అయిపోయింది ఇప్పుడు అతని జీవితం.

''అవును. సుమేధ చెప్పింది నిజమే! తను క్షమకు అర్హుడు కాడు. తను చేసిన ఘోరానికి సుమేధ ఇలాంటి శిక్ష వేయటం ముమ్మాటికీ న్యాయమే! ఇప్పుడు సుమేధకు అందరూ వున్నారు. ఆమెకికూడా తృప్తికరమైన జీవితం వుంది. కానీ తనకే అందరూ వుండి కూడా తన వారంటూ ఎవరూ లేరు. తనకి ఇంక ఈ ఒంటరి జీవితంలో తోడు నీడ ఏదీ లేదు. చేజేతులా తనే ఇలా చేసుకున్నాడు. ఈ ప్రపంచంలో మనం చేసిన పాపపుణ్యాల ఫలితం అనుభవించటానికి మరో జన్మ అక్కర లేదు. ఈ బ్రతుకు ముగిసేలోపే దేవుడు ఆ ఫలితాన్ని చూపిస్తాడన్నది సత్యం'' ఇలా మనసులో అనుకున్నాడు కృష్ణమూర్తి. అతనికి ఏడుపు వచ్చేస్తోంది. నేను మగవాడిని, కన్నీరు పెట్టకూడదు అనుకుంటూ తన కన్నీటిని కళ్ళలోనే ఆపేయటానికి ప్రయత్నిస్తున్నాడు. కొన్ని సెకన్లతర్వాత ''సుమేధా! నీ పేరుకి తగ్గట్లు నువ్వు తెలివైనదానివి. ఐ రెస్పెక్ట్ యువర్ ఫీలింగ్స్. ఐ యాక్సెప్ట్ యువర్ డెసిషన్. ఏ శుభదినానన్నా నువ్వు నా అదృష్టం కొద్దీ నీ మనసు మార్చుకుంటే ప్లీజ్ లెట్ మి నో. ఆ రోజు కోసం ఆశగా ఎదురు చూస్తాను.'' తన బాధను ఆశాభంగాన్ని మనసులోనే దాచేసి పైకి గంభీరంగా అన్నాడు కృష్ణమూర్తి.

''మీకా శ్రమ అక్కరలేదు. అంత కష్టపడి మీరు ఎదురు చూడనక్కరలేదు, నేను మనసు మార్చుకునే రోజంటూ అసలు రాదు'' ఖచ్చితంగా అంది సుమేధ. ఇంక వెళ్తానంటూ రెండు అడుగులు వేసి ఏదో గుర్తు వచ్చిన దానిలాగా ఆగింది. ''ఇప్పుడు మీరు చూపుతున్న ఫీలింగ్స్ అన్నీ మా పట్ల మీకు ఏమాత్రం నిజంగా వున్నా ఒక్క ఉపకారం మాత్రం చేసి పెట్టండి. దయచేసి ఇంకెప్పుడూ మాకు ఫోనుచేయటానికి కానీ, మమ్మల్ని కలుసుకోవటానికి కానీ ప్రయత్నించకండి. ప్రశాంతంగా సాగిపోతున్న మా జీవితాలలో కల్లోలాలు లేపకండి. మా అమ్మ జీవితంలో ఎన్నోఅవమానాలు, కష్టాలు పడి అలిసి పోయి వుంది. ఇప్పుడిప్పుడే ఆవిడ కాస్త మనశ్శాంతిగా కాలం గడుపుతోంది. అప్పుడప్పుడు ఆవిడ స్నేహితురాలిదగ్గర నుండి వచ్చే ఉత్తరాలు తప్ప మాకు ఇండియాతో కూడా ఏమి కనెక్షన్లు లేవు. మా మామయ్యలు కూడా ఏనాడో మేము చనిపోనవారితో సమానం అన్నారు. ఇప్పుడు మీరు మళ్ళీ మా అమ్మకు తటసప్థడి ఆవిడ గతానికి సంబంధించిన జ్ఞాపకపు తెరలను బయటకు లాగకండి. నన్ను చూసుకుని మా అమ్మ, మా అమ్మను చూసుకుని నేను తృప్తిగా, హాయిగా బతుకుతున్నాము. మమ్మల్ని మళ్ళీ అశాంతి పాలు చేయకండి. ఈ సహాయం తప్ప మిమ్మల్ని ఇంకెప్పుడూ ఏదీ కోరను.'' చేతులు జోడించి అంది సుమేధ. ధమె దీనంగా ప్రార్థరిసోందో లేక ఇలా చేయకండి అంటూ శాసిస్తోందో తేడా తెలియటం లేదు చూసేవారికి. కృష్ణమూర్తి సుమేధమాటలన్నీ మౌనంగా విన్నాడు. ముఖంలో ఏ భావాలను కన్పించనీయకుండా రాయిలాగా వుండటానికి చాలా ప్రయత్నిస్తున్నాడు. ''సుమేధ వెళ్ళి పోతోంది. మళ్ళీ ఎప్పుడు వస్తోందో అసలు మళ్ళీ కనిపిస్తుందో లేదో? ఒక్కసారి తనను ఆప్యాయంగా కౌగలించుకుని నాన్నా అని పిలిస్తే బాగుండును. తన దురాశ కానీ తనకా అర్హత లేదు. ఈ జన్మకా అదృష్టం లేదు. జయలక్ష్మిని కలుసుకుని క్షమాపణలు చెప్పుకుని తన పాపాన్ని కనీసం కొంతైనా కడిగేసుకుందామనుకున్నాడు. ఆ అవకాశం కూడా తనకు లేదు. తను చేసిన తప్పులకు జీవితాంతం పశ్చాత్తాపంతో కుమిలి పోవటమే సుమేధ చెప్పినట్లు తనకా దేవుడిచ్చిన తీర్పు.'' సుమేధ వెళ్ళిపోతూంటే ఆమెను మౌనంగా చూస్తూ తన మనసులో అనుకున్నాడు కృష్ణమూర్తి.

* * * *

''నెమ్మదిగా త్వరపడు.''

\- అగస్టస్ చక్రవర్తి

# పితృదేవోభవ

ఆంధ్ర గీర్వాణ భాషల రెంటినవలీల నేర్చి
హలము కలముల రెండింటి నలవోకదాల్చి
గద్యపద్యరచనలతోపాటు సేద్యమునుజేసి
సరససాహితీ సీమల సాగుచేసిన హాలికుండు

తేనెలొలికెడి తెనుగు పద్యాలతోనె
మాకు లాలిపాటలు పాడిన జనకుడతడు
ఓనమాలతోనె ఓంకార రూపుని
నాదుమదిలోన నిల్పిన గురువరుండు

మృదుమధురగాత్రమున మధువులొలికించి
కృష్ణశతకముతోనె కవితలను రుచిచూపి
పాఠశాలల మాకు తెలుగు వెలుగుల జూపి
పటుతరముగ భాషానురక్తిని యిచ్చిన భావుకుండు

హరినామస్మరణమే ముక్తిదాయకమనియెంచి
భక్తిమీరగ మది "భావనారాయణు" తలచి
భాగవత కథలను "భక్తాంజలి"గ విరచించి
బహు ప్రశంసల నొందిన.విబుధవరుడు.

శివకేశవులకిసుమంతయైన భేదమ్ము చూపక
ఎదను శంభుని కొలిచి శివనామము తను దాల్చి
అర్థించి విద్యార్థి బృందాల కుచితవిద్యలనొసగి
ఊరి తలమానికమై బరగిన ఉభయభాషాకోవిదుడు.

సాధుహృదయముతోడ, సమవర్తనముతోడ
సరససల్లాపాల, చతురయుక్తులతోడ
గురువరేణ్యుడై ఉభయభాషా ప్రవీణుడై
పండితుల పామరుల ప్రణతులందిన యొజ్జ

కర్ణపేయముకాగ గీత పారాయణముజేసి
జాను తెనుగు పదములననుదినము శ్రావ్యముగ
కావ్యగానము జేసి, అనురక్తి తెలుగు భారతిని గొలిచి
సదానాదుమనమున నిల్చు గురువు నా తండ్రియతడు

పోతనార్యుని పలుకైన ఆర్తితో పిలుచు ఆవు పిలుపైన
సంస్కృతాంధ్ర కళాశాలయైన యింటి ముందరి పశుశాలయైన
సాహితీ సభలైన, సాగుచేసెడి చేలైన
పద్యకావ్యములైన, పంట ధాన్యమునైన

ఏక భావముతో చూచి తృప్తి చెందిన తపసి
బంధుమిత్ర ప్రియుడైన నా ఆత్మబంధువతడు,
'ఉప్పల' వంశాబ్ధిసోముడై వాడవాడలనుతులనంది
కరుణ కన్న బిడ్డల గాచిన కోటయ్య చౌదరతడు.

\-సుప్రభ

**Morristown, NJ**

*With Best Compliments from* THOGA VISWAM

# VISWAM FINANCIAL SERVICES

FINANCIAL STRATEGIES
FOR THE NEW MILLENIUM

**BUSINESS * EXECUTIVE**
**PROFESSIONAL * PERSONAL**

**COMPENSATION**
**BENEFIT**
**INVESTMENT**
**COLLEGE FUNDING**
**PRE-RETIREMENT**
**ESTATE**
**PLANNING**

826 INMAN AVE
EDISON, NJ 08820
Phone: (732) 396-4860, (732) 460-1335 Fax: (732) 396-9569
E-mail Address: thoga.viswam@nmfn.com
WEBSITE: www.nmfn.com/thogaviswam

Our ***Financial Services Team*** is a group of experienced advisors dedicated to the responsibility of offering all clients (Personal, Business, and Employer) quality **PROFESSIONAL, FINANCIAL, INVESTMENT, AND INSURANCE SERVICES.**
We are associated with the **NORTHWESTERN MUTUAL LIFE** and a large number of other *Quality* Insurance carriers and Investment Firms.

**INSURANCE PRODUCTS**

* Life Insurance
* Insured Savings/Investment Plans
* Disability Income Plan
* Estate/Second-to-die Plan
* Health Insurance Plan
* Long Term Care Plan
* Visitor's Medical Insurance

**INVESTMENT PRODUCTS**

* Stocks, Bonds, Mutual Funds
* CDs, Money Market Funds
Zero Coupon Bonds

**RETIREMENT PLANS**

* IRA , SEP IRA, ROTH IRA
* Pension Plan
* Profit Sharing Plan
* 401(k) Plan

♦ Funding Options
Securities & CDs

**ANNUITIES**

* Fixed & Variable
Annuities

You can call us with complete confidence that you are getting the best.
Our mission is to enhance the overall financial well-being of our clients.

# ఈ తెలంగాణ కోటి యుద్ధాల వీణ (ముగింపు)

హైదరాబాదు స్టేట్ కాంగ్రెస్ ప్రథమ మహాసభలు స్వామీ రామానంద తీర్థ అధ్యక్షతన జరిగాయి., నైజాంనవాబు హైదరాబాదు సంస్థానాన్ని భారతదేశంలో విలీనం చేయాలని తీర్మానించడమే కాక నిజాం మీద వత్తిడి తేవడానికి ఒక కార్యక్రమం ప్రకటించింది.

1. విద్యార్థులు విద్యా సంస్థలను బహిష్కరించాలి.
2. నిజాం రాజ్యపు సరిహద్దుల్లోని కస్టమ్స్ కార్యాలయాలను స్తంభింప చేయాలి.
3. గ్రామోద్యోగులు- పటేల్ పట్వారీలు పదవులు వదలాలి.
4. నిజాం రాజ్యంలోని తాటిచెట్లు నరికి ప్రభుత్వానికి అబ్కారీ ఆదాయం స్తంభింప చేయాలి. ప్రజలు నిజాం విషయంలో మండిపడుతున్నారు. అగ్రహోదగ్రులై ఉన్నారు. వారు శతాబ్దాలుగా నిజాం నిరంకుశతను, రాక్షసత్వాన్ని దౌర్జన్యాలనూ సహించారు. కాని హైదరాబాద్ రాజ్యాన్ని వేరుగా ఉంచడాన్నీ - భారతదేశం నుంచి విడిగా ఉంచడాన్నీ - మత రాజ్యంగా స్థిరపరచడాన్ని - ఏ మాత్రం సహించలేకపోయారు.

హైదరాబాద్‌ను భారతదేశం నుంచి విడదీయడం బిడ్డను తల్లినుంచి విడదీయటంలాంటిది. ప్రజలు ఏ కార్యక్రమానికైనా సిద్ధంగా ఉన్నారు. కమ్యూనిస్టులు సహితంగా ఇతర పార్టీలు సహితం ఆ కార్యక్రమాలను అమలు పరచాయి. దాంతో నిజాం ప్రభుత్వం సుమారు స్తంభించిపోయింది. నిజాం రాజ్యంలో పరిస్థితులు అతివేగంగా విషమిస్తున్నాయి ! దారుణాలు జరిగిపోతున్నాయి. ప్రజల ప్రాణమానాలకు రక్షణ లేకుండా పోయింది. సాయుధం, నిరాయుధం - హింస, అహింస అనే తర్కానికి సహితం సమయం లేదు. ప్రజోద్యమాల్లో - పోరాటాల్లో సిద్ధాంతాల కన్న కర్తవ్యం - నియమాలకన్న మానవతా, అక్షరాలకన్న విద్య ప్రాధాన్యత సంతరించుకుంటాయి. పోరాటాల్లో అవసరాన్నిబట్టి హింస అహింస అవుతుంది. అహింస హింస అవుతుంది. 1942 క్విట్ ఇండియా ఉద్యమంలో కాంగ్రెస్ తాత్కాలికంగా హింసకు దిగిన మాట వాస్తవం. ఉద్యమాల్లో పోరాటాల్లో లక్ష్య సాధనకు సిద్ధాంతాలను సడలించడం ఎత్తుగడ మాత్రమే అవుతుంది. అహింస, సత్యాగ్రహాలతో నిజాం లొంగడు. - సమయం లేదు. సాయుధులై కమ్యూనిస్టులు దూసుకుపోతున్నారు. వీటిని దృష్టితో ఉంచుకొని హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ సాయుధ పోరాటానికి నిశ్చయించింది. సాయుధంగా రజాకార్లతోను నిజాం నవాబుతో పోరాటం జరిపింది. ఇందుకు మహాత్ముని ఆశీస్సులు ఉన్నాయంటారు. కాంగ్రెస్‌వారు బొంబాయి సరిహద్దుల్లో 23 – మద్రాసు సరిహద్దుల్లో 21 - మధ్య పరగణాల సరిహద్దుల్లో 4 సాయుధ క్యాంపులు పెట్టి 400 దాడులు చేశారని నిజాం రాజ్యపు పోలీసు మంత్రి ప్రకటించాడు. మద్రాసు రాష్ట్రపు కృష్ణాజిల్లా మధ్య దీవిగా ఉండిన నిజాం సంస్థానపు పరిటాల జాగీరును కాంగ్రెసు వారు ఆక్రమించుకొని రిపబ్లిక్‌గా ప్రకటించారు.

1948 ఫిబ్రవరిలో ఉమ్రిలోని స్టేట్ బ్యాంకును లూటి చేసి కాంగ్రెసువారు 22.50 లక్షలు దోచుకున్నారు. 1947 డిసెంబరు 4న నారాయణరావు పవార్, గండయ్య జగదీశ్ నిజాం నవాబు కారు మీద బాంబు విసిరారు. బాంబు గురితప్పింది. దొరికిన నారాయణరావు, గండయ్యలను పోలీసు చర్య తరువాత విడిచిపెట్టారు.

నిజాం, రజ్వీ బడాయిలు ఎక్కువైనాయి. పాకిస్తాన్‌లో చేర్తామంటారు. సిడ్నీ కాటన్‌తో ఆయుధాలు తెప్పిస్తారు. యుఎన్‌ఒకు ప్రతినిధిని పంపుతారు. భారతదేశం గజరాజమే. నిజాము మశకమే. అయినా బాధ పెట్టాడు. 1947 నవంబరులో ఒక సంవత్సరంపాటు అమల్లో ఉండే తాత్కాలిక ఒప్పందం చేసుకున్నాయి ఉభయ ప్రభుత్వాలూ. ఈ ఒప్పందం ప్రకారం కె.ఎం.మున్షీ హైదరాబాద్‌కు ఏజెంట్ జనరల్‌గా వచ్చారు. బొలారంలో మకాం పెట్టారు. 23.5.1948న మద్రాసు - బొంబాయి మెయిలును గంగాపూర్ స్టేషను వద్ద రజాకార్లు దోచుకున్నారు. ఇద్దరిని హత్య చేశారు. అనేక మందిని గాయపరిచారు. ఇది తాత్కాలిక ఒప్పందపు ఉల్లంఘన అని భారత ప్రభుత్వం నిజాంను హెచ్చరించింది. ఎర్రకోట మీద పచ్చజండా - కరవాలాలు బంగాళాఖాతంలో కడగడం - భారతదేశంలో రక్తపాతంలాంటి డంబాలు పలికాడు నిజాం.

హైదరాబాదు సంస్థానం మీద దాడి తప్పదు అని భారత ప్రభుత్వం నిశ్చయానికి వచ్చింది. 1948 జనవరిలో సైన్యాన్ని హెచ్చరించింది. 20.1.1948న హైదరాబాదు సేనలు దండెత్తకుండా చూడాలని ఆదేశించింది. అందుకుతగినట్లుగా సైన్యం పోలో వ్యూహాన్ని సిద్ధం చేసింది. హైదరాబాద్

*Officially launched in December 2000 at Ravindra Bharati, Hyderabad by poet laureate Dr. C. Narayana Reddy*




**Selected songs from "Tuhina Kanaalu" are available in 3 audio tapes/CD's:**

Venu Ravaalu
Smt. Vedavathi Prabhakar Rao

**Harivillu**
**Smt. S. Janaki**
**B.V. Balasai**

Pranava Nadaalu
Sri. G.V. Prabhakar

*http://www.pranavamusic.com*

*Contact: (304) 267-8382 / e-mail: eyyunni@yahoo.com*

సైన్యాలకు దాడిచేసే శక్తి లేదని భారత ప్రభుత్వానికి నివేదించారు. సైన్యపు అంచనా ప్రకారం - హైదరాబాదు సైన్యం నుంచి గట్టి ఎదిరింపు ఉన్నప్పటికి షోలాపూర్ నుంచి హైదరాబాద్‌కు 15 రోజుల్లో చేరుకోవచ్చునన్నారు. జూలై చివరకు ఆపరేషన్ పోలో ఏర్పాట్లు పూర్తయ్యాయి. 22,000 సైన్యానికి 22 రోజులకు సరిపడ పదార్థాలు సిద్ధం అయినాయి. మేజర్ జనరల్ జయంత్‌నాథ్ చౌదరి అధిపతిగా నియమితులయ్యారు. భారతసైన్యం దాడికి సిద్ధంగా ఉంది. ఐదు వ్యూహాలుగా పురోగమించడానికి వ్యూహం సిద్ధం చేశారు.

1948 సెప్టెంబరు 12న అర్ధరాత్రి భారత ప్రభుత్వం నుంచి దాడికి ఆదేశాలు అందాయి. సునాయాసంగా ఆపరేషన్ పోలో సాగింది. 1. పశ్చిమ వ్యూహపు సిక్కుసేన తెల్లవారే వరకు జల్కోట గ్రామాన్ని పట్టుకుంది. ఎదిరించేవాడే లేడు. గ్రామం బయట ఉన్న ఫిరంగిని పేల్చేవారు పారిపోయారు. 'నల్‌దుర్గ్, వంతెన కీలకం అయింది. దానికోసం మరో సంగ్రామం జరుగుతుందనుకున్నారు. వంతెనకు రక్షణే లేదు.' 13 సాయంకాలానికి అనాయాసంగా 61 మైళ్ళు చొచ్చుకొని వచ్చి 'ఉమర్‌గావ్‌ను పట్టుకొని ఔరంగాబాదు జాల్నా మార్గం సుగమనం చేసుకుంది.

2. తూర్పు వ్యూహం నిరాటంకంగా కోదాడను దాటి మునగాల చేరుకుంది.

3. దక్షిణ వ్యూహం తుంగభద్ర వంతెనను వశపర్చుకొని అలంపురం, కొప్పల్ దాటి జింగెదా చేరుకుంది.

4. ఉత్తర వ్యూహంలో నిజాం సైన్యపు జాడలేదు. రజాకార్లు మిడతల దండులా ఎదిరించి తోకముడిచారు. భారతసేన మధ్యాహ్నానికి 'జాల్నా, సాయంకాలానికి హింగోలి' చేరుకున్నాయి.

5. వాయు వ్యూహానికి ఎదిరింపేలేదు. తొలిగంటల్లోనే హైదరాబాద్ రాజ్యపు గగన తలాన్ని ఆక్రమించుకున్నారు. వరంగల్లు, బీదర్ విమానాశ్రయాల్లోని విమానాలు ఎగరలేదు. విమాన విధ్వంసక శతఘ్నులు పేలనే లేదు ! భారత వైమానిక దళం తొలి దెబ్బకు వరంగల్లు మలి దెబ్బకు బీదర్ విమానాశ్రయాలను రాత్రికి రాత్రి వశపరచుకున్నారు. నిజాం వైమానిక దళానికి తెల్లవారి లేచేవరకు అంతా అయోమయం! ఖాసిం రజ్వీవి కారుకూతలని తేలిపోయింది. మేజర్ ప్రెడ్డీ ఫ్రీమాంటల్ జాల్నా ఔరంగాబాదు సెక్టార్‌లో నిరాటంకంగా సాగిపోతున్నాడు. తోవలో ఒక పేదరాశి గ్రామం కనిపించింది. పూరిళ్ళు - మట్టి మిద్దెలు - ఆకలి జనం - చీమిడి కారే పిల్లలూ కనిపించారు. పనిలేని తుపాకిని పక్కకు పెట్టి గ్రామసేవ చేశాడు. అతని సేవకు గుర్తుగా ఆ గ్రామం మారుపేరే ప్రెడ్డీ నగర్ అయింది. అంత అనాయాసంగా -నిరాటంకంగా సాగింది భారత సేన. 13.9.48 ఉదయం రేడియో వార్తల్లో సైనిక చర్య అని పగటి వార్తలో 'పోలీసు చర్య' అని చెప్పారు. వాస్తవానికి ఏ చర్య అవసరం లేకపోయింది.

17.9.1948నాడు ఉత్తర వ్యూహపు సేన హింగోలి - అసిఫాబాదు చేరుకుంది. ఇంకా హైదరబాదుకు చాలా దూరంలో ఉంది. నిజాంకు తన సేనమీద ఉండిన ఆశలు అడియాసలైనాయి. అతడు బెదిరిపోయాడు. భారతసేన హైదరాబాదుకు చేరకముందే లొంగిపోవడం క్షేమం అనుకున్నాడు. అంతకుముందే లొంగిన సేనను నిజాం లొంగిపోవలసినదని ఫర్మాన్ జారీ చేశాడు ! అది అతని చివరి ఫర్మాన్ !! దాని మీద సంతకం చేసిన క్షణం నుంచి అతడు నవాబు కాడు ! కెం.ఎం. మున్షీ ఉండిన బొలారంలోని దక్షిణ సదన్ అధికార కేంద్రం అయింది. నిజాం లొంగుబాటుకు సంబంధించిన పత్రాన్ని మున్షీ సిద్ధం చేశాడు. వాస్తవంగా ఆ పత్రాన్ని నిజాంకు జె.ఎన్.చౌదరి చేరవేయాలి. మున్షీ నిజాం వేలుతోనే నిజాం కన్ను పొడవదలచాడు. నిజాం సేనాధ్యక్షుడు మేజర్ జనరల్ ఆలీ అహమద్ ఎల్.ఎద్రూస్‌తో పంపారు. కింగ్‌కోటీలో ఉస్మాన్ ఈ పత్రం కోసమే ఎదురు చూస్తున్నాడు. కాని ఎద్రూస్ తేవడం అతణ్ణి చకితుణ్ణి చేసింది ! ఏం చేస్తాడు ఇప్పుడు అతడు నిజాం కాదు. ఓడిపోయి, ఆయుధం పారేసిన పరాజితుడు! ఎద్రూస్ నిజాంకు పత్రం అందించాడు.

తానుస్వచ్ఛందంగా లొంగినట్లు పోలీసు చర్య ప్రస్తావన లేదు. అన్ని దిగమింగాల్సిందే - అతడు పరాజితుడు ! తన సేనాధ్యక్షుడు మున్షీ ఆదేశాల మీద వచ్చాడు. తనను చదవమని మున్షీ ఆదేశించాడు. గత్యంతరం లేదు. పత్రంలోని అక్షరం ముక్క మార్చే ధైర్యం లేదు. కారులో సోమాజిగూడలోని దక్కన్ రేడియోకు చేరుకున్నాడు. నిజాం బుద్ధిమంతునివలె చదువమన్నది అప్పగించాడు !

నిజాం తన పదవీచ్యుతి శాసనాన్ని తానే చదివాడు !!

నిజాం పదవీచ్యుతుని వార్త భారతదేశమంతటా వినిపించింది.

17.9.1948 నాడు సకల భారత ప్రజ-ముఖ్యంగా హైదరాబాదు రాజ్య ప్రజలు పొంగిపోయారు. సంబరాలు చేసికొన్నారు.

నేడు నిజాం రాజ్యం భారతదేశంలో అంతర్భాగం అని అరిచారు. కేకలు పెట్టారు. భారత జాతీయ పతాకం సగర్వంగా రెపరెపలాడింది.

## పోరుబాటలో కదం తొక్కిన మహిళలు

భూమికోసం, భుక్తికోసం తెలంగాణా ప్రజల విముక్తికోసం జరిగిన మహత్తర తెలంగాణా పోరాటంలో స్త్రీలు ప్రముఖపాత్ర వహించారు. అధిక వేతనాల కోసం భూస్వాములు ధాన్యాన్ని, పశువులను పంపిణీ చేసుకోవటం మొదలైన వాటికోసం జరిగిన పోరాటాల్లో వారూ పురుషులకు ఏమాత్రం తీసిపోలేదు. నైజాం, రజాకార్ వ్యతిరేక పోరాటంలోనూ మా అన్నదమ్ములతో, భర్తలతో పాటు స్త్రీలూ పాల్గొన్నారు. వీరు కొరియర్‌లుగానూ, రాజకీయ ఆందోళనకారులుగాను కూడా బాధ్యతలుస్వీకరించారు.

ఉద్యమం కొత్తగా విస్తరిస్తున్న ప్రాంతాలలో ప్రజా ఉద్యమాలలోను, ప్రజా సంఘాలలోనువారు ప్రముఖ పాత్ర నిర్వహించారు. ఆ పోరాట కాలంలో తమ ఆత్మగౌరవం కాపాడుకునేందుకు కిరాతక సైనికుల దౌర్జన్యానికి తమ ధన, మాన, ప్రాణాలనను బలిగాకుండా రక్షించుకునేందుకు స్త్రీలు చూపిన దీక్ష, ప్రతిఘటన, పోరాట పటిమ మనలను ఉత్తేజపరుస్తాయి. నాడు వారిలో కలిగిన వినూత్న చైతన్యం, నైతిక సాంస్కృతిక జీవనంలో స్త్రీలలో కలిగిన మార్పు - ఇవన్నీ తలచుకుంటే ఆర్థికంగా, సాంఘీకంగా అణగారిన మన స్త్రీజాతిలో ఎంతటి విప్లవ దీక్ష ఇమిడి ఉన్నాయోనని ఆశ్చర్యానందాలు కలుగుతాయి. ఇవి సుమారు దేశముఖు దురాక్రమణకు గురి కాకుండా తన భూమిని నిలబెట్టుకునేందుకై మొట్టమొదట తీవ్రంగా పోరాడింది జనగామ తాలూకా పాలకుర్తి గ్రామానికి చెందిన చాకలి అయిలమ్మ, మిర్యాలగూడెం తాలూకా ముకుందాపురంలో కమ్మరి మట్టయ్య భార్య రంగంలోకి దిగి తన భూమికోసం పోరాటం సాగించింది. వాడిపల్లిలో ఒక లంబాడీ రైతును తనకు భూమిని అప్పగించనందుకు భూస్వామి హత్య చేయించాడు. అతని భార్య కూడా గొల్ల ముత్తయ్య భార్య తన భూమిని భూస్వాముల వశం కాకుండా పోరాడి సాధించింది. ఇలా వేలాదిమంది స్త్రీలు తమ పురుషులతోపాటు రంగంలో నిలబడి పోరాడారు. వ్యవసాయ కార్మిక సమ్మెలలోనూ, భూస్వాముల దొరల గడీలలోని గిడ్డంగులలోని ధాన్యం స్వాధీనం చేసుకుని పంచుకొనటంలోను స్త్రీలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కూలి పెంపుదల కోసం స్త్రీలు కొండపల్లి ప్రాంతంలోనూ, గోదావరి తీర అడవులలో పోరాటాలు జరిపి ముందు నిలిచారు. పిండిప్రోలు, ఇల్లెందు పరిసర ప్రాంతాలలో 90 గ్రామాలలో వ్యవసాయ కార్మికుల సమ్మెలు జరిగాయి. ఇందులో స్త్రీలు అగ్రగాములుగా నిలిచారు.

పోలీస్ నిర్బంధ కాండకు, దాడులకు వ్యతిరేకంగా నిజాం రజాకార్ వ్యతిరేక పోరాట దినాలలో కూడ సాయుధ సైనికులు బాలేముల, పాతసూర్యాపేట, మల్లారెడ్డి గూడెం, దేవరుప్పల తదితరన అనేక గ్రామలపై దాడి చేసినప్పుడు వారిని వడిశలతో ప్రతిఘటిస్తున్న పురుషుల ప్రక్కనే నిలబడి వడిశలకి రాళ్ళందించారు. స్త్రీలు, గుండాల ప్రాంతంలోనే, కట్టుగూడెం అనే కోయిపల్లెపై మిలటరీ దాడి చేసినప్పుడు గూడెంలోని స్త్రీలు ప్రతిఘటించారు. గెరిల్లా దళాల్లో, పార్టీ నాయకులు తమ ఇళ్ళల్లో తల దాచుకుంటుంటే ఆ ఇళ్ళలోని స్త్రీలు ఆ విషయం బయటకు పొక్కనీయకుండా ఉండేందుకు, తగు జాగ్రత్తలు తీసుకునేవారు. పార్టీ నాయకులు నిద్రిస్తుంటే అవసరమైతే రాత్రంతా స్త్రీలు జాగారం చేస్తూ కాపలా కాసేవారు. ఆ సమయాలలో వారెన్నో కష్టాల్ని ఎదుర్కొన్నారు. స్త్రీలు మొదట్లో ఉద్యమంలోకి రాజకీయంగా రాకపోయినా ఆ తర్వాత కాలంలో వీరత్వానికి త్యాగనిరతికి ఆకాశమే హద్దుగా నిలిచారు. పోరాటంలో వారి పాత్ర సామాన్యమైనది కాదు. 1946-47లో నిజాం పోలీసులు, అధికారులు జనగామ తాలూకాకు చెందిన అపనూరు, మాచిరెడ్డిపల్లి గ్రామాలపై దాడిచేసి పదిహేనుమంది స్త్రీలను దారుణంగా చెరిచారు. అప్పుడు చెల రేగిన నిరసనల్లో సరోజినీ నాయుడు కుమార్తె పద్మజానాయుడు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంది. దేశం మొత్తం మీద ఈ ఘటనకు నిరసగా ప్రకటించబడింది. స్త్రీలు ప్రభుత్వ క్రౌర్యానికి వ్యతిరేకంగా నిరంతరాయంగా భీషణ పోరాటం సాగించారు. పోలీసులను త్రిప్పి కొట్టారు. ఎన్నోసార్లు పోలీసుల దుర్మార్గం నుండి తమను తాము రక్షించుకున్నారు. అలాంటి ప్రతిఘటనకు సంబంధించిన వారిని ఎన్నో అవస్థలకు గురి చేశారు. క్రూరమైన, దుర్మార్గమైన అనాగరిక చర్యలను ఎదుర్కొనేందుకు స్త్రీలు గెరిల్లా దళాలలో చేరి ఆత్మ రక్షణకు శిక్షణ పొందారు. ఎందరో స్త్రీలు ఈ పోరాటానికి నాయత్వం వహించారు. అందులో మల్లు స్వరాజ్యం ఒకరు. ఈమె భీమిరెడ్డి నర్సింహ్మారెడ్డి చెల్లెలు. 1945 నుండి చాలా ఉత్సాహంగా పనిచేస్తూ వచ్చింది. స్త్రీలను, పురుషులను ఆ మహత్తర పోరాట దినాలలో ఉద్యమాలలో నిర్మాణాత్మకంగా తీసుకొచ్చింది. నేటికి నల్లగొండ జిల్లా ముఖ్య నాయకులలో ఆమె ఒకరు. రాములమ్మ నల్లగొండ తాలూకా చెరుకపల్లి గ్రామం నివాసి. 1946లో పార్టీలో చేరింది. నైజాం వ్యతిరేక పోరాట కాలంలో ఆమె గెరిల్లా దళాలతోపాటు తిరుగుతుండేది. ఈమె మిలటరీ శిక్షణ కూడా పొందింది. నల్లమల అడవులలో తుపాకీ ధరించిన దళ సభ్యురాలు రంగమ్మ. ఈమె రాజకీయ కార్యకర్త. ఇలా ఇంకా దేవర కొండ ప్రాంతానికి చెందిన తిరపతమ్మ, సావిత్రమ్మ, నరసమ్మ, వెంకటమ్మ, లచ్చక్క, పాపక్క, పడిగపాటి నాగమ్మ, బూదెమ్మ, కోయలచ్చక్క ఇలా ఎందరో స్త్రీలు పోరాటాలలో పాల్గొని వీరోచిత పాత్ర నిర్వహించారు. గ్రామాలలోనూ, అడవులలోనూ ఉండి పోరాడిన ఇలాంటి స్త్రీలేగాక రక్షణ స్థావరాలలో పనిచేసిన స్త్రీలూ ఉన్నారు. అక్కడ కూడా ఏ క్షణంలోనైనా వచ్చి దాడిచేసి నానా చిత్రహింసలు పెట్టవచ్చు. అయినా ధైర్యంగా అక్కడే ఉంటూ ఈ స్త్రీలు వేలాది పేజీల రిపోర్టులు, సర్క్యులర్లు, డాక్యుమెంట్లు తిరగరాయటం, కరపత్రాలను చాలా కాపీలు తీసి పెట్టడం, ఉత్తర ప్రత్యుత్తరాలు, చూడటం వంటి పనులు ఓపికగా వంచిన తల ఎత్తకుండా చేసేవారు. వీరేగాక కొందరు స్త్రీలు తుపాకీ తయారీ, మందుగుండు తయారీ విభాగంలో కూడా కార్యక్రమాలు నిర్వహించేవారు. తెలంగాణా మహత్తర పోరాటంలో కొరియర్‌లుగా పనిచేసిన స్త్రీలలో ఆలేరు పట్టణానికి చెందిన కట్కూరి సుశీలాదేవి ఒకరు. ఆ రోజుల్లో స్త్రీలు ఎంతో ఓర్పుతో పోరాటం చేశారు. వారి త్యాగానికి హద్దులు లేవు. ఈ విధంగా స్త్రీలు తెలంగాణా సాయుధ రైతాంగ పోరాటంలో పాల్గొని తమ వీరోచిత పాత్రను నిర్వహించారు.

## కవిత్వంలో తెలంగాణా ఉద్యమం

నల్లగొండలో నాజీ తొత్తుల
నగ్న నృత్యమింకెన్నాళ్ళు ?
దమననీతితో దౌర్జన్యాలకు
దాగిలిమూత లింకెన్నాళ్ళు ?
దొంగలు దొంగలు వూళ్ళు పంచుకొని
దొరలై వెలిగేదెన్నాళ్ళు ?
హింసను పాపమనెంచు దేశమున
హిట్లరత్వమించరెన్నాళ్ళు ?

- కాళోజి

మూడు కోట్ల చేతులు నీ
మేడను పడదోస్తాయి
నీకు నిలుచు హక్కులేదు
నీకింకా దిక్కులేదు

- దాశరథి

నైజాము సర్కారులా ఓరన్న
నాజీల మించినందిరా ....
ప్రజారాజ్యము కొరకు పోరాడు ప్రజలపై
రాక్షసాచర్యలను రకరకాల్ చేస్తుండే

- తిరునగరి రామాంజనేయులు

రణభేరి మ్రోగింది తెలుగోడా !
రావోయీ ముందుకు మొనగాడా !
ఆంధ్రవీరులు బాల చంద్రులై లేవాలి
మగువలందరు రుద్రమాంబలై కదలాలి

- సుద్దాల హనుమంతు

తెలుగుతల్లి బిడ్డలం
తెలంగాణా వీరులం
మాతృదేశ ముక్తికొరకు
పోరు సలప కదలినాం
నిజామనగా ఎంతరా
వాడి తాహతెంతరా
ఖాసిం రజ్వీ ఎంతరా
వాడి బిసాదెంతరా ?
అందరం కలిసి తంతే
అంతు దొరక కుండురా

- కొండేపూడి లక్ష్మీనారాయణ

బాలవీరులెక్కడరా ?
బాలచంద్రులెక్కడరా !
నవ్వాలన్న నైజాముకు
సమాధానమెవ్వడురా !
తెలుగు బిడ్డలెక్కడరా !
వెలుగు కత్తులెక్కడరా !
నవ్వాలన్న నైజాముకు
సమాధానమెవ్వడురా !

- తెన్నేటి సూరి

చుట్టు పట్టు సూర్యాపేట
నట్టనడుమ నల్లగొండ
ఆవాల హైదరాబాదు
దానిపైన గోలకొండ
గొలకొండ ఖిల్ల కింద
నీగోరి కడ్తం కొడుకో -
నాకొడ్క నైజామోడా!

- యాదగిరి
గెరిల్లా దళ సభ్యుడు

(ఆంధ్రభూమి దినపత్రిక సంపాదకులు శ్రీ యం.వి.ఆర్. శాస్త్రిగారి సౌజన్యంతో..... కి.ర. )

OFFICE HOURS BY APPOINTMENT

## SRINIVAS S. VASIREDDI, M.D.

***Diplomate American Board of Gastroenterology***

179 Main Street
Wood Bridge, New Jersey 07095
Tel: (732) 634-5442
Fax: (732) 634-5441

2080 Route 35
Holmdel, New Jersey, 07733
Tel: (732) 796-0025
Fax: (732) 796-0024

**Web:** http://www.MyDoctor.com/vasireddi

**ADMITTING and CONSULTATIVE Privileges at**

JFK, Bayshore, Raritan Bay Medical Center (Perth Amboy and Old Bridge), Rahway and Robert Wood Johnson University Hospitals.

## Dr. Bala Jonnalagadda, M.D., F.A.A.P

(Female Doctor)
**Experienced Board Certified Pediatrician**



***Friendly, Caring Service for Newborns, infants, Children, and Adolescents***

Services Include:

*Free Prenatal Consult* *Well Visits* *Immunizations* *Sick Visits*
*School Physicals* *Sports Physicals* *Travel Vaccines*

*DAY, EVENING, & SATURDAY APPOINTMENT AVAILABLE*
*WALK-INS WELCOME, 24-HOUR EMERGENCY COVERAGE*
*MOST INSURANCE PLANS/HMO/MEDICAID ACCEPTED*

**Location :** 330 Livingston Avenue, New Brunswick, NJ 08901
**Phone:** (732) 545-9878
**AMPLE PARKING AVAILABLE**




ఆంధ్రజ్యోతి సచిత్రవార పత్రిక
తెలుగు కళాసమితి (న్యూజెర్సీ),
రాజాలక్ష్మి ఫౌండేషన్
సంయుక్తంగా నిర్వహించిన
కథల పోటీ (1997)లో
సాధారణ ప్రచురణకు
ఎంపికైన కథ

నిలకడగా వున్న నీటిలోకి ఎవరైనా తుంటరి పిల్లవాడు రాయి విసిరితే ఏమవుతుంది?

అప్పుడు నీటిమధ్య రాయి పడినచోట అలజడి చెలరేగుతుంది. అలా అలజడి రేపిన రాయి మరుక్షణం అదృశ్యమైపోతుంది. కానీ దాని కారణంగా ఉత్పన్నమయ్యే అలలు చాలాసేపటిన రకు వుంటాయి. వలయాకారంలో రూపుదిద్దుకునే ఈ అలలు నీటిమధ్యనుంచి తీరానికి వెళ్లేకొద్దీ తమ వ్యాసార్థాన్ని పెంచుకుంటూ తీరాన్ని బలంగా తాకుతాయి.

డిసెంబరు ఆరువాటి ఆ 'సంఘటన' సరిగ్గా ఇలాంటి ప్రభావాన్నే చూపింది. దేశం నడిబొడ్డున మత రక్కసి విసిరిన 'ఉన్మాదపు రాయి' వల్ల ఉత్పన్నమైన మతకలహాల అలలు దేశమంతటా విస్తరిస్తూ దేశపు మారుమూలన వున్న మా ఊరిని సైతం బలంగా తాకాయి.

పాలు విరిగినప్పుడు వాటిలోని అంశాలు విడి విడినట్టుగా మా ఊరు ఒక్క రాత్రిలోనే రెండు భాగాలుగా చీలిపోయింది. చూస్తూ చూస్తుండగానే మా ఊరు తన స్వాభావిక స్వరూపాన్ని కోల్పోయి కొత్త రూపును సంతరించుకుంది. ఎక్కడ చూసినా జనం గుంపులు గుంపులుగా చేరి చెవులు కొరుక్కోసాగారు. అందరి దృష్టి రేడియో, న్యూస్ పేపర్లు, టీవీలో వస్తున్న వార్తలపైనే వుంది. ఆ వార్తలే వారికి చర్చనీయాంశాలుగా మారాయి.

నిన్నటివరకు 'మనం'గా సంబోధించుకునే జనం నోళ్ళ వెంబడి 'మేము', 'వాళ్ళు' అనే సరికొత్త పదాలు పదే పదే వినిపించసాగాయి. 'మేము', 'వాళ్ళు'గా చీలిన జనం రెండు విభిన్న గ్రూపులుగా మారి యుద్ధ సన్నాహాలు మొదలెట్టారు.

త్వరలోనే రెండు గ్రూపులు పెద్ద ఊరేగింపుగా రూపుదిద్దుకుని రోడ్లమీద పడ్డాయి. ఓ గ్రూపు ఆవేశంతో కల్లుతాగిన కోతిలా చిందులువేస్తే రెండో గ్రూపు ఉన్మాదంతో పూనకం వచ్చిన పిశాచిలా వూగిపోయింది. వీటి ఉన్మాద ఆవేశాల ధాటికి పట్టణ జనజీవనం పూర్తిగా స్తంభించిపోయింది.

ట్రాఫిక్ నిలిచిపోయింది.

వాహనాలు ధ్వంసమయ్యాయి. అంగళ్ళు అగ్నికి ఆహుతయ్యాయి.

అంతవరకు ప్రేక్షకుల్లా చోద్యం చూసిన పోలీసుల్లో హఠాత్తుగా చలనం వచ్చింది. ఫలితంగా లాఠీచార్జి, భాష్పవాయు ప్రయోగం, తప్పనిసరి స్థితిలో పోలీసులు పరిస్థితిని అదుపులో పెట్టడానికి ఫైరింగ్ జరిపారు. పోలీసు కాల్పుల్లో ఆందోళనకారుల మాటేమో కాని పదిమంది అమాయకులు అసువులు కోల్పోయారు. కొందరు గాయపడి ఆస్పత్రి పాలయ్యారు. ఆతర్వాత షరా మామూలే అన్నట్టు కర్ఫ్యూ విధించడం జరిగింది.

మూడురోజుల నిరవధిక కర్ఫ్యూ తరువాత ఈరోజే కర్ఫ్యూను రెండుగంటలపాటు సడలించారు. అంతవరకు ఇళ్ళల్లో బందీలైన జనం ఒక్కసారిగా నిత్యావసర వస్తువుల కోసం బజార్న పడ్డారు.

'భద్రాచలం' దగ్గరున్న ఓ గిరిజన గ్రామంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న నేను పండుగ సెలవులు గడపడానికి మా ఊరొచ్చాను. అయితే ఇక్కడి పరిస్థితి చూసి కలతచెందిన అమ్మానాన్నలు నన్ను వెంటనే నేను పనిచేస్తున్న గ్రామానికి వెళ్ళిపొమ్మన్నారు.

"ఆ సెలవులేవో అక్కడే గడుపు నాయనా! నువ్వు క్షేమంగా వుంటే అదే మాకు పండగ" అంటూ కంటతడి పెడుతూ అమ్మ సూట్‌కేస్ చేతికి అందించింది.

నాన్న స్టేషన్ వరకు వస్తానన్నా నేను అంగీకరించక ఒక్కడ్నే సూట్‌కేసు తీసుకుని బయటపడ్డాను.

నేను వీధిలోకి అడుగుపెట్టగానే ఏదో కొత్త ప్రదేశంలోకి ప్రవేశించిన అనుభూతి కలిగింది. ఎప్పుడూ నవ్వుతూ నన్ను పలకరించే ఎదురింటి ఖాదర్ మియా నావేపు అదోలా అనుమానంగా చూశాడు. నన్ను చూడగానే ఎప్పటిలా చేతులుచాచి 'మామూ' అంటూ నావేపు రాబోయిన తన మూడేళ్ళ కూతుర్ని కసిరి ఇంట్లోకి లాక్కుపోయాడు. నా మనసు చివుక్కుమంది. అయినా చేయగలిగిందేమీ లేక స్టేషన్‌వేపు గబగబా అడుగులు వేయసాగాను.

మూడ్రోజులుగా బందీలైనట్టు ఇంట్లో వుండిపోయి మార్కెట్ ముఖం చూడని జనాలు నిత్యావసర వస్తువుల కోసం చేతుల్లో సంచులతో హడావుడిగా మార్కెట్‌వేపు పరుగులు పెడుతూ కనిపించారు. సైకిళ్ళపై, స్కూటర్లపై వెళుతున్న కొందరు ఆగితే ఎవరైనా కత్తితో పొడిచేస్తారేమో నన్నట్టు రయ్‌మంటూ వేగంగా వెళ్ళిపోతున్నారు. అంతమంది వీధిలో తిరుగుతూ వున్నా అదో లాంటి నిశ్శబ్దం, స్మశాన మౌనం, అందరి ముఖాల్లో స్పష్టంగా కనిపిస్తున్న భావం- అభద్రతా భావం- పొరుగు మనిషి పట్ల అవిశ్వాసం! దాంతో మాటల్లో వర్ణించలేని భయంతో కూడుకున్న నిశ్శబ్ద వాతావరణం...

ఈ మౌనం తుఫాను వెలసిన తరువాతి ప్రశాంతతతో, లేక రాబోయే తుఫానుకు నాందియో నా ఊహకు అంతుపట్టలేదు.

మొదటిసారిగా నాకు మనిషిలోని ధార్మిక ప్రవృత్తి పట్ల అసహ్యం వేసింది. దేవుడు మనిషికి ఆలోచనా జ్ఞానం ఇచ్చి పెద్ద తప్పు చేశాడనిపించింది. బుద్ధిజీవిగా పిలవబడే మనిషి కంటే మతిలేని జంతువులే నయం. క్రూర మృగాలు సైతం కడుపు కాలినపుడో లేక ఆత్మరక్షణ అనివార్యమైనప్పుడో ఇతర జీవాలపై దాడిచేస్తాయి. ఈ సృష్టిలో అకారణంగా ఇతరులను, అందులోను స్వజాతీయులను కాలరాచే వికృత గుణం గల జీవి బహుశా మనిషి ఒక్కడేనేమో! మనిషికి మతం పట్ల వున్న మక్కువ మానవత్వంపై వుంటే ఎంత బాగుండేది.

ఇలాంటి ఆలోచనలతోటే స్టేషన్ చేరుకున్నాను. టికెట్ తీసుకుని ప్లాట్‌ఫాం మీదికి రాగానే అక్కడి దృశ్యం చూసి ఆశ్చర్యపోయాను. ప్లాట్‌ఫాం మొత్తం రెండు భాగాలుగా విడిపోయినట్టు అనిపించింది. అందుకు కారణం ప్లాట్‌ఫాంకు ఓవైపున ఓ మతస్తులు గుంపు కట్టుకుని వుంటే, మరోవేపున మరో మతస్తులు గుమికూడి వున్నారు.

ఎటువేపు వెళ్ళాలో నాకు అర్థం కాలేదు. అటూ ఇటూ చూశాను. హిగ్గిన్‌బాదమ్స్ బుక్‌స్టాల్ కనిపించింది. స్టాల్ దగ్గరికి వెళ్ళి న్యూస్‌పేపర్ కొన్నాను. స్టాల్ పక్కనే నిలబడి పేపర్ తెరచి వార్తలు చదవసాగాను.

పేపరులోని వార్తల్ని చువుతూ వున్నా, నా చెవులు మాత్రం చుట్టుపక్కల నుంచున్నవారి గుసగుసలన్నీ అస్పష్టంగానైనా వింటూనే వున్నాయి. వాళ్ళు చర్చిస్తున్నది తమ తమ బలగాల గురించేనన్నది నాకు అర్థమైంది.

తమవాళ్ళు శత్రువుల ప్రార్థనాస్థలాలు ఎన్నిటిని కూలగొట్టారు? ఇళ్ళు, అంగళ్ళు ఎన్ని ధ్వంసం చేశారు? శత్రువుల్లో ఎంతమందిని కత్తిపోట్లకు గురిచేసి దుష్టసంహారం చేశారు? ఎంతమందిని సజీవంగా దహనం చేయగలిగారు? ఇలాంటి అమానుష కృత్యాల్ని సాహస కృత్యాలుగా చెప్పుకుంటున్నారు. దాంతోపాటు తమవాళ్ళు ఎంతమంది శత్రువుల చేతిలో వీరమరణం పొందారో వివరంగా చెప్పుకుంటూ అలాంటివారి మృతి పట్ల సానుభూతి వెలిబుచ్చారు.

నాకు ఉన్నట్టుండి ఓ నభ్యసమాజం నుంచి ఆటవిక రాజ్యంలోకి విసిరివేయబడ్డట్టు అనిపించింది. చంపబడిన వ్యక్తి మతాన్ని బట్టి అతడి చావు దుష్ట సంహారమా లేక వీరమరణమా అన్నది నిర్ణయించడం ఆటవిక న్యాయం కాకపోతే మరేమిటి?

నా మనసంతా వికలమైంది. పేపర్లో నేను చూస్తున్న వార్తలకు ప్రాణం వచ్చినట్టు, అవి సజీవ దృశ్యాలుగా పరివర్తన చెందినట్టు, కళ్ళముందు గృహ దహనాలు, మానభంగాలు, లూటీలు, ఒకర్నొకరు కత్తులతో పొడుచుకుంటున్న సంఘటనలు ప్రత్యక్షమయ్యాయి. చప్పున పేపరు మూసేసి లేచి నుంచున్నాను. సరిగ్గా అప్పుడే-

"నువ్వు... భరత్‌వే కదూ?" అని వెనుకనుంచి ఓ గంభీర కంఠం వినిపించి చప్పున తలతిప్పి చూశాను.

ఎదురుగా ప్రొఫెసర్‌గారు!

కాలేజీలో నేను చదువుతుండగా మాకు సోషియాలజీకి వచ్చిన ప్రొఫెసర్‌గారు. సోషియాలజీతో పాటు మనస్తత్వ శాస్త్రం, తర్క శాస్త్రాలను సైతం ఆయన బహుచక్కగా చెప్పేవారు. ప్రపంచంలోని రకరకాల నాగరికతలు, విభిన్న మతాలు, సంస్కృతులు, ఆచార వ్యవహారాలను ఆయన విపులంగా వివరిస్తూ వుంటే కళ్ళముందు సజీవ చిత్రాల్ని చూస్తున్న అనుభూతి కలిగేది.

అప్పట్లో నేను వారికి ప్రియశిష్యుడ్ని. ప్రతిరోజు ఏదో ఒక విషయాన్ని, సాంఘిక సమస్యని ఆయన ముందు పెట్టేవాడ్ని. ఆయన ఎంతో ఓపిగ్గా నా అనుమానాల్ని తీర్చేవారు. ఆయన ఎంత బాగా పాఠం చెప్పేవారో, అంతకన్నా చక్కగా రచనలు చేసేవారు. వారి సాంగత్యం వల్లనే నాలోనూ రచనాసక్తి కలిగింది. ఒక రకంగా చెప్పాలంటే ఆయన నా జీవితానికి ప్రేరణ ఇచ్చిన గొప్ప మనిషి.

మనసంతా చికాకుగా వున్న ఆ సమయంలో ఆయన కనిపించడం మండు వేసవిలో తొలకరి జల్లులా హాయిని కలిగించింది.

"గుడ్ మార్నింగ్ సార్" అనబోయి గుడ్‌మార్నింగేనా? అన్న సందేహం మనసులో మెదిలి-

"నమస్తే సార్" అన్నాను.

"నిన్ను చూసి చాలా కాలం అయిందయ్యా. ఇప్పుడేం చేస్తున్నావు?"

"భద్రాచలం దగ్గరున్న ఓ గిరిజన ప్రాంతంలో ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్నాను. మీరెలా వున్నారు సార్! ఈమధ్య ఏమైనా కొత్త పుస్తకాలు వ్రాశారా?" అడిగాను.

"ఈమధ్య ఓ మంచి పుస్తకం రాశానయ్యా! 'మానవ మనస్తత్వంపై మత ప్రభావం' అనే సబ్జెక్ట్ మీద రాశాను" అన్నారు ప్రొఫెసర్‌గారు.

నేను ఉలిక్కిపడ్డాను. ప్రొఫెసర్‌గారి రాకతో తాత్కాలికంగా మరచిపోయిన ఆలోచనలు మళ్ళీ కందిరీగల్లా ముసురుకున్నాయి. ఓ క్షణం నా గొంతు పెగల్లేదు. ఆ తర్వాత మాటల్ని కూడదీసుకుని అడిగాను- "సార్! ప్రస్తుతం మన దేశాన్ని అల్లకల్లోలం చేస్తున్న మత కలహాలపై మీ అభిప్రాయం ఏమిటి?"

ఆయన భారంగా నిట్టూర్చి అన్నారు "ఈ ప్రశ్న చిన్నదే అయినా సమాధానం ఇవ్వడానికి జటిలమైందనే చెప్పాలి. మత కలహాలకు ఫలానా మనిషి ఫలానా సంఘటన లేక ఫలానా చరిత్ర కారణమని చెప్పడం అసంబద్ధమైన సమాధానమే అవుతుంది. ఈ కలహాలకు మూల కారణం కనుక్కోవాలంటే మనం మానవ జాతి వికాసాన్ని, మానవ మనస్తత్వాన్ని క్షుణ్ణంగా అధ్యయనం చేయాలి. అప్పుడు మన వ్యవస్థలోను, మన స్వభావంలోను, మత విష బీజాలు ఎంత లోతుగా నాటుకుపోయాయో అర్థమవుతుంది."

"అంటే మీ దృష్టిలో ఈ మత కలహాలకు రాజకీయ నాయకులు, మత పెద్దలు కారకులు కారా? వాళ్ళు ప్రజల్లో మతోన్మాదాన్ని, ఛాందస భావాల్ని ఉసిగొల్పడం లేదంటారా?" నేను కాస్త ఆవేశంగా అడిగాను.

"నువ్వన్నది నిజమే! అయితే మత కలహాలు, కుల పోరాటాలు చెలరేగడానికి ఈ నాయకులంతా కేవలం మాధ్యమాలుగా మాత్రమే పనిచేస్తున్నారు. సమస్యకు మూల కారకులు వారు కాదు. మనిషిలో స్వభావ సిద్ధంగానే 'మత వ్యామోహం' వుండబట్టే ఈ నాయకులు దాన్ని స్వార్థ ప్రయోజనాలకు దుర్వినియోగపరచగలుగుతున్నారు. ఓ జడపదార్థంలో మనం సహజ చలనాన్ని పుట్టించలేము. అలాగే మత పిచ్చిలేని మనిషిలో ఏ నాయకుడూ మతోన్మాదాన్ని రగుల్కొల్పలేడు. ప్రజల అంతరాల్లో దాగివున్న మత వ్యామోహమనే అగ్నిని తమ వాడి, వేడి మాటలతో రెచ్చగొట్టి రాజుకునేలా చేస్తున్నారు వీరు. మనలో మత వ్యామోహమే లేకపోతే ఎవరూ ఏమీ చేయలేరు కదా!" అన్నారు ప్రొఫెసర్‌గారు.

"అంటే ఈ మతాలు అవేవి వుండకూడదనా మీ ఉద్దేశం?" అడిగాను.

"నోనో! నా ఉద్దేశం అది కాదు. నా భావాన్ని సరిగ్గా అర్థం చేసుకో, మతం మనిషితోపాటు పుట్టలేదు. మానవ నాగరికతలో ఓ భాగంగా ఉద్భవించింది. అయితే మత వ్యామోహాలు, మతోన్మాదాలు మనిషితోపాటే అస్తిత్వంలోకి వచ్చాయి. మనిషి పుట్టగానే ఆకలిదప్పులు, కోరికలు, రాగద్వేషాలు సహజ లక్షణాలుగా అతనికి సంక్రమించాయి. అదే మనిషి తన మనుగడ కోసం నాగరికతను అలవరచుకున్నాడు. రాజ్యాల్ని స్థాపించాడు. మతాల్ని ఆశ్రయించాడు. అయితే అతను ఎంత అభివృద్ధి చెందినా జన్మతః వచ్చిన సహజ

లక్షణాలు అతన్ని వదిలిపోలేదు. అతన్ని వెన్నంటే వున్నాయి. ఒకవేపు దేశం, భాష, మతం మీద ప్రేమాభిమానాలు పెరుగుతూ పోగా మరోవేపు పరదేశం, పరభాష, పరమతాలపై ఈర్ష్య అసూలు అంతరాంతరాల్లో చోటు చేసుకున్నాయి. అవి ఏమాత్రం అవకాశం దొరికినా కలహాల రూపంలో బయటపడుతున్నాయి. ఈనాడు జరుగుతున్నది కూడా ఇదే!"

ప్రొఫెసర్‌గారి మాటలకు గాఢంగా నిట్టూరుస్తూ నిరాశగా అడిగాను–

"అయితే ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం లేదంటారా?"

"పరిష్కార మార్గాలు చాలా వున్నాయి. వాటిని ప్రభుత్వాలు, స్వచ్ఛంద సేవాసంస్థలు ఆచరిస్తూనే వున్నాయి. అయితే అవి మత కలహాల ఉధృతిని తగ్గించగలవే కాని శాశ్వతంగా రూపుమాపలేవు."

"అలాంటప్పుడు మనిషిలో పాదుకుపోయిన మతోన్మాదాన్ని, ఛాందస భావాల్ని శాశ్వతంగా తొలగించడానికి మార్గమేమిటి?",

"అందుకు ఒకటే మార్గముంది. ముందుగా మన మనసుల్ని నిష్కల్మషంగా పవిత్రంగా మార్చుకోవాలి. ఇతరులకు సలహా ఇచ్చే ముందు మనం చిత్తశుద్ధితో పాటించడం ఎంతో అవసరం. ప్రపంచంలోని ఏమూల ఎలాంటి దుర్ఘటనలు జరిగినా మనం ఉద్రేకపడకూడదు. అటువంటి పరిస్థితిలోనే ఎంతో సంయమనం పాటించాలి. అలాంటి సంఘటనలు గురించి ఎక్కువగా ఆలోచించినా, ఇతరులతో చర్చించినా మనకు తెలియకుండానే మనలో మతోన్మాదం తిష్ఠ వేసుక్కూచుంటుంది. అప్పుడు మనం అనాలోచితంగానే పర మతస్థులపై కక్ష పెంచుకోవడం జరుగుతుంది. దాంతో ప్రత్యక్షంగానో, పరోక్షంగానో వారికి కీడు తలపెట్టడం జరుగుతుంది. మనలో అత్యధిక శాతం ఈ బలహీనతకు గురవబట్టే దేశంలో జరిగే ప్రతి సంఘటనకు దేశమంతా మత కల్లోలాలతో అట్టుడికినట్టు ఉడికిపోయింది. కాబట్టి ముందుగా మనమే బలహీనత నుంచి బయటపడాలి" ప్రొఫెసర్‌గారు గంభీరంగా అన్నారు.

ఆయన చెప్పింది అక్షరాలా నిజమనిపించింది. ఆరాధనగా ఆయనవేపు చూస్తూ "మీరు చెప్పింది మాటికి మారుపాళ్ళు నిజం సార్! ప్రతి మనిషి ఈ క్షుద్ర విషయాలకు అతీతంగా వ్యవహరిస్తే స్వార్థ రాజకీయ నాయకులు, మత పెద్దలు ఎంతా రెచ్చగొట్టినా రక్తపాతం జరిగే అవకాశం వుండదు. ప్రజల్లో ఇలాంటి ఉదాత్త ధోరణి అలవడడానికి మీలాంటి మేధావులు కృషిచేయాలి" ప్రొఫెసర్‌గార్ని మనస్ఫూర్తిగా అభినందిస్తూ అన్నాను.

నా ప్రశంసలకు ఆయన ముఖం సంతోషంతో విప్పారింది "నేను రాసిన పుస్తకంలోను ఇదే సందేశం ఇచ్చాను. అది ప్రజల్లో నిజంగా మార్పు తెస్తే నా జన్మ ధన్యమైందనుకుంటాను" అన్నారు.

"మీలాంటి మేధావుల కృషి నిష్ప్రయోజనం కాదు సార్! ప్రజల్లో నిదానంగానైనా విప్లవాత్మకమైన మార్పు తప్పకుండా వస్తుంది. వారిలో మతోన్మాదం, ఛాందసవాదం స్థానంలో మానవత్వం, సంఘీభావం తప్పకుండా చోటు చేసుకుంటాయి" దృఢంగా అన్నాను.

ప్రొఫెసర్‌గారు ఏదో అనబోతుండగా రాబోతున్న ట్రైన్ గురించి అనౌన్స్‌మెంట్ వచ్చింది. అప్పటిదాకా గుంపులు గుంపులుగా వున్న జనాల్లో వున్నట్టుండి చలనం వచ్చింది. ఎవరికి వాళ్ళు సామాన్లు సర్దుకుంటూ తాము వెళ్ళాల్సిన గమ్యం ఏదైనా, మత కలహాలతో, మారణహోమాలతో అట్టుడుకినట్టు వుడికిపోయిన ఈ ప్రదేశం నుంచి దూరంగా ఎప్పుడెప్పుడు వెళ్ళిపోదామా అన్నట్టు ప్లాట్‌ఫామ్ మీదికి తోసుకురాసాగారు. నేను, ప్రొఫెసర్‌గారితో పాటు మరో రెండడుగులు ముందుకు వేసి నుంచున్నాను.

కొద్దిసేపట్లో రైలు కెవ్వుమని అరుస్తూ ప్లాట్‌ఫాం మీదికి దడదడమంటూ చప్పుడు చేస్తూ వచ్చింది.

ఆ చప్పుడు ప్లాట్‌ఫాం మీదున్న వాళ్ళందరి గుండె చప్పుడును గుర్తుచేస్తున్నట్టు నాకనిపించింది.

రైలు ఆగగానే జనాల్లో ఒక్కసారి తొక్కిసలాట మొదలైంది. కుల మత భేద భావాలన్నీ మరచి ఎవరికి వాళ్ళు బోగీలో ప్రవేశించడానికి తొందరపడసాగారు. మనిషికి ప్రాణంపై ఎంత తీపో అనిపించింది. కొద్దిపాటి శ్రమతో ప్రొఫెసర్‌గార్ని ఓ బోగీలోకి ఎక్కించి నేనూ ఎక్కాను. కంపార్టుమెంటులోనే జనాలు ఒకర్నొకరు అనుమానంగా చూసుకుంటున్నారు. వాళ్ళ ముఖాలు పీక్కుపోయి, కళ్ళు లోతుకుపోయి ఓ విధమైన భయాందోళనలు వాళ్ల ముఖాల్లో ప్రతిఫలిస్తున్నాయి.

కులమత భేదాలు, భాషా సమస్యలు, ప్రాంతీయ పక్షపాతాలు ఏవీ పట్టని, ఏవీ తెలియని రైలుబండి పెద్దగా కూతవేస్తూ ఒక్క జర్క్‌తో ముందుకు కదిలింది.

సరిగ్గా అదే సమయంలో ఓ హృదయవిదారక ఆర్తనాదం దిక్కులు పిక్కటిల్లేలా వినిపించింది.

ఆ వెనువెంటనే గందరగోళంగా అనేక కంఠాల్లోంచి వెలువడిన హాహాకారాలు. కంపార్ట్‌మెంట్‌లోని వాళ్ళంతా అదిరిపడ్డారు. భయంతో వాళ్ళ ముఖాలు పాలిపోయాయి.

రైలు పదిగజాలు ముందుకు పోయిందో లేదో ఆగిపోయింది.

ప్లాట్‌ఫాం మీద కలకలం చెలరేగింది.

రైల్వే పోలీసులు, రైల్వే సిబ్బంది హడావుడిగా పరుగుదీశారు. గుంపుకట్టిన జనంలోంచి చోటు చేసుకుంటూ తొంగిచూశాను. రైలుకు, ప్లాట్‌ఫాంకు మధ్య పడివున్న రక్తపు ముద్దను చూడగానే కడుపులో తిప్పకొచ్చినట్టయింది. రైల్వే పోలీసులు అతి ప్రయాసతో నడుం వరకు తెగిపోయి రెండు ముక్కలైన ఓ వృద్ధుడి శవాన్ని బయటికి తీశారు.

సరిగ్గా రైలు కదులుతుండగా ఎవరో అతడ్ని రైలు కిందకి తోసేసి ముందుకు పరుగెత్తుకు వెళ్ళారని ఆ బోగీలోని వాళ్ళు రైల్వే పోలీసులకు వివరిస్తున్నారు.

అలా ముసలాయన్ని తోసేసిన వ్యక్తి ఏ కంపార్ట్‌మెంట్‌లోనో దూరి వుంటాడు. ఇంతమందిలో అతన్ని ఎలా గుర్తించాలో, ఆ సంఘటనకు ఎవరిని బాధ్యుల్ని చేయాలో అర్థం కానట్టు పోలీసులు తలలు పట్టుకున్నారు.

భారమైన మనసుతో వెనక్కి తిరిగి నా బోగీ చేరుకున్నాను.

నా సీట్లో కూర్చుంటుండగా–

"ఏం జరిగింది భరత్" ప్రొఫెసర్‌గారు అడిగారు.

"ఓ వృద్ధుడ్ని ఎవరో రైలు కిందకు తోసేసి చంపేశారు" ఆవేదనగా అన్నాను.

ఆ వృద్ధుడి మరణం నన్ను కదిలించడం వల్ల కాబోలు నా కంఠం రుద్ధమైంది.

"అరెరె! చాలా ఘోరం జరిగిందే, ఇంతకీ మరణించిన ఆ వృద్ధుడు హిందువా? ముస్లిమా?" ఉత్కంఠత నిండిన స్వరంతో ఆత్రంగా నావేపే చూస్తూ అడిగారు ప్రొఫెసర్‌గారు.

ఎవరో నా చెంప చెళ్ళుమనిపించినట్టు ఎదురు చూడని ఆ ప్రశ్నకు నేను చివాల్న తలెత్తి ఆయన కళ్ళలోకి సూటిగా చూశాను.

ఆయన మొహంలో అప్పటిదాకా నాతో సంభాషించిన మేధావి కనిపించలేదు. ఇప్పుడు ఆయన మొహంలో ఈ సువిశాల దేశంలోని ఓ సగటు మతాభిమాని మాత్రమే దర్శనమిచ్చాడు.

ఆయన పట్ల నాలోని ఆరాధన ఆవేదనగా, ఆవేదన ఆక్రోశంగా, ఆక్రోశం ఉక్రోషంగా మారి నా గుండెల్లో అణుబాంబులు బ్రద్దలైనట్టయి గట్టిగా అరిచాను–

"ఒరేయ్! చనిపోయిన వ్యక్తి, చంపిన వ్యక్తి మతాల గురించి నాకు తెలియదు. నాకు తెలిసిందల్లా ఒక్కటే! చనిపోయినవాడు మనిషి! చంపినవాడు మతోన్మాదపు పిచ్చిపట్టిన రాక్షసుడు!!"

## పూమాల

లలిత

మరువంపు కొమ్మొకటి మరుమల్లె గూడె
జాజిరెమ్మలు రెండు జత జేరి కలసె
మాలతీ మాధవులు మారాము జేసి
మమతతో జేరినవి మరుమల్లె తోడ.
చేమంతి కలగలిసె తన పసిమి సొగసు
సంపెంగ పూవిచ్చె తన వలపు తావి
పారిజాతము కలిసె పరవశము తోడ
కన్నె అందము లొలికె కనకాంబరమ్ము
ఇంపైన కెంపులను సొంపులను జూపి
రాణులము మేమంచు రోజాలు చేరె.
దారమును యువి కూడి హారముగ మారి
రంగులన్నిటి తోడ రమణీయమగుచు
నాతి ప్రక్కన చేరి నగుమోము తోడ
వేడుకొన్నవి వేగ చేర్చరమ్మంచు
దేవిగళమున తాము దీప్తితో వెలుగ.

# SUBRAHMANYAM GANTI
## M.D.,F.A.A.P

*Kind and Gentle Care for Your Child*

**Board Certified in Pediatrics**
**Limited to infants, children and adolescents**

*906 Oak Tree Road*
*Suite E*
*South Plainfield, NJ 07080*
**(908) 822-1181**

4.7 MILES OR 10 MINUTES DRIVE FROM
MIDDLESEX MALL, STELTON ROAD, PISCATAWAY
JUST MINUTES FROM JFK & MUHLENBERG HOSPITALS

*By Appointment Only*
*Weekends & Evenings Available*

*Most Insurances Accepted*

*Affiliated to JFK, Muhlenberg, St. Peters & Robert Wood Johnson Hospitals*

# శుభాశంసనము

ఆంధ్రరాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి అమెరికా ప్రవాసాంధ్రులు
**ATA, TANA** తరఫున సాదరముగా సమర్పించిన సన్మాన పత్రము :

(స్ర) శ్రీమాన్ ధీమాన్ కలావాన్ గుణనికరనిధీ చంద్రబాబూరమాత్యో
ధాతా నేతా వినీతో విబుధ పద రజోభూషితాగార పూతః ।
నారావంశ్య ప్రసిద్ధో వ్యపరిగత మహైశ్వర్య గర్వోఽనపేయో
దీర్ఘాయుః పుత్ర పౌత్రైశ్చిర మవతు మహీం ఆంధ్రరాష్ట్రాధినేతా ॥

(మ) ఘనుడత్యంత కలావిదుండు రుచిరాకారుండు శాంతాత్మకుం
డనఘుండెంత యుదారశీలుడు స్మితాస్యస్వచ్ఛ వంశ్యుండు స
జ్జనమాన్యుండు సమస్త మంత్రి మకుటీ సంలగ్న రత్న ప్రభా
కనదబ్జాంఘ్రి విరాజితుండగుత వేగన్ చంద్రబాబుండిలన్ ।

(ఉ) అంకములేని నారకులమందు జనించితి వంతెకాదు ని
శ్శంకగ రాజవంశజుల చర్యల నన్నిట నారితేరి తే
వంకయు లేక యాంధ్ర ధర భారత భూమికి నెల్ల మస్తకా
లంకృతిగా నొనర్చితి వలంకృతి వైతివి తెన్గు జాతికిన్ ॥

(సీ) సర్వాంధ్ర నాయక ! చట్టములందున నద్వితీయస్థానమందితీవు
తెలుగునాడును నవ్యసిలికాను నాడుగా మార్చివైచినముఖ్యమంత్రివీవు
జనహిత పాలనా సరణిచే నెల్లలోకమునందు ప్రఖ్యాతి గంటివీవు
జన్మభూమ్యాది ప్రశస్త పథకములన్ గ్రొత్తచైతన్యమున్ గూర్చితీవు
(ఆ) ఆంధ్రవైభవంబు నమెరికాఖండాన
చాటు చున్న తాన ఆట వారు
జేయు సత్కృతులను స్వీకరింపగదయ్య
మాన్య చంద్ర బాబు మంత్రి వర్య !

స్వస్త్యస్తు తే మహాభాగ ముఖ్యామాత్య మహేశ్వర ।
అమెరికా భరతాంధ్ర సదాభ్యుదయ కారక ॥
యావదాంధ్ర మహాదేశ స్థిరకీర్తి విధాయకః
శ్రీ నారా చంద్రబాబాఖ్యో ధీమాన్ విజయతే తరామ్ ॥

**Royal Albert Palace, New Jersey USA**
**American Telugu Association and**
**Telugu Association of North America**

॥ స్వస్తి ॥

**Sri.Kasinadhuni Maheswara Prasad**
**- Past President, ATA**
**February 1st , 2002.**

**PROVIDING SPECIALIZED PEDIATRIC PERSONAL CARE OF INFANTS, CHILDREN AND ADOLESCENTS FOR OVER 20 YEARS**

# DR. VIJAYA RADHAKRISHNA MD. FAAP

**Board Certified Pediatrician and Associate Professor Of Pediatrics at UMDNJ, Chief of Pediatrics at MRMC**

**Actively teaching medical, PA students and Pediatric residents**

**Children with disorders including asthma, hyperactivity and attention deficits, childhood nutrition, receive utmost care and counseling. Registered nurses offering online telephone advice during office hours. Also provide Free Prenatal pediatric counseling for expectant parents.**

*Dedicated & Experienced Associates*

**DR. RAVI CHENNAPRAGADA**
**&**
**DR. SUJATHA SHANKAR**

*Admission Privileges as Senior Pediatrician at Four Hospitals*

| | |
|---|---|
| NEW BRUNSWICK: | RWJH AND ST PETER'S UNIVERSITY HOSPITALS |
| EDISON: | JOHN F KENNEDY MEDICAL CENTER |
| PLAINFIELD : | MUHLENBERG REGIONAL MEDICAL CENTER |

*We Accept Over 20 Health Care Insurance Plans*
*Two Fully Modernized Offices with State of Art Diagnostic Equipment and Computers*

**155 Stelton Road**
**Piscataway, NJ 08854**
**(732) 752-8442**

**172 Summerhill Road, Suite # 4**
**East Brunswick NJ 08816**
**(732) 390 -7552**

*Monday - Saturday (Day and evening Hours), Separate waiting Room for sick and well care*
*Best of all we communicate in Indian languages*

## Matrimonials................................. Feb '02-Mar '02

**Address for correspondence when the advertisers request to send to an address:** 1 Woodlake Drive, Piscataway, NJ 08854. When responding to this address please send us the particulars of the respondent. TFAS, TJ or any of its members are not responsible for any consequences arising out of this column.

_ New Procudures for Advertising in Matrimonials:
For immediate family ( like brothers, sisters, daughters and sons) of members of of good standing TFAS the matrimonial ad appears 3 consecutive times free of charge. A written request is needed for continuation for another set of three issues. For others, the ad donation is $10 per insert per issue.

**Coding: 1st ltr: Male/Female; Next two digits : Year, Next two : Month of first ad. Next three: ID; Next digit: No. of times.**

**F01081334:** Telugu brahmin parents invite correspondence from MDs, Residents, MBA, Ph.Ds aged 34-38 yrs for their pretty, fair daughter doing internal medicine residency in Chicago area.

**F01081344**: Telugu brahmin parents invite correspondence from US raised professional men ( 28-32 yrs, at least 5'9" tall )f or their pretty augher, 27 years, 5' 4" tall, doing Ph.D. in Clinical Psychology, US Citizen, email: mchimata @aol.com

**F01081354**: Parents seek alliance for their daughter, 27 yrs, 5'5", US Citizen, working as a manager for a major consulting firm, from 28 - 33 yrs well educated professional south indian brahmins, preferabley US Citizen or permanent residents.

**F01081364**: Brother invites alliance for his sister - divorcee, 36, 5' 1", fair &b good looking, has a 7yr old son. Green Card holder, HR Manager for a computer firm - from well settled Telugu brahmin, 40-45 yrs. Call Venkat at (770) 448-6900 or email: krishnakella@usa.net

**F01101372:** Looking for a well-educated Telugu speaking Vaishanvite/Brahmin boy for 26 yr old girl, 5'5", Kaushika Gothram and pusuing Master's degree Information Systems in USA.. email: madhu_vinjamur@yahoo.com.

**M01081064:** Enquiries invited from American Raised Working Brides for american raised MBA groom, 33 yrs, 5'3" tall. Brides living or close to Atlanta, GA, Phoenix, AZ or Dallas, TX need to reply. Parents speak Kannada/Telugu. The bride need not speak any Indian languages. Call evenings at (972) 458-7275.

**M01081074:** Seeking alliance by doctor parents for our son, doing fellowship, innocent issueless divorcee (no obligations, no children), good looking 5' 9 1/2" tall, 150 lbs, from US educated Telugu girls with professional degree, Aged 24-28 yrs. Please contact (440) 258-7741.

**M10101083:** Correpspondence invited from professional women for a Telugu Brahmin attorney, 34, 5'8", US citizen, physically fit and handsome, working for a major law firm in New York City. email: banlak@aol.com

తెలుగు జ్యోతి లో ప్రచురించబడే రచనల గురించి, షతిక గురించి మీ అభిప్రాయాల్ని, సలహాల్ని దయచేసి ఈ క్రింది అడ్రస్ కు తెలియజేయండి.

**Editor, Telugu Jyoti**
**1 Woodlake Drive,**
**Pisacataway, NJ 08854**

**The Telugu Fine Arts Society,Inc.**
(A TAX EXEMPT & NOT FOR PROFIT CORPORATION)
10 TAYLOR RUN, HOLMDEL, NJ 07733
(732) 957-0404

తెలుగు కళా సమితి

## MEMBERSHIP APPLICATION FORM

From____________ To____________ (New/Renewal)
(Month/Year) (Month/Year)

MEMBER: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last Name ____________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Last Name ____________ First Name

SPOUSE: (Dr./Mr./Mrs./Ms.) ____________ Maiden Last Name ____________ Maiden First Name

CHILDREN/ DATE OF BIRTH ____________ ____________
____________ ____________
____________ ____________

ADDRESS: ________________________
Number Street Apartment No.
________________________
City State/Zipcode

PHONE: ____________ Home (Member) ____________ Office (Member)
____________ E-Mail ____________ Office Phone (Spouse)

OCCUPATION: ____________ Member ____________ Spouse

I do not have any objection to publish my name/spouse's name/children's names/ children's ages/dates of birth/address/phone number/e-mail number/my occupation/spouse's occupationin TFAS annual directory.
(PLEASE STRIKE OUT UNWANTED ITEMS)

SIGNATURE: ________________________ DATE: ____________

MEMBERSHIP DUES: ( ) LIFE US $150 ( ) ANNUAL US $35/Year
CANADIAN MEMBERS: ADD US$50 FOR LIFE AND US$10 FOR ANNUAL

Please make check payable to Telugu Fine Arts Society and mail it along with duly completed application form to: TFAS, C/O Mr. Thoga Viswam, 826 Inman Ave., Edison, NJ 08820

Children of members automatically become members of TFAS Youth Association. Children above 18, working and living away from home should seek membership separately.

## MOVED?

Telugu Jyothi is sent on US Bulk Mail which normally takes about 2-3 weeks before it reaches the addressee. *US post office do not redirect bulk mail.* When it is returned to us, it costs $0.50 each time. *Please send us your new address everytime you move promptly.*

Effective Date:____________

Name:________________________

**New Adress**: Street:________________________

City, State, Zip:________________________

Phone & E -Mail:________________________

**Old Address**: Street:________________________

City, State, Zip:________________________

Mail to: TFAS C/O Dr.Ramakrishna Seethala, 17 West Kincaid Dr. West Windsor, NJ 08550. Your cooperation is well appreciated

# జ్ఞాని

శ్యామలదేవి దశిక, North Brunswick, NJ

నాలుగేళ్ళ క్రిందట నేను ఇండియా వెళ్ళినప్పుడు హైదరాబాదులో మా బాబాయిని తీసుకొని షాపింగుకు వెళ్ళాను. ప్రతిసారి రోడ్డు దాటవలసివచ్చినప్పుడల్లా నేనుచేసే హడవిడి చూసి ఆయన 'నువ్వు కొంచెం కొంచెం దాటుకుని వెళ్తే వాళ్లే నిన్ను తప్పుకొని వెళ్తారు. కానీ, నువ్వు ఇలా రోడ్డుకు అడ్డంగా పరుగెత్తి నువ్వు కంగారుపడి వాళ్ళను కంగారుపెడుతున్నావు' అంటూ నా చెయ్యి పుచ్చుకుని నెమ్మదిగా రోడ్డు దాటించారు. నాలుగేళ్ళయినా ఆ విషయం నేను ఇప్పటికీ మరచిపోలేదు. ఎందుకంటే ఆయన ఇచ్చిన వివరణ ఒక్క రోడ్డు దాటే విషయంలోనేకాదు, మన నిత్యజీవితానికి కూడా అన్వయిస్తుందని నాకనిపిస్తుంది. రోడ్డు దాటటంలో ఇక్కడికీ అక్కడికీ తేడా వున్నట్టే మన జీవితవిధానంలో కూడా తేడా వుంది.

ఇక్కడ మన జీవితం అంతా పరుగులతోను, ప్లానింగులతోను గడుస్తుంది. ఇక్కడ రోడ్డు దాటవలసివచ్చినప్పుడు ప్లానింగు లేకుండాను, తాపీగాను దాటామంటే 'అంతే సంగతులు.' అలాగే జీవితంలో కూడ ఇక్కడ మనకు ఇష్టంవున్నా లేకపోయినా పరుగులు పెట్టాలి. ప్లానింగులు చేసుకోవాలి. కానీ ఇండియాలో 'జీవితం' అనే రోడ్డును చాలా నెమ్మదిగా, ఓపికగా దాటుతుంటారు. జీవితంలో ఎదురయ్యే సమస్యల్నీ, కష్టాల్నీ తాపీగా ఒన్ అట్ ఏ టైమ్ అన్నట్టుగా హేండిల్ చేస్తుంటారు. పంపులో నీళ్ళు రాకపోయినా, పిల్లాడికి సీటు రాకపోయినా చాలా శాంతంగా వుంటారే కానీ మనలా గాభరాపడిపోరు. అక్కడే వుంది మనకూ వాళ్ళకూ తేడా.

పంక్చువాలిటీ అన్నా, ప్లానింగ్ అన్నా ప్రాణంపెట్టే మావారు ఇండియా ట్రిప్ అన్నప్పుడల్లా చాలా ఉత్సాహంగా బయలుదేరినా అక్కడ కాలుపెడుతూనే, చిటపటలాడిపోతుంటారు అక్కడి ఎండల్లాగానే!! ఇక్కడ జరిగినట్టు ఠంచనుగా అనుకున్నవి అనుకున్నట్టుగా జరగాలంటే అక్కడ ఎలా కుదురుతుందీ అంటే అర్థంచేసుకోరు.

మావారి వేసే ప్లానులన్నీ ఏ సమ్మెలో, బందులో అదీకాకపోతే అనుకోని బంధువులు వచ్చో గాల్లో కలిసిపోతూ వుంటాయి. అప్పుడు ఆ చిరాకంతా మామీద చూపిస్తూ వుంటారు. జోకు ఏమిటంటే ఇక్కడ పుట్టిపెరుగుతున్న మా అమ్మాయి అసలైన జ్ఞాని. అక్కడకు వెళ్ళి మావారు ప్రతి విషయాన్ని ఎంత సీరియస్‌గా, సిన్సియర్‌గా తీసుకుంటారో మా అమ్మాయి అంత లైట్‌గా జాలీగా తీసుకుంటుంది. వెళ్లిన ప్రతిసారీ చక్కగా ఎంజాయ్ చేస్తుంది. పైగా 'ఇక్కడ అంతే నాన్నా, మనం ఏదీ పట్టించుకోకూడదు' అంటూ అసలు చిదంబర రహస్యం చెప్పేస్తుంది!!

మేము ముగ్గురం కలిసి ఇండియా వెళ్ళినప్పుడల్లా మా అమ్మాయి ప్రతివిషయంలో మమ్మల్ని డామినేట్ చేస్తుంది. అసలు తప్పంతా మాదిలెండి. చిన్నతనంలో ఇండియాలో మనవాళ్ళకు ఎవరికీ ఇంగ్లీషు రాదు, అందుకని నువ్వు తెలుగు నేర్చుకుంటే చక్కగా వాళ్ళతో మాట్లాడవచ్చు, లేకపోతే వాళ్ళు నీకు ఏమీ రాదు, తెలియదు అనుకుంటారు అని కారణం చెప్పి తెలుగు నేర్పాను. పాపం, మేము చెప్పింది పూర్తిగా నిజమే అనుకుని ఇండియా వెళ్ళినప్పుడు తెలుగులో మాట్లాడటమే కాకుండా ఒక్క ఇంగ్లీషు మాట రాకుండా మాట్లాడటం బాగా అలవాటు చేసుకుంది. మా అమ్మ 'జ్యోతి చూడు పూర్తిగా తెలుగులో మాట్లాడుతుంది. నువ్వే పరధ్యానంలో ఇంగ్లీషు కలిపేస్తుంటావు' అంటూ సున్నితంగా నన్ను మందలిస్తూ మనవరాల్ని పొగిడేసుకుంటుంది.

సరే, దీన్ని ఇలాగే ఇంట్లో వుంచితే నా పరువు తీసేస్తుందని కాసేపు బయటకు తీసుకెళ్దాం అని మావారిని కూడ తీసుకుని షాపింగ్ బయలుదేరాను. ఇక్కడ పార్టీలకు, పెళ్ళిళ్ళకు వేసుకోవడానికి మంచిబట్టలు కావాలని పెద్ద బట్టలషాపుకు వెళ్ళాం. లోపలికెళ్ళగానే వాళ్ళు చేసే మర్యాదలు, ఆర్భాటం చూసి మహా ఆనందపడిపోయింది! మామూలుగా చూపించిన వాటిల్లో నాకు నచ్చినవి మారుమాట్లాడకుండా తీసుకునే అలవాటున్న నేను, నాకు కావల్సినవి పక్కన పెట్టి మావారిని తీసుకరావడానికి పక్క కౌంటరుకు వెళ్ళాను. నేను మావారితో తిరిగివచ్చేటప్పటికి ఆ షాపు అతనితో మా అమ్మాయి చాలా సీరియస్‌గా మాట్లాడేస్తున్నది. ' ఈ చీర వేరే అంచులో వస్తుందా, ఈ పరికిణీగుడ్డ కలర్ బాగుంది. కాని ఇంకా మంచి క్వాలిటీలో వుందా, లేటేస్టు ఫ్యాషన్‌లో చూడీదార్‌లు ఉన్నాయా?' అంటూ ప్రశ్నలవర్షం కురిపిస్తున్నది. షాపు అతను మా అమ్మాయి పరిజ్ఞానానికి ముచ్చటపడిపోయి మేడమ్ గారికి ఇంకా మంచివి, నిన్ననే వచ్చిన చీరలు, డ్రెస్సులు లోపలినుంచి తీసుకరమ్మని అక్కడున్న సేల్స్‌బాయ్స్‌ను ఒకటే కంగారుపెట్టేస్తున్నాడు. ఈ హడావిడిలో నేను సెలెక్ట్ చేసుకున్నవి లోపలపెట్టేస్తుంటే వద్దని చెప్పడానికి వెళ్ళిన నన్ను చూసి షాపు అతను 'మీరు కాస్త పక్కకు తప్పుకోండమ్మా, మేడంగారికి చూపించిన తర్వాత మీకు చూపిస్తాం.' అని వెంటనే ప్రక్కకు తిరిగాడు. అతను అన్నతీరుకు నోటమాటరాక నేను ఆశ్చర్యపోతే, మావారు పక్కకు తిరిగి ముసిముసినవ్వులు నవ్వటం మొదలుపెట్టారు! మా అమ్మాయి షాపు అతను చూడకుండా నావైపు తిరిగి విన్నావుగా 'మేడం గారికి' (వత్తిపలుకుతూ) చూపించి తర్వాత నీకు చూపిస్తారు అంటూ కన్నుగీటింది!! ఆ షాపు అతను మధ్య మధ్యలో కోకాకోలాలు, ఐస్క్రీములు తెప్పిస్తూ మా అమ్మాయికి ఓపికగా అడిగినవన్నీ చూపించాడు.

దాదాపు రెండుగంటల తర్వాత సెలెక్షన్ అంతా అయిపోగానే అమ్మయ్య అనుకుంటున్న నేను, బిల్లు రాయబోతున్న అతనితో ఇన్ని కొన్నాము, ఎంత డిస్కౌంట్ ఇస్తారో చెప్పండి అంటూ నిలదీసి అడుగుతున్న మా అమ్మాయిని చూసి గతుక్కుమన్నాను. ఇప్పటివరకు పెద్ద గొప్పగా పోజులు కొడుతూ అదుందా, ఇదుందా అని అడుగుతూ సెలెక్ట్ చేసుకొని చివరకు ఇప్పుడే పల్లెటూరునుంచి బస్తీకి వచ్చినవాళ్ళు బేరంచేసినట్టు బేరం ఆడుతుంటే నేను నమ్మలేకపోయాను. ఈ వినోదం అంతా తిలకిస్తున్న మావారు చాన్స్ వదులుకోకుండా ఎన్నోసార్లు బోలెడంత షాపింగు చేశావు, కానీ ఇలా బేరం ఆడావా, చూసి నేర్చుకో అంటూ జోక్ విసిరారు నామీద. మావారు అన్నదీ నిజమే. ఎన్నోసార్లు బోలెడంత షాపింగ్ చేసాము. ప్రతిసారి నాకు నచ్చినవి ఎంచుకోవడం, వెంటనే మావారు అణాపైసలతో సహా డబ్బు ఇచ్చేయడమేగాని, ఇలా ధైర్యంగా ఎప్పుడూ బేరం ఆడలేదు మేము ఇద్దరము. మాతో కారుదాకా వచ్చిన షాపు అతను మావైపుకూడా చూడకుండా మా అమ్మాయితో మేడమ్‌గారు (మా అమ్మాయికి అప్పుడు పన్నెండేళ్లు) మళ్ళీ తప్పకుండా మా షాప్‌కు రావాలి అంటూ తన బిజినెస్ కార్డ్ తీసి ఇచ్చాడు!!! తర్వాత మేము అదేమిటి అలా మొహమాటంలేకుండా అడిగేశావు అంటే,

మీకు ఏమీ తెలియదు, దట్ ఈజ్ వాట్ ఎవ్వరిబడీ డస్, ఐ హాడ్ సో మచ్ ఫన్! అంటూ తేలికగా కొట్టేసింది.

నాకు మొదటినుంచి సినిమాలు అంటే ఆసక్తిలేదు. అందులో ఇక్కడికివచ్చాక వున్న కాస్త ఇంటరెస్ట్ కూడా పోయింది. పైగా ఇప్పుడు ఆక్ట్ చేసే వాళ్ళెవ్వరూ నాకు తెలియకపోవడంతో క్రొత్త సినిమా చూడటం అంటే సరదాలేకపోగా మూడుగంటలు సినిమాలో కూర్చోవడమంటే తలనెప్పి వస్తుంది. అందుకే సినిమాకు వెళ్ళడం అంటే మహా సరదాపడే మా చెల్లెలు నన్ను చూసి విసుక్కుంటుంది. కానీ ఈ విషయంలో మా అమ్మాయి, మా చెల్లెలు మంచి జోడీ. ఎందుకంటే ఇండియా వెళ్తే వున్న లాభాల్లో సినిమాలు చూడటం ఒకటి అని అనుకునేరకం కనుక! ఒకసారి ఇద్దరూ కలిసి చెప్పినా వినకుండా మంఛి ఎండలో మ్యాటినీ సినిమాకు వెళ్ళివచ్చారు. సరే ఏదో ఎండనపడి వెళ్ళారని జాలిపడి రాగానే టిఫెను, జ్యూసులు పట్టుకొని వెళ్ళాను. వాళ్ళల్లో వాళ్ళు ఒకటే నవ్వుకుంటూ మా కడుపులు నిండుగా ఉన్నాయి వద్దంటే వద్దన్నారు. కాసేపు అయ్యాక మా చెల్లెలు నా దగ్గరకు వచ్చి అక్కా! నువ్వురాలేదు కాని నేను, జ్యోతి భలే ఎంజాయ్ చేసాము అంది. ఏమిటి సినిమా అంత బాగుందా అని అడిగాను. పక్కనే ఉన్న మా అమ్మాయి వెంటనే ఛండాలంగా వుంది అని ఠపీమని సమాధానం చెప్పింది. నేను వూరుకోక అంత బాగాలేకపోతే మరి ఎంజాయ్ చేసామని చెపుతారేం అన్నా. దానికి వెంటనే మళ్ళీ మా అమ్మాయి సినిమాకోసం ఎవరు వెళ్ళారు, అక్కడ అమ్మే ఉల్లిపాయ సమోసాలు చాలా బావుంటాయని తెలిసి పిన్నీ, నేను వెళ్లాం అంది. నిజంగానే భలే వున్నాయి మామ్ అంటూ నాప్ కొట్టడానికి వెళ్ళింది! ఇంక మా చెల్లెలు నువ్వు ఇక్కడ పుట్టి పెరిగినదానివి సినిమాకు రమ్మంటే రావు, జ్యోతి చూడు అమెరికాలో పుట్టిపెరుగుతున్నా సినిమాకు చక్కగా రావడమేకాదు 'చెత్త తెలుగు సినిమా' ఎలా ఎంజాయ్ చెయ్యాలో కూడా తెలుసు, చూసి నేర్చుకో అని వత్తి పలుకుతూ మా అమ్మాయి రాగానే కన్ను కొట్టి (అసలు దానికి తనే నేర్పిందిలెండి!) బుజాన వేసుకొని బాత్‌రూమ్ లోకి జారుకుంది!!

ఇంకొకసారి ఇండియా వెళ్లినప్పుడు మా దూరపుబంధువుల ఇంట్లో ఏదో పూజ వుంటే అందరం వెళ్ళాం. మామూలుగా శ్రద్ధగా చూసే అలవాటున్నా అక్కడ అనుకోకుండా ఎన్నో ఏళ్ళ తర్వాత వరుసకు అత్తయ్యకూతురు నా చిన్ననాటి స్నేహితురాలు కనిపించడంతో ఇద్దరం పక్కకు వెళ్లి కబుర్లు చెప్పుకున్నాం. సరే మావారు పాపం ఆ చిన్నరూములో ఉక్కపోతకు తట్టుకోలేక పడుతున్న అవస్థచూసు వాళ్ళ అబ్బాయి పక్కగదిలోకి తీసుకెళ్ళాడు. ఆ తర్వాత మా నాన్నగారు మా అమ్మాయి కదలకుండా ఎంతో శ్రద్ధగా కూర్చోని చూసినవైనం చాలా గర్వంగా అందరితో చెప్పుకోవడం మొదలుపెట్టారు.

అసలు మా అమ్మాయేకాదు, చూస్తున్నాంగా, మన పిల్లలందరు ఇక్కడ మనల్ని ముప్పతిప్పలు పెట్టి మూడు చెరువుల నీళ్ళు తాగిస్తారా! కానీ, వీళ్ళకు అక్కడకు వెళ్ళేసరికి ఎక్కడలేని బుద్ధిమంతితనం వస్తుంది. అక్కడ మనవాళ్ళందరినీ చక్కగా మంచి చేసుకుంటారు. వీళ్లు పలికే చిలకపలుకులకి మన పెద్దవాళ్ళు మహా మురిసిపోయి మన పిల్లలమీద ఈగవాలనివ్వరు. పొరపాటున వాళ్ళ గురించి కంప్లైన్ చేసామా, మన బాధ అర్థంచేసుకునేది పోయి, తప్పు మనదే అన్నట్టు ఎదురు మనకే చీవాట్లేస్తుంటారు. రెంటికీ చెడ్డ రేవడు అంటే మనమేనేమో! మీరేమంటారు!!!!

**(P.S. My only interest in writing this article is to express my opinion and observation that our younger generation are much more honest, accommodative and practical than we are and they raise to the occasion when needed.... Syamala)**

## నీతి పద్యములు

(సుప్రసన్నమాట శతకమునుండి)

బాల్యమందు కష్టపడిన వాని భవిత
స్వర్ణపథము వోలె సాగు చుండు
కష్టపడని మనిషి కష్టాలపాలౌను
వెన్నరీతి! సుప్రసన్న మాట!

అందమైన వ్రాతనలవర్చుకున్నచో
ముత్యములను బోలి ముదము గూర్చు
మనిషి మనసు దెలుపు మంచి దస్తూరియే
వెన్నరీతి! సుప్రసన్న మాట!

శ్రద్ధ గలిగియున్న సాధించునెద్దాని
శ్రద్ధలేని పనులు సమసిపోవు
విద్యయందు శ్రద్ధ విజ్ఞానమును గూర్చు
వెన్నరీతి! సుప్రసన్న మాట!

తనువు, మనసులకును తగిన వ్యాయామము
నిచ్చి భద్రపరచు మెల్లవేళ
పుస్తకములు చదువ మస్తకమలరారు
వెన్నరీతి! సుప్రసన్న మాట!

తోటివారినెపుడు తోబుట్టువులవలె
చూచువాడు జగతి శూరుడౌను
వైరమున్న మనిషి విజ్ఞత విడనాడు
వెన్నరీతి! సుప్రసన్న మాట!

నేను, నాదియనెడు నీచభావము వీడి
పరుల కొరకు కొంత పాటుపడుము
తరువులేరు లెల్ల పరులకుపకరించు
వెన్నరీతి! సుప్రసన్న మాట!

-శేషం సుప్రసన్నాచార్యులు
**Karimnagar, AP**

## జన్మభూమి

ఇది మా 'నవ' జీవన వేదం
కదిలే జనసైన్య నినాదం
శ్రమదానమే ప్రమోదం
విజయాంధ్రమా ! నమామి !
జన్మభూమి ! జన్మభూమి !

క్రమశిక్షణ దారి ప్రయాణం
శిఖరాలను చేరుట గమ్యం
దృఢదీక్ష మా ప్రమాణం
సహకారమే విధానం

అసమానత లేని సమాజం
ప్రజలందరి భాగస్వామ్యం
సమభావమే ప్రధానం
జననీ ! నమో నమామి !
జన్మభూమి ! జన్మభూమి !

ప్రతి ఊరు మరో నవ లోకం
ప్రగతీ పరిశుభ్ర పతాకం
హృదయాల పూలహారం
కృషి పూల లోని దారం.

ఇది 'మా నవ' జీవన గీతం
కదలిఏ జనసైక్య నినాదం
శ్రమదానమే ప్రమోదం
ప్రణమామి ! అంధ్రభూమి !
జన్మభూమి ! జన్మభూమి !

- దూసి ధర్మారావు
**Srikakulam, AP**

''అభిప్రాయాన్ని చప్పడానికి నీరసులు వణుకుతారు. తెలివి తక్కువ వారు దాన్ని వ్యతిరేకిస్తారు. బుద్ధిమంతులు విషయ నిర్ణయం చేస్తారు. చతురులు దాని గమనాన్ని నిర్దేశిస్తారు.''

- మదాం జిన్నెరోలండ్

''పక్షులు ఎగరగలగడానికి, మనం ఎగరలేక పోవడానికి కారణం వాటికి విశ్వాసబలం ఉండటమే. విశ్వాసబలం రెక్కలిస్తుంది .''

- జె.ఎం. బ్యారీ( దిలిటిల్ వైట్ బర్డ్)

# రాజా-లక్ష్మీ ఫౌండేషన్ పురస్కారాలు - 2001

నివేదిక: దూసి ధర్మారావు

ఒక సుమూహూర్తంలో 1979లో ప్రారంభమైన ఒక మంచిపని, ఒక జాతిసాంప్రదాయంగా రూపుదిద్దుకుని, పాతికేళ్ళపాటు సంస్కృతీవాహినిగా ప్రవహిస్తూ, సంపదగా క్రొత్తతరం అందిపుచ్చుకున్న మహోజ్జ్వలచరిత్ర శ్రీ రాజా-లక్ష్మీ ఫౌండేషన్. వజ్రసంకల్పం, దృఢదీక్ష, మానవవిలువలపట్ల సమున్నతమైన అంకితభావం, కలగలిసిన నిరంతర సంస్కృతీయజ్ఞం శ్రీ రాజా-లక్ష్మీ ఫౌండేషన్.

ఈ ఏడు శ్రీ రా.ల పురస్కారాలు ఎవరికిస్తున్నారు? ఆగష్టు 15వ తేదీ వార్తాపత్రికలు చూడండి. ఆరోజు సంస్థ చరిత్రలో అర్థమైనరోజు. ఫౌండేషన్ పేరుతో ఉత్తర అర్ధభాగం పుట్టినరోజు. ఆమె షష్టిపూర్తి జ్ఞాపికగా వైదిక సంస్కృతికి నిలువెత్తు ధ్వజస్తంభంలాంటి 'లక్ష్మీ-రాజా' వైదికపురస్కారం పుట్టినరోజు. గత రెండు ప్రదానోత్సవ సభలలో ఎంత వెతికినా కనిపించని నిండైనరూపం. ఆ కుటుంబంతోపాటు ఆ ఇంటికి వెళ్ళే అందరికీ ఆప్యాయాన్నీ చిరునవ్వుతో పంచిపెట్టే ఇంటిదీపం. ఆ రూపం మనమధ్య లేకపోవచ్చు. ఆ దీపం ఫౌండేషన్ పేరులో వెలుగుతూనే వుంది. అందరికీ వెలుగులు పంచుతూనే ఉంది.

ఎప్పటిలాగే నవంబరు 19, 2001 సంవత్సరంలోనూ వచ్చింది. ఆరోజు ఫౌండేషన్ పేరులో పూర్వార్థం పుట్టినరోజు. శ్రీ రాజా-లక్ష్మీ సంప్రదాయాన్ని, సంస్కృతీసంపదని రాజాగారి తరువాతితరం అందిపుచ్చుకుంది. అదే సంకల్పం, అదే దీక్ష. గత సంవత్సరం వరకూ రాజా ఏ ఔన్నత్యంతో ఈ యజ్ఞం నిర్వహించారో, ఆ ఆకాంక్షలకు ఏమీ లోటురాకుండా క్రొత్తతరం నడుం బిగించింది. శ్రీ రాజా-లక్ష్మీ వారసులు, వేంకటరావు, కృష్ణారావు, శారద, కాంతామణి, సుబ్బలక్ష్మి, ఉమలతో పాటు మూడోతరానికి చెందిన యుగేష్, రాజేష్, పావని, ధారణి, రోహిణీలక్ష్మి అందరూ లేచి నిలబడ్డారు. ఒక మహోన్నతమైన ఆశయాన్ని అంకితభావంతో కొనసాగించడానికి సిద్ధపడ్డారు.

ఆగష్టు 15, 2001. లక్ష కంటి ఆపరేషన్లు చేసి ఆ చూపులలో వెలుగు ప్రసరించిన డా. జి. వేంకటస్వామిగారికి 2001 శ్రీ రా.ల. పురస్కారం. అన్ని పేపర్లూ ప్రకటించాయి. ''శభాష్! ఎంత గొప్పనిర్ణయం!'' అభిమానులంతా ఆనందించి 'మీరు సూచించారా?' అనడగగా రాజాగారు 'నాకేమీ సంబంధం? వాళ్ళకి అప్పగించాను. పిల్లలే చూస్తున్నారు.' అన్నారు.

నవంబరు 19, 2001. చెన్నైలో శ్రీ రా.ల. పురస్కార ప్రదానోత్సవం. ఫౌండేషన్‌కి ఆప్తమిత్రులు శ్రీ వడుగూరి రామారావు (బాటా) విఘ్నేశ్వరప్రార్థన చేసారు. ముఖ్యఅతిథి క్రొత్తతరం జ్యోతిని వెలిగించారు. గోదావరీతీరఘనాపాఠీలు సంప్రదాయసిద్ధమైన ఘనస్వస్తి పలికారు. నిర్మలంగా, రాజా మనసంత నిరాడంబరంగా ఆహ్వానవాక్యాలు పలుకుతూ చి. యుగేష్ (మనుమడు) క్రొత్తతరం గొంతు వినిపించారు.

సభకు అధ్యక్షతవహించిన హైకోర్టున్యాయమూర్తి శ్రీ ఇంటి వేంకటనారాయణ 'Ramanaiah Raja is unique. He is a self-made man every inch. Culture is in his blood. He became a cultural czar. It is a great pleasure for me to be associated with this unique organization' అంటూ country church yard Thomas Elzies ప్రఖ్యాత సూక్తిని వివరించి ఫౌండేషన్ ను ఆశీర్వదించారు. చెన్నై హైకోర్టున్యాయమూర్తి జస్టిస్ సుభాషణ్ రెడ్డిగారు సుభాషణం చేసి సభను అలరించారు. 'అరుదైన మంచిమనసున్నవారిలో రాజాగారొకరు. వివిధరంగాలలో ఆరితేరినవారిని నియమం తప్పకుండా సన్మానిస్తూ ఉండడం చాలా గొప్పవిషయం. ఈ సంవత్సరం శ్రీ రా.ల. పురస్కారగ్రహీత డా. గోవిందప్ప వేంకటస్వామి. వారు డా. జీ.వి. గా ప్రసిద్ధులు. తిరునల్వేలిలో జన్మించి, ఆర్మీలో వైద్యునిగా పనిచేసి మనదేశం వచ్చి లక్షలమందికి కంటి ఆపరేషన్లు చేయడం చాలా గొప్పవిషయం. ఈ చరిత్రాత్మకమైన సభలో పాల్గొనడం నేను గొప్పగా భావిస్తున్నాను. ప్రపంచంలోనే ఆయన గొప్ప నేత్రవైద్యుడు. మనమధ్యలో మహా మహామనీషి ఉన్నారు. ఆయన బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి ఆంజనేయులుగారు. వారూ, వారి కుటుంబమూ వైదికసంస్కృతికి చేసిన సేవ అపారమైనది' అని తమ ముఖ్యఅతిథి ప్రసంగంచేసారు.

స్వర్గీయ శ్రీ మతి మహాలక్ష్మిగారి షష్టిపూర్తి జ్ఞాపికగా ప్రారంభించబడిన 2001 శ్రీ లక్ష్మీ-రాజా వైదికపురస్కారం, వేదకోవిద, వేదవాచస్పతి, ద్వివేది బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి ఆంజనేయులుగారికి అందించబడింది. ప్రశంసాపత్రం శ్రీ ఏ. రామకృష్ణశాస్త్రిగారు చదివారు. శ్రీ రా.ల. పురస్కారం పదిహేను రూపాయిలూ, యు.ఎస్.ఏ కు చెందిన, Dr. M.D.N. Rao 'MAN-MAP' Award పదివేలరూపాయిలు మొత్తం 25,000 రూపాయలు శ్రీ వి. వేంకటనారాయణ బహూకరించారు. వైదికపఠనపాఠన సమ్రాట్, కృష్ణయజుర్వేదఘనాపాఠి బ్రహ్మశ్రీ గుళ్ళపల్లి ఆంజనేయులుగారు మాట్లాడుతూ, 'నాలోని సామాన్యగుణాలనే అధికంగా భావించి వేదవిద్యాపరిరక్షణసంకల్పంతో రాజాచేసిన సన్మానానికి కృతజ్ఞుణ్ణి' అన్నారు.

డా. గోవిందప్ప వేంకటస్వామిగారికి శ్రీ రాజాలక్ష్మి పురస్కారం లక్షరూపాయలు, పూలదండ, పొన్నాడై, ప్రశంసాపత్రం ముఖ్యఅతిథి సుభాషణ రెడ్డి అందించారు. సన్మానపత్రం రాజా మనుమరాలు, కుమారి రోహిణీలక్ష్మి ప్రశంసనీయంగా చదివారు. ఈమె రాజాకుమార్తె మద్రాసు అపోలోలో ప్రఖ్యాత నేత్రవైద్యురాలు డా. కాంతామణి కుమార్తె.

న్యూజెర్సీ తెలుగుకళాసమితి వఆరి డా. కేవిరావు-డా.జ్యోతిరావు పురస్కారం 2500 డాలర్లు స్వీకరించడానికి అమెరికా సందర్శించమని, ఆసంస్థప్రతినిధి ఆప్తబంధు డా. దీనబందు డా. వేంకటస్వామిగారిని ఆహ్వానించారు. ఖండాతరాలలో తమ సాహిత్యాభిమానంతో ఆ ఖండంగా 'తెలుగుజ్యోతు' లను వెలిగిస్తూ, తానావారికి సురభి పరిమళాలు ప్రసరించిన డా. కిడాంబి రఘునాథ్, ఆయన అర్ధభాగం శ్రీ మతి ప్రభల సౌజన్యంతో డా. వేంకటస్వామిగారికి అమెరికా రౌండ్‌ట్రిప్ టికెట్ సమకూరుస్తారు.

డా. వేంకటస్వామి కృతజ్ఞతావాక్యాలు చెప్పారు. "I am very thankful for this prestigious award" అన్నారు. ప్రపంచ ఆరోగ్యలేఖమీద భారతదేశం 130వస్థానంలో ఉందనీ, అందరూ కష్టించి పనిచేస్తే "Andhra is like Germany" అని వివరించారు. నోబుల్ బహుమతి గ్రహీత డా. అమర్త్యసేన్ ను quote చేస్తూ "Institution building has become priority now" అని అన్నారు.

చమత్కారప్రసంగచణులు డా. పప్పు వేణుగోపాలరావుగారు గత పాతికేళ్ళుగా శ్రీ రా.ల. ఫౌండేషన్ చరిత్రతో పెనవేసుకుపోయి, తన సహకారవేణుగానం వినిపిస్తున్న సాహితీగోపాలరావుగారు ఆయన. 'రాజా ఏపాటి వ్యాపారవేత్తో నాకు తెలియదు. కానీ గొప్పమిత్రుడు. తనకు తెలియనివి తెలియదని తెలిసినవాడు. ఆయన స్నేహంకోసం స్నేహంచేసే స్నేహితుడు. చెవులదగ్గర వెంట్రుకలు పండి దశరథుడితో చెప్పాయట.

అప్పుడు శ్రీ రాముడికి రాజ్యం అప్పగించాడాయన. అలాగే ఈ మధ్య రాజాగారు 75వ ఏయ శ్రీ రా.ల. నిర్వహణబాధ్యతలను తమ తరువాతి తరం వారికి అప్పగించారు.' అని తమ సహజధోరణిలో మాటాడి అవార్డుగ్రహీతల ఔన్నత్యాన్ని వివరించారు.

సేలం చేంబర్ ఆఫ్ కామర్స్ ప్రెసిడెంట్ శ్రీ సత్యనారాయణ డా. వేంకటస్వామిగారి గురించి మాటాడుతూ 'ధర్మక్షేత్ర కురుక్షేత్ర శ్లోకం చదివి తనకు యుద్ధవివరాలు తెలుపమంటున్న ధృతరాష్ట్రునితో సంజయుడు "Why don't you got to Madurai Aravind Hospital established by Dr. G.V. and get your eye sight?" అని చమత్కరించాడని వివరించారు.

Centre for Molecular Biology Deputy Director డా. సి.హెచ్. మోహనరావు కన్ను నిర్మాణం, అది పనిచేసే విధానం వివరించారు. పట్టణాలకంటే పల్లెల్లోనూ, పురుషులకంటే స్త్రీ లలోనూ, ధనికులకంటే బీదలలోనూ ఎక్కువగా ఉన్న అంధత్వం గురించి వివరించారు. గత పాతికేళ్ళలో సగటున నిముషానికొక కాటరాక్ట్ ఆపరేషన్ చేసిన డా. వేంకటస్వామి గారికి దీర్ఘాయురారోగ్యాలను ఆకాంక్షించారు.

Living legend డా. వేంకటస్వామిగారి సత్కారసభలో పాలుపంచుకునే భాగ్యం కలిగినందుకు సంతోషిస్తూ, తమ Eye Reserach Foundaiton కు రాజా అందించిన ప్రేరణ, సహకారం గురించి,మద్రాసు Eye Reserach Foundaiton డైరెక్టర్ డా. బాబూరాజేంద్రన్ వివరించారు. డా. జీ.వి. అందుకున్న All India Ophthalmology Society వారి lifetime achievement award, American Academy of Opthamology Conference వారి పురస్కారం చూసిన తరువాత "We are proud we are Indians" అనిపించిందాయనకు. ` Nothing is more simple than greatness. Indeed to be single is great. Aravind eye care empire on which the sun will never set. Prof. G.V. will be the king of that empire." అని అభినందించారు.

మనుమడు చి. రాజేష్ వందనసమర్పణ చేసిన ఈ సభను ఆకాశవాణి అనౌన్సర్ శ్రీ రాంభట్ల నృసింహశర్మ వ్యాఖ్యాతగా నిర్వహించారు. ●

**LOVE IS BLUE**

My hopes reach the peaks
of the far blue mountains which
kiss the azure sky.
The sky holds many moments of gladness.
The shine on your face reflects this
gladness.
Behold those twinkling blue eyes -
First hope, then liking
And then love, infatuation and
Finally intoxication -
As I pour the blue wine upto the brim,
the surf matches that of the blue sea -
Raises waves of blue which tend to
drown me full with your love.
Behold your blue gown
amid the blue lights.
As you draw near me, blue thoughts endear,
deeper than the blue mountains, the blue sky
and the blue sea.
My heart whispers 'Love is blue'.

by Bulusu Lakshman,
Edison, NJ.

## సంక్రాంతి పండుగ

చక్కగా వచ్చింది సంక్రాంతి
ముదముగా తెచ్చింది సుఖశాంతి
సంబరమిచ్చే పండుగ
ఆంధ్రులందరికీ పెద్దపండుగ.

ఖగోళమండలి రవి గమనం
మకరరేఖ చేరిన సమయం
అదియే మకరసంక్రమణం
సంక్రాంతే ఆ సంక్రమణం.

కళ్లాపు జల్లిన వీధులలో
రంగవల్లుల కళాకేళిలో
ముద్దులైన మగువలలో
ఆనందం వారి మనస్సుల్లో!

గొబ్బి తట్టే పల్లెపడుచులు
ముగ్గులేసే మంచి ముదితలు
రంగురంగుల బొమ్మలకొలువులు
కళకళలాడే మన యిళ్ళు.

జంగమయ్య శంఖానాదాలు
హరిదాసు పాడే తత్వాలు
గంగిరెద్దుల తలయూపులు
సంబరమైన సంక్రాంతికి వన్నెలు

పిన్నలందరికీ భోగి పండుగ
పెద్దలందరికీ సంక్రాంతి పండుగ
కర్షకులకి కనుమ పండుగ
ముచ్చటైన మూన్నాళ్ళ పండుగ

ఎఱ్ఱనైన రేగిపళ్ళు
మా బుజ్జికి భోగిపళ్ళు
ఆ బేరిలో బోసినోరు
నోరూరించే రేగుపళ్ళు.

చిన్నారులాడే ప్లే డో యే
మారాయిగా మాకు గొబ్బిళ్లు
ఫామిలీరూమ్‌లో ఫైర్‌ప్లేస్
మాకందరికీ భోగిమంట.

ఇంటికి చేరిన పంటలు
వంటింట్లోని ఘుమఘుమలు
గోవుల మెడలో చిరుగంటలు
తెచ్చాయి శాంతి సౌభాగ్యాలు

ఇంటికొచ్చే కొత్తల్లుళ్ళు
గగనంలో గాలిపటాలు
ఊరిబైట కోడిపందాలు
సంక్రాంతి ఆనవాయితీలు

చక్కగా వచ్చింది సంక్రాంతి
ముదముతో తెచ్చింది సుఖశాంతి
సంబరమిచ్చే పండుగ
ఆంధ్రులందరికీ పెద్దపండుగ

-- సుదర్శన్ రాజ్
**Toronto, Canada**

(సంక్రాంతి సంచికు ఆలస్యంగా చేరినా చక్కని ఈ గేయాన్ని ప్రచురిస్తున్నాం.)



**"If practice makes perfect, and nobody's perfect, doesn't that mean nobody practices?"**

# జానపద సాహిత్య విజ్ఞానం

- సత్యవాడ (ఓగేటి) ఇందిరాదేవి, **Hyderabad, AP**

ప్రపంచమంతా ప్రస్తుతం మూలాల అన్వేషణలో తలమునకలవుతున్నది. వేల ఏళ్ళ లక్షల ఏళ్ళ కిందటి వ్రేళ్ళు (Roots) ఎక్కడి నించి బయల్దేరాయి. ఎక్కడి దాకా విస్తరించాయి. ఇంత సుదీర్ఘకాలంలో ఎలా పరిణతి చెందాయి. తెలుసుకోవాలన్న తపన బయలుదేరింది. అందరిలో పురాతనమైన ఆటలు అలవాట్లూ పాటలూ, భావాలూ, నియమాలూ, ఆప్యాయతలూ, ఇవేకాక శాబ్దికేతరమైన సమస్త వారసత్వమూ - జానపద సాహిత్యమే.

సహజత్వం లోపించి కృతకంగా యాంత్రికంగా స్వార్థంగా అయోమయంగా కొట్టుమిట్టాడుతున్న నేటి నవీన నాగరిక మానవజాతికి - ప్రాచీన జానపద సాహిత్యం వరప్రసాదంలాంటిదనడంలో అతిశయోక్తి లేదు.

అసలు నేటి జనపదాలు (గ్రామాలు) జనపదాలుగా వుంటున్నాయా, పట్టణీకరణ, పారిశ్రామికీకరణ కలిసి వాటిని తమ ఉక్కు చేతులతో చుట్టేసి ఊపిరాడనీయటం లేదుగదా.

పూర్వులు ఉప్పుతో దిష్టి తీసేవారు. మొన్న మొన్నటి నాగరికులు అంతా చాదస్తం అని నవ్వేవాళ్ళు. కానీ ప్రాణిక్ హీలింగ్‌లాంటి చికిత్సా పద్ధతుల్లో ఉప్పు అనారోగ్యాన్ని పోగొడుతుందనేది ఋజువవుతుంది. పసుపు, కుంకుమలకోసం పది ఆమడలు పోవాలని భావించారు పూర్వాంధ్రులు. కుహనావిలువలతో పరాయి పాలన బరువుతో క్రుంగిన కొన్ని శతాబ్దాల్లో ఇలాంటి చాలా సంగతుల్ని మూఢాచారాలుగా భావించి నిర్లక్ష్యం చేశాము. ఇప్పుడు మళ్ళీ పసుపు అత్యంత విలువైన పదార్థంగా గుర్తింపు పొందుతోంది. యాంటీబయాటిక్‌గానే కాక సౌందర్య సాధనంగానూ చాలా విలువైనదిగా గుర్తిస్తున్నారు. నిజమైన మూఢాచారాలుంటే పాతవాటిని తప్పక పరిష్కరించవలసిందే - పాత ఒప్పులుంటే వాటిని మళ్ళీ అందిపుచ్చుకుంటూ పాతతప్పులుంటే వాటిని చక్కదిద్దుకుంటూ మనిషి పురోగమించాల్సిందే. అందుకు జానపద సాహిత్యం అత్యంతావశ్యకం - కోతిని ఆడించడం, కోడి పందేలూ అన్నీ జానపద సాహిత్యాలే.

శ్రామిక గేయాలు జానపద సాహిత్యానికి పట్టుగొమ్మలు. చేసేపనికి అనువైన లయలో వుంటాయి ఈ గేయాలు. శ్రమతెలియకుండా శ్రామికులంతా కలిసి ఒక విధమైన వూపుతో పాడేవే శ్రామిక గేయాలు - అతివేల శృంగారమూ, కరుణరసమూ, హాస్యమూ కూడా ఈ సామూహిక గేయాల్లో వ్యక్తమౌతుంటుంది.

మొత్తమ్మీద జానపద సాహిత్యం సామాన్య మానవులమీద, శ్రామిక జనం మీద, వృత్తి విద్యలమీద - తన సంప్రదాయ సౌరభాలు వెదజల్లుతూంటుంది. స్వచ్ఛమైన ఆత్మీయతకీ, గాఢమైన అనురాగానికీ నిష్కల్మష్మమైన చిత్తవృత్తికీ అద్దం పడుతుంది. మనిషిలోని మానవత్వం మరీ మసిబారుతున్నపుడు తన సహస్రకిరణాలతో వెలుగును ప్రసరిస్తుంది. అనుభూతులకీ, ప్రాకృతిక ఆనందానికీ చందమామగా భాసించి చల్లని వెన్నెలవలె వ్యాపిస్తుంది - గర్వకారణమైన జాతివారసత్వ సంపద నశించి పోకుండా వుండడానికి దేశస్థులు తప్పకుండా కృషి చెయ్యాలి.

అందుకే పెద్దలంతా - పండితులంతా జానపద సాహిత్యాన్ని ప్రముఖంగా గుర్తిస్తున్నారు. మా తెలుగుతల్లికి మల్లెపూదండ ఈ గేయాలూ, పాటలూ, పదాలూ సర్వకాలం వర్ధిల్లగలవు.

జానపద సాహిత్యం ప్రాచీన చరిత్రకి సూచిక. ఈ జానపదం ఎన్నో రూపాల్లో అభివ్యక్తమవుతుంది. నరశాస్త్రం (యాంత్రోపాలజీ), నరవర్గ చరిత్ర (ఎథ్నోగ్రఫీ) నరజాతి విశ్లేషణ (యథ్నాలజీ) మొదలైన అనేక జానపద విభాగాలు మానవుడి మూలాల్ని నిర్దేశించటంలో తోడ్పడతాయి. మానవ పరిణామ క్రమాన్ని వివరిస్తాయి.

పరమ పురాతనములైన వేదాల్లో వీరగాథలు ఉన్నాయి. జానపద. సాహిత్యం వ్యక్తి ఒక్కడే ఆనందించేటట్లు చేయదు. సామూహిక రసానందం కలిగిస్తుంది. సాహిత్యోద్దేశం ప్రధానంగా నీతి సంరక్షణ. దేశీయ వ్యక్తి నామాలు. తిట్లు, ఒట్లు, అన్నీ జానపదాలే. కనీసం రెండువేల ఏళ్ళకి పూర్వమే జానపద సాహిత్యం వర్ధిల్లి వుంటుంది. సాధారణంగా ఈ పాటల కాలం తెలియదు. అత్యంత సహజమైన శైలి ఉంటుంది. ఆశువుగా ఉన్న రచన. సామూహిక ప్రచారంగా కూడా ఉపయుక్తమౌతుంది. ఈ సాహిత్యం ఆత్మాశ్రయ ధోరణితో కూడా అభివ్యక్తమౌతుంది. పునస్సృష్టి చేయగలదు. ఈ సాహిత్యం చేతనా సుప్త చేతన అచేతనత్వాల్లోంచి ఉద్భవించింది. భావోద్వేగం దైనందిన జీవితంలోని ముఖ్య సన్నివేశాలు, పిల్లల పాటలు, మత గీతాలూ. మరణగీతాలూ, ప్రజాగీతాలూ ఈ సాహిత్యంలోనుంచి సహజసిద్ధంగా విస్తరించాయి.

మన హరికథని కూడా ఫోక్‌లోర్ అంటారు. అమెరికన్లు, ఈ సాహిత్యం నిరక్షరాస్య కర్షక విజ్ఞాన కారకం. ప్రదేశాలవల్ల, జాతివల్ల, వృత్తివల్ల జానపద కవితారీతి మారిపోతుంది. కుటుంబ విజ్ఞానాన్ని విడివిడిగా బోధిస్తుంది. కులం, రాష్ట్రం. దేశం - వీటిల్లో ఫోక్‌లోర్ విభిన్నంగా వ్యక్తమౌతుంది.

నవ్వొచ్చే మానవనాగరిక జీవన జానపద వ్యక్తీకరణ ఏమిటంటే -- కంప్యూటర్‌కి కొబ్బరికాయ కొట్టటం, కొత్తకారు కింద నిమ్మకాయలు పెట్టటం మొదలైనవి.

కానీ ముఖ్యంగా జానపదం గ్రామసీమల్లో అంతర్భాగం. అదే జనప్రియ. సాంప్రదాయనిధి. సంస్కృతీ సర్వస్వం.

పాకకళ, పాట, ముగ్గు, గుమ్మానికి పసుపు కుంకుమలు అలంకరించటం, పూజలు, దొడ్లో తులసి మొక్క - ఇలా ఎన్నో ఎన్నో జానపద రూపాలు. శాబ్దికేతరమైన కళలు.

పొడుపు కథలు, పశువైద్యం, వంటావార్పు (పొయ్యిఅలికి ప్రతిరోజూ ముగ్గుపెట్టటం) సామెతలు, ఆచారాలు, నమ్మకాలు, పండుగలు, ఉత్సవాలు. వినోదాలు, క్రీడలు, ఇవన్నీ జానపద ప్రతిరూపాలే. మెటీరియల్ కల్చర్ వుండదు. హస్తకళలు, వాస్తుశిల్పం, వస్త్రధారణ, జానపద నృత్యాలు, సంగీతం. నాటకం, ఇవన్నీ కూడా జానపద సాహిత్యాంతర్భాగాలే.

ఒక్కొక్క జానపద ప్రక్రియకీ ఒక్కొక్క పరమమైన ప్రయోజనం వుంటుంది. కుటుంబగేయాలకి స్త్రీలే అధికారులు. శ్రామిక స్త్రీలలోనించీ, మధ్యతరగతి మహిళలోనించి పుడతాయి. ఈ గేయాలు - ప్రకృతితో ఖచ్చితంగా ముడిపడి వుంటాయి - ప్రస్తుతకాలంలో మనం మర్చిపోతున్న మర్చిపోయిన సంప్రదాయ సంస్కృతులు ఈ గేయాల్లో నిండి వుంటాయి. అందుకే వాటిని పరిరక్షించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

"చిక్కుడుపువ్వెరుపు
రక్కెసపండెరుపు
తానెరుపు అమ్మాయి
తనవారిలోన"

"నూనె ముంతలమీద నురగల్లు ఏవి ? ఇరుగుపొరుగుల మీద ఓచేడెలార. అత్తగారి ఆజ్ఞ చిత్తగించండి. పెత్తనంలాగేస్తె పేచీలు పోను - ఇలా వుంటుంది స్త్రీ సాహిత్యం.

బాలగేయాలు మనం ఇంకా అక్కడక్కడా వింటున్నాం. చెమ్మచెక్క, కాళ్ళగజ్జె మొదలైనవి ఎన్నో ఎన్నెన్నో - మధురాతిమధురమైనవి లాలిపాటలు.

కథాగేయాలు చాలా విస్తారమైనవి. వీరగేయాలు కొంత పక్షపాతంతో కూడుకున్నవి. పారమార్థికగేయాలు, తాత్విక మార్మికగేయాలు భిక్షుక గాయకుల్ని ఆశ్రయించుకుని వుంటాయి.

కొయ్య తుపాకీదొర (పెంటలదొర), తోలుబొమ్మలాట - ఇవీ జానపదకళా

రూపాలే. పిచ్చుకుంట్లూ, వీరముష్టులూ, తరతరాలుగా వీరుల గాథలు గానం చేస్తూ రికార్డ్ కీపర్స్‌గా వుంటున్నారు. ప్రస్తుతం జానపదకళలన్నిటికీ ఆదరం సన్నగిల్లింది. మళ్ళీ వాటిని పునరుద్ధరించగలిగితే జాతి తనదైన సంస్కృతిని పరిరక్షించుకోగలదు. పరమవిశిష్టమైన జానపద కళా స్వరూపాలైన వీధి భాగవతం, యక్షగానం వంటి వాటిని కూడా నిలుపుకోవాల్సిన అవసరం మనకి ఎంతైనా వున్నది. జానపదకరుణ గేయాల్ని విని కంటతడిపెట్టని మనిషి ఉండడంటే అతిశయోక్తికాదు.

ప్రేమగేయాలూ శృంగారగేయాలూ సరేసరి. అత్తమ్మ ! నీ కొడుకు సుక్కల్లో సందురుడు.

నాగుబాము నడకవాడూ
కందిరీగ నడుమువాడూ......
అని అమ్మాయి పాడితే --

నల్లా నల్లానిదాన, నడుము సన్ననిదాన
తళుకు సేపలమల్లే కులుకుసూపులదాన
అని అబ్బాయి అందుకుంటాడు.
ఆ సహజ స్నిగ్ధముగ్ధ ప్రణయ భావనకి జేజేలు.
హాస్యగేయాలు సంపూర్ణ హాస్యంతో వుంటాయి.
పోతివిగదే నా పొడుముకాయ .......

పొద్దున్నె లేచినాడు కాదరయ్యా
వాడు కాళ్ళు మొగము కడిగినాడు కాదరయ్యా
వాడు పంగ నామందిద్దినాడు కాదరయ్యా

ఇక పెళ్ళి పాటలు అసంఖ్యాకాలు -

పసుపుకొట్టటం, కొట్నాలు దంచటం, నలుగుపెట్టడం, అలంకరించడం, తలంబ్రాలు, అప్పగింతలు, పేర్లు చెప్పించడాలూ - ఇలాంటివన్నీ ఒక ఎత్తైతే అలక పాన్పు హడావుడి ఒక ఎత్తు. వియ్యాలవారి చమత్కారపు పాటలు సరేసరి.

విందు చేసినారు వియ్యాలవారు
పప్పువండలేదు చారుకాగలేదు
అరిటికాయ కూర అసలే వుడకలేదు.
నెయ్యి జారీపట్టుకు వియ్యపురాలొచ్చెను
చెప్పుకుంటే సిగ్గు చెయ్యి తడవలేదు -
అని మగ పెళ్ళివారు హాస్యంగా పాటలు పాడితే --
'పాచిపళ్ళ వియ్యపురాలికి పళ్ళేతోమరుగా --
అని ఆడపెళ్ళివారు పరిహాసాలు చేస్తారు.
అదంతా ఒక రసమయ లోకం.

మనుషుల మధ్య సంబంధాల్ని నిలిపే ప్రయత్నంలో ఒక భాగమే ఇది.

మృదు మధురమైన లాలిపాటలు తల్లీ బిడ్డల మధ్య అవిచ్ఛిన్న ప్రేమ ప్రవాహ స్వరూపంగా పరిఢవిల్లుతుంటాయి. ప్రతి తల్లికీ తన కొడుకు కృష్ణుడో, రాముడో, శివుడో అవుతాడు. కూతురు రుక్మిణో, సీతో, పార్వతో అయి తీరుతుంది. జానపదులు నూటికి 80 శాతం పాటల్లో దేవుడితో అభేదం అవుతారు. "లాలనుచు పాడరమ్మా ఈ బిడ్డ లక్ష్మీ విలాసుడమ్మా." వీధి నెందరు వున్న విసరదే గాలి రచ్చనెందరు వున్న రాదమ్మ వానా -- నా చిన్న అబ్బాయి వీధి నిలుచుంటే పొగడపూలాగాలి ముత్యాలవానా -- శ్రీ మహాలక్ష్మివై సృష్టిలో పుట్టి తామసపు రావణాసురు దర్పమణచీ.... పాపాయి చేతుల్లు పొట్లకాయల్లూ -- అమ్మణ్ణి కన్నుల్లు తమ్మిపువ్వుల్లూ.

మిగిలిన ప్రక్రియలన్నీ ఒక యెత్తు - జానపద స్త్రీ సాహిత్యమంతా ఒక యెత్తూను.

అమ్మాయిని ఉయ్యాల్లో వూపుతూ తల్లి ఇలా జోలపాట పాడుతుంది.

శ్రీమహాలక్ష్మివై సృష్టిలో వెలసీ

తామసపు రావణాసురు దర్పమణచీ .... అంటూ సాక్షాత్ సీతగా భావిస్తుందా తల్లి కూతుర్ని.

ఆ పాటలోనే

అమ్మ! సొమ్ములు బెట్టమన్న ఎక్కడదెత్తూ
నీ తండ్రి జనకుడూ నీకిచ్చు నమ్మా
ఘనముగా శ్రీరామచంద్రు పెండ్లాడిననూ
కొమ్మ! భూషణములకు కొదువలేదమ్మా!" అంటుంది.

అమ్మాయికి నగలు చేయించటానికి తల్లికి ధనమెక్కడిది ? తండ్రిగాని భర్తగాని చేయించాల్సిందే.

తర్వాత -- ఈ వివక్ష చూడండి.

చదవబోయీ అబ్బాయి వచ్చె గాబోలు
సరస్వతి చప్పుడాయె సావిళ్ళలోన --
ఆడబోయీ అమ్మాయి వచ్చెగాబోలు
అందెల్లు చప్పుడాయె అరుగుల్లమీద ... అని పాడుతుంది తల్లి.. అమ్మాయికి సరస్వతీ ప్రాప్తంతో సంబంధంలేదు. అబ్బాయికే చదువు అని చెప్తుందీపాట.

పెళ్ళయ్యాక ఆ పిల్ల అదే ఆడపిల్ల చాలా వరకూ ఇలాగే మొత్తు కుంటుంది.

ఆకులేని అడవిలోన నన్నిస్తిరమ్మా
ఆకులేని అడవిలోనా మేక నేనైతీ...
మానన్నగానైతి
పండన్నగానైతి పక్షులారగించు....
అని తన జన్మను విసుక్కుంటుంది.

ఈ పెళ్ళితో సుఖపడిందేం లేదు.... పుట్టింట్లో తల్లిదండ్రుల దగ్గిర అణువుగా వున్నాచాలు. అని అల్లాడుతుందా అమ్మాయి.

సిరిదేవి మా తల్లి చల్ల చిలుకంగా
చినుకునేనౌదు....
బలుడు మా తండ్రిపాలు పితకంగా
నురగనేనౌదూ -- పాలధారనేనౌదు...
అని పుట్టింటి గురించి అల్లాడుతుంది.
కలిమియ్యి బలిమియ్యి
కదిరి నరసింహా, నా చిన్నారి
తమ్ములకు సిరి సంపదలియ్యవయ్య అని దణ్ణం పెట్టుకుంటుంది.
ఓబులేశుని కొండ వెలిసుండవలెను.
ఎప్పటికి పుట్టిల్లు కలిగుండవలెను అని ఆశాసిస్తుంది.

పుట్టింటినించీ అన్నదమ్ములొచ్చి పండక్కి తీసుకెళతామంటే మురిసి పోతుంది.

కలవారి కోడలు - కలికి మా లక్ష్మి
కడుగుచున్నది పప్పు కడవలో పోసి...

పరిగెత్తుకొచ్చి ఇంట్లో అందరి అనుజ్ఞా పొంది చివరికి భర్త దగ్గిరి కొచ్చి ముగ్ధమోహనంగా ఇలా అంటుంది.

రచ్చపై కూర్చున్న రాజేంద్రభోగి !
మా అన్నలొచ్చారు మమ్మంపుతారా!

అమాయకపు జానపద భర్త గనక వెంటనే పర్మిషన్ ఇచ్చేస్తాడిలాగ - అనుకోకుండా --

పెట్టుకో సొమ్ములు కట్టుకో కొత్తచీర
ఎత్తుకో పిల్లాణ్ణి ఎక్కుపల్లకిని

కలికి మాలక్ష్మి భర్త అంత ఆర్ద్రత ఎక్కడో తప్ప కనిపించదు శతాబ్దాల కిందట కూడా పురుషుల్లో...

'ఆడది పుట్టింది అతివ పుట్టింది
దణ్ణేల కోకలకి దయిత పుట్టింది' అని నిట్టూర్చేవారు.

# S. V. Tech Inc.

**SOFTWARE DEVELOPMENT & CONSULTING SERVICES**
**143-02 45 Avenue, Flushing, NY 11355-3536**
**Tel: (718) 886 4077 Fax: (718) 886-7007**
**E-mail: svt2001@aol.com**

- **Hiring Skilled & Experienced Software Consultants**
  with more than one year Project experience in:
  - Oracle/ SQL Server/ Solaris DBAs and NT Administrators.
  - C ++/ VC ++, Oracle, PB and VB.
  - Web Logic, Web Sphere, ATG Dynamo, and Cold Fusion.
  - Java, EJB, CORBA, Beans, and JSP Servelets.
  - XML, ASP, MTS, IIS, COM and DCOM.

- We also Conduct Review / Fresh up Classes for **Interview Preparation and Placement** in some of the Technologies above.
- Competitive compensation with broad range of benefits **Including in-house training and continuing education.**

- H 1B - Visa processing.
- H 1B transfers / conversion to H 1 B for the qualified.
- **Green card** processing for right candidates.
- Attractive referral fee.
- **Self-starters** may earn over 70% of the billing.

This is a two year-old growing company, established by Mr. Venkaiah Dama B.E. Hons., P.E., CLU, ChFC, Professional Engineer & Financial Consultant for over 30 years together with some highly qualified Software professionals in New York.

**Contact: 718-886-4077, e-mail: resume@svtechinc.com**

Looking for Part time Instructors.



Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU

# American Express Financial Advisors Inc.

## Personal Financial Advice offered in the area of:

1. Estate Planning
2. Asset Management
3. Tax Management

Call today to arrange for a complimentary consultation to discuss your situation.
*Financial advice for changing times.*

**Sekhar Vemparala MBA, CFP, ChFC, CLU**
61 South Paramus Road, Mack Center IV, Paramus NJ 07652

**(800) 437-8526**

AMERICAN EXPRESS®
FINANCIAL ADVISORS

# Shanthi Travel, Inc.

Member ASTA American Society of Travel Agents

194 DIAMOND BRIDGE AVENUE
HAWTHORNE, NEW JERSEY 07507

**Phone: (973) 423-4444**
**Fax: (973) 423-4459**
**Email: shanthitravel@hotmail.com**

**Hyderabad Office Relocation**

U.S. Tours & Travels, 3-6-462/9, Street No. 5, 2nd Floor
**Himayatnagar, Hyderabad - 500 029, India**
**P: (040) 658-9002, F: 9112, email: ustt1@** hotmail.com
**Shashidhar Sirkonda, Managing Director**

AUTHORIZED AGENT FOR AIR INDIA,
DELTA, LUFTHANSA & SINGAPORE AIRLINES

FRIENDLY, COURTEOUS & FULLY COMPUTERIZED SERVICE

ALL DOMESTIC & INTERNATIONAL TRAVEL

TICKETS SENT BY FEDERAL EXPRESS FOR NEXT DAY DELIVERY

COMPLETE VACATION & BUSINESS TRAVEL

Please call
**Satyam Srikonda CTC**
**Shanthi Srikonda CTC**

**Hours**
Mon - Fri: 10 am - 6 pm
Saturday: 10 am - 2 pm

PLEASE CALL (973) 423-4444 ANY TIME FOR EMERGENCIES

AMERICAN EXPRESS Travel Agency Representative